సమావేశము - VI
వాల్యూము - III
నెం. 4

వెల : రూ. 20-00
4 జనవరి, 2017
బుధవారం,
(శక సం. 1938,
పుష్య - 14)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 17
1. ప్రత్యేక ప్రస్తావనలు
2. వాయిదా ప్రతిపాదన

III. లఘు చర్చ : ... 19
ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు విద్యార్థులకు ఉపకార వేతనముల గురించి.

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము - పదునాల్గవ రోజు)

## బుధవారం, జనవరి 4, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్ : అందరికీ నమస్కారం. క్వశ్చన్ అవర్.

### I. ప్రశ్నోత్తరాలు

### "రైతు బంధు" పథకం అమలు

ప్రశ్న నెం.1720 (109)

సర్వశ్రీ డా॥ పల్లా రాజేశ్వర్ రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రైతులకు వడ్డీ లేని ఋణాలను సమకూర్చడానికి రాష్ట్రంలో రైతు బంధు పథకం అమలుచేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఇప్పటివరకు ఈ పథకం క్రింద లబ్ధి పొందిన రైతుల సంఖ్య ఎంత?

(ఇ) రైతు బంధు పథకాన్ని మరింత సమర్థవంతంగా, రైతులకు ప్రయోజనకరంగా చేయడానికి ప్రారంభించిన చర్యలేమిటి?

గౌ.న సాగునీటి, మార్కెటింగ్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) 2014-15 సంవత్సరానికి రూ.1024.76 లక్షల రుణాలను ఇవ్వడమయింది. 857 మంది రైతులు లబ్ధి పొందారు. 2015-16 సంవత్సరానికి రూ.1100.04 లక్షల రుణాలను ఇవ్వడమయింది, 954 మంది రైతులు లబ్ధి పొందారు.

2016-17 సంవత్సరానికి, 26-12-2016 వరకు రూ.1500.00 లక్షలను ఇవ్వడమయింది. 1204 మంది రైతులు లబ్ధి పొందారు.

(ఇ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, రుణ మొత్తాన్ని రూ.1,00,000/- నుండి రూ.2,00,000లకు పెంచింది. రూ.2,00,000ల గరిష్టమొత్తం లేదా తనఖా పెట్టిన స్టాక్‌లో 75 శాతం విలువ ఏది తక్కువయితే అట్టి మొత్తాన్ని రైతు బంధు పథకం క్రింద భూమి తాకట్టు లేకుండా రుణం ఇవ్వడమవుతున్నది. నిస్సహాయ విక్రయాల నుండి రైతులను నివారించడానికి 180 రోజుల వరకు వడ్డీ లేకుండా ఈ రుణాన్ని మంజూరు చేయడమవుతున్నది.

రైతులు ఋణాన్ని పొందడానికి రైతుబంధు పథకం క్రింద తమ వ్యవస్థ ఉత్పత్తిని నిల్వచేయడం కోసం శాస్త్రీయ గోదాములను నిర్మించడమవుతున్నది.

ధరలు తక్కువగా ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పత్తుల నిస్సహాయ విక్రయాల నుండి వారిని నివారించడానికి వీలుగా ఈ పథకానికి సంబంధించి రైతులలో అవగాహనను కల్పించడానికి విస్తృత ప్రచారాన్ని జరుపుచున్నాము.

డా. పల్లా రాజేశ్వర రెడ్డి : (పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం, నల్గొండ) అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా ఉన్నది. అయినా, ఒకరెండు విషయాలు మాత్రం తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగి తెలుసుకోదలచుకున్నాను. నిస్సహాయ రైతులకు, కొనుగోలుదారుల నుంచి రక్షణ కోసం ఏర్పాటు చేసిన రైతు బంధు పథకం అద్భుతంగా పనిచేయాలని కోరుతూ, అవగాహన కార్యక్రమాలు ఇంకా వృద్ధి కావాలని చాలామంది రైతులు భావిస్తున్నారు. కాబట్టి ఈ కార్యక్రమాలను ప్రభుత్వ యంత్రాంగం రైతులను కలిసే సభలలో, ప్రత్యేకమైన కొన్ని మార్కెట్‌యార్డులలో, రైతులు గుమిగూడే ప్రాంతాలలో కొన్ని బోర్డులను డిస్‌ప్లేలను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా సభలలో మాట్లాడేటప్పుడు ఈ విషయాలను చెప్పడం, టి.వి.లలో, ఇతరత్రా కొన్ని ప్రకటనల ద్వారా తెలిసేటట్లు చేస్తే రైతులు



J.362-1 [G]

బాగా ఉపయోగించుకుంటారు. ఇంకా ఇటువంటి కార్యక్రమాలు ఏమైనా చేస్తున్నారా, చేస్తే వాటి గురించి తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక విషయం ఈ రైతుబంధు పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి? 180 రోజులకు లోన్ తీసుకోవడం, దీనికి సంబంధించి ఇంకా ఏమైనా అంశాలు ఉన్నాయా? రైతు బంధు పథకంలో కొత్తగా ఏమైనా మార్పులు వచ్చాయా? అలాగే, మార్కెట్ కమిటీ గోదాములలో కాకుండా, ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీ యొక్క గోదాములలో, లేక వేర్‌హౌసింగ్ గోదాములలో నిల్వ చేసుకుంటే లోన్ తీసుకునే అవకాశం ఉందా? అంటే, ఇక్కడ గోదాములలో స్థలం లేకనో, అవకాశం లేకనో వేరే దగ్గర గోదాములలో నిల్వచేసుకున్నట్లయితే, అక్కడ కూడా ఈ రైతుబంధు పథకాన్ని విస్తరింప చేసే అవకాశం ఉందా? వాటికి సంబంధించిన విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఈ యాసంగిలో రబీ పంట 30 శాతం కంటే తక్కువగా ఉంది. దీనికి ఈ పెద్దనోట్ల రద్దు కారణం కూడా ఒక ముఖ్యమైన విషయంగా చెప్పవచ్చు. ఎవరికీ ఎక్కడా అప్పులు పుట్టడం లేదు, చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు రుణాలు కూడా ఎక్కడా పుట్టడం లేదు. నేను మొన్న ఖమ్మం జిల్లాలోని మార్కెటింగ్ శాఖకు కూడా వెళ్ళి చూసి వచ్చాను. అక్కడ వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ఉత్పత్తులను మార్కెటింగ్ చేశాక చెక్కులు ఇస్తే, అవి క్లియర్ కావడానికి దాదాపు 15, 20 రోజుల సమయం పడుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే నోట్లు రద్దు అయి 50 రోజులు దాటాక ఏ కష్టాలైనా తీర్చే ప్రయత్నాలు చేస్తామని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావుగారు లీడ్ తీసుకున్న నేపథ్యంలో మరియు ఇది కేంద్రంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకున్న నిర్ణయం కాబట్టి, ఈ రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఈ యాసంగికి వరుస కరవులతో ఇబ్బంది పడిన రైతాంగానికి వడ్డీలేని ఋణాలను కనీసం లక్ష రూపాయల చొప్పున ప్రతి రైతుకు ఇచ్చే విధంగా ఆలోచన ఏమైనా ఉన్నదా? అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే, పేమెంట్స్‌కు సంబంధించి ఏటిఎంలు, మొబైల్ ఏటిఎంలు మొదలైన వాటికి ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, అల్టిమేట్‌గా రైతు బంధు పథకంలో గానీ, ఆసరా ఇచ్చే చర్యల్లో ఏమేమి రిలీఫ్ మెజర్స్ ఉన్నాయి? ఏమేమి చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటోందో తెలియజేయాలని తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా, రైతుబంధు పథకం ఉద్దేశాలు రైతులలోకి ఎక్కువగా వెళ్ళినట్లు కనపడడం లేదని అన్నారు. దీని ప్రచారాన్ని పెంచాలని, రైతులకు వీటి గురించి ఇంకా తెలియజేయాల్సిన అవసరం ఉందని, ఇప్పుడు ఏం చేస్తున్నారో తెలియజేయాలని కోరారు.

ఇప్పటివరకు మేము వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా రైతుల దగ్గరకు ఈ పథకానికి సంబంధించిన వివరాలను తీసుకువెళ్ళాము. అన్ని మార్కెట్ కమిటీల్లో ఎక్కడైతే ఎక్కువగా రైతులు వస్తారో, అక్కడ పెద్దఎత్తున హోర్డింగ్స్, వాల్‌రైటింగ్స్ ఏర్పాటు చేశాము, కరపత్రాలను కూడా ముద్రించి రైతులు మార్కెట్ యార్డుకు వచ్చినప్పుడు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని వారికి తెలియజేయడం జరిగింది. మన తెలంగాణా సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కూడా కళాజాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇందులో వ్యవసాయ శాఖ అధికారులను కూడా భాగస్వామ్యం చేసి, గ్రామాలలోకి వ్యవసాయ శాఖ, హార్టీకల్చర్ శాఖ అధికారులు వెళ్ళినప్పుడు ఈ రైతుబంధు పథకం మీద అక్కడి రైతులకు పూర్తిగా వివరించాలని వ్యవసాయ శాఖను మేము ఆదేశించడం జరిగింది. కాబట్టి, గౌరవ శాసనసభ, శాసన మండలి సభ్యులు కూడా ఈ ప్రచారాన్ని విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్ళినట్లయితే, రైతులు ఇంకా బాగా ఈ పథకాన్ని వినియోగించుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, మనలో చాలామంది రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే. రైతు చేతిలో పంట ఉన్నప్పుడు ధర తక్కువగా ఉంటుంది, మధ్యదళారుల చేతులలోకి వెళ్ళగానే ఆ ధర రెట్టింపు అవుతోంది. ఆరుగాలం కష్టపడినటువంటి రైతు తనయొక్క కష్టానికి తగిన ప్రతిఫలం అందజేయడమే రైతుబంధు పథకం యొక్క ఉద్దేశ్యం. ఎందుకంటే, ఎంతో కష్టపడి ఎండనక, వాననక పంటను పండిస్తే, ఆ రైతు పంటను మార్కెట్‌కు తీసుకుపోయినప్పుడు ధర తగ్గడం, అది ఒక, రెండు నెలలలోపే రైతు చేతినుంచి ధాన్యం అంతా కూడా మధ్యదళారుల చేతులలోకి వెళ్ళగానే, ధర పెరగడమనేది సాధారణంగా జరుగుతున్న పరిస్థితి. అయితే, ఈ పరిస్థితులలో రైతులను కాపాడాలి, వారిని ఆదుకోవాలని చెప్పి ఈ రైతులకోసం రైతు బంధు పథకంను ప్రవేశపెట్టాము. వీటికి సంబంధించి రైతులు ఎటువంటి తనఖాలు పెట్టవలసిన అవసరం లేదు. గతంలో రైతులు రుణాలు తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి, అగ్రిమెంటు, సంతకాలు, బాండు పేపర్లు,

ల్యాండ్ పేపర్లు మొదలైనవన్నీ చూపించాలి. ఇప్పుడు మార్కెట్టుకు సరుకు తెచ్చినప్పుడు ఎంత సులభతరం చేశామంటే, వచ్చిన సరుకును మార్కెట్లోనే అమ్మేస్తాడు. ధర రాకపోతే మార్కెట్ సెక్రటరీని కలిసి, అదే మార్కెట్లో ఉన్న గోదాములో పెట్టి, మార్కెట్ విలువలో 70శాతం ఉన్న విలువను నేరుగా తీసుకుని వెళ్ళవచ్చు. ఎటువంటి కాగితాలతోను, పట్టాపాస్ పుస్తకాలు, ల్యాండ్ పేపర్లు, ఏ సంతకాలతోను ఏమీ అవసరం లేదు. కాబట్టి, ఈ పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతుందనే ప్రయత్నం చేస్తున్నాము.

అయితే, వీటికి సంబంధించి గతంలో అంటే, 2004వ సంవత్సరం కంటే ముందు ఏ విధంగా ఉండేది, ఇప్పుడు ఎలా ఉంటోందని, ఎలా చేస్తున్నారని అడిగారు. గతంలో అయితే రైతులకు గరిష్టంగా ఒక లక్ష రూపాయలు ఇచ్చే అవకాశం ఉండేది. దానిని ఇప్పుడు రెండు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. అలాగే, గతంలో మూడుశాతం వడ్డీ ఉండేది. ఈరోజున ఆ వడ్డీని పూర్తిగా తీసివేయడం జరిగింది. ఇంతకు ముందు 90 రోజుల వరకు వడ్డీలేని ఋణం ఉంటే, ఇప్పుడు 180 రోజులకు పెంచడం జరిగింది. అంటే మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు రైతులు గోదాముల అద్దె కట్టనవసరం లేదు, ఒక్క రూపాయి వడ్డీ కట్టనవసరం లేదు. సరుకును మార్కెట్లో పెట్టుకోవచ్చు. వాటిని ఆరు నెలలలోగా తిరిగి అమ్మి, తీసుకున్న డబ్బులను మార్కెట్ యార్డులో కట్టవలసిన విధంగా మార్పులు తీసుకువచ్చాము.

అదేవిధంగా అధ్యక్షా, ఈ జీవో ప్రకారంగా ఒకసారి రైతు బంధు పథకం క్రింద కార్డు ఇస్తే, గతంలో దానిని మూడు సంవత్సరాల పాటు ఉపయోగించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు దానిని ఐదు సంవత్సరాలకు ఉపయోగించుకునే అవకాశం ఇచ్చాము. ఒకసారి ఆ కార్డు తీసుకుంటే, ఐదు సంవత్సరముల వరకు ఎప్పుడైనా ఆ సౌకర్యాన్ని ఆ మార్కెట్లో వారికి ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఇంతకు ముందు రైతులు భూమిని తనఖాగా పెట్టవలసిన అవసరం ఉండేది. ఇప్పుడు ఆ భూమిని తనఖాగా పెట్టవలసిన అవసరం లేదు. ఇప్పుడు భూమిని తనఖా పెట్టడం, ఎటువంటి సంతకాలు పెట్టవలసిన అవసరం లేకుండా ఆ పద్ధతిని తీసేశాము. కౌలు రైతు అయినా సరే. ఎవరైనా కౌలు రైతు కార్డు ఉంటే, వారి ధాన్యాన్ని మార్కెట్‌యార్డులో పెట్టవచ్చు. 75 శాతంవరకు తన ధాన్యానికి అనుగుణంగా డబ్బు తీసుకునే అవకాశం ఉంటుంది.

అంతేగాకుండా, సభ్యులు అడిగిన మరొక ప్రశ్న ఏమిటంటే – పిఎసిఎస్ గోదాములు కానీ, వేర్‌హౌస్ గోదాములలో సరుకును పెట్టినా ఈ సౌకర్యం ఇస్తారా అని అడిగారు. మన రాష్ట్రం వచ్చిన తరువాత 99 శాతం వరకు రూ.1024కోట్లతో దాదాపు 17 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించిన తరువాత, అసలు గోదాముల కొరత ఉండదు. పిఎసిఎస్ గోదాములలోను, వేర్‌హౌస్ గోదాములలోను పెట్టవలసిన అవసరం 99 శాతం మేర రాదు. ఇక ఆ ఒక్క శాతం ఎక్కడైనా వచ్చినా దానికి కూడా ఈ రైతు బంధు పథకాన్ని వర్తింప చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక మా పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చాలా ఇంటెలిజెంట్. ఏ ప్రశ్న వచ్చినా కూడా మధ్యలో వచ్చి, రైతుల సమస్యలను వారు ఏదో ఒక రూపంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలనే ప్రయత్నం చేస్తూ ఉంటారు. కాబట్టి, వారు అడిగిన ప్రశ్న ఏమిటంటే, ప్రస్తుత పరిస్థితులలో పెద్ద నోట్ల రద్దు తరువాత రైతులు ఇబ్బందులు పడుతున్నారు కావున ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది, యాసంగి పంటకు ఇబ్బందవుతోందని అన్నారు. ఇది వాస్తవం అధ్యక్షా. నిజానికి గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడిన మాట వాస్తవం. కానీ, దేశంలో మొట్టమొదటగా తెలంగాణ ప్రభుత్వం మన గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నాయకత్వంలో మార్కెట్ యార్డులలో రైతులకు ఆర్‌టిజిఎస్ ద్వారా డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఈ నోట్ల రద్దు తరువాత, దాదాపు వెయ్యి కోట్లకు పైగా, రైతులు తమ ధాన్యాన్ని అమ్మిన తరువాత, ఈ ఆర్‌టిజిఎస్ ద్వారా రైతుల అకౌంట్లో నగదును జమ చేశాము. ఆర్‌టిజిఎస్‌లో ఒక అడ్వాంటేజ్ ఏమిటంటే, అదేరోజున నగదు ట్రాన్స్‌ఫర్ అవుతుంది. మరికొన్నిచోట్ల మాత్రం రైతులు చెక్కులు ఇవ్వమని అడుగుతున్నారు. ఆ చెక్కులు ట్రాన్స్‌ఫర్ కావడానికి రెండు, మూడు రోజుల పాటు ఇబ్బందులు పడుతున్నారు.

అధ్యక్షా, కానీ, అదే సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా మన మార్కెట్ యార్డులలో మైక్రో ఏటిఎంలను కూడా ప్రారంభించాము. బ్యాంకర్లతో మాట్లాడి, వరంగల్ లాంటి పెద్ద మార్కెట్ యార్డులలో ఒక బ్యాంకు ఆఫీసును కూడా ప్రారంభించాము. అకౌంట్ లేని రైతులు అక్కడకు వస్తే, ఆధార్ బేస్డ్ అకౌంట్‌ను ఓపెన్ చేసి, 10 నిముషాలలో వారికి ఇవ్వవలసిన డబ్బును ఇచ్చి పంపిస్తున్నాము. ఆల్‌రెడీ అకౌంట్ ఉన్న వారికి అప్పటికప్పుడే క్రెడిట్, డెబిట్ కార్డులను ఇచ్చి, డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. రైతులు మళ్ళీ రెండవ పంటకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు మొదలైన వాటికోసం రైతులు ఇబ్బందులు పడకుండా, వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పి, అన్ని ఎరువుల దుకాణాలలోను, ఇతర చోట్ల కూడా స్వైపింగ్ మెషీన్లను, ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్స్‌ను ఏర్పాటు చేయించడం జరిగింది. రైతులు డబ్బులుండి

కూడా కొనుక్కోలేని పరిస్థితులు లేకుండా, వీలైనంత మేరకు అన్ని రాష్ట్రాల కంటే, మన రాష్ట్రం ముందుండి రైతుల ఇబ్బందులను తొలగించడానికి శాయశక్తులా ఈ ప్రభుత్వం కృషిచేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, తమ ద్వారా నేను అడిగే ప్రశ్న వ్యవసాయ మార్కెటింగ్‌కు సంబంధించి అడుగుతున్నాను. ఎందుకంటే, లక్కీగా ఈ సంవత్సరం అన్ని డ్యాములు కానీ, చెరువులు కానీ, మైనర్, మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించిన అన్ని చెరువులలో నీళ్ళు బాగున్నాయి. రైతులు చాలా ఆశతో ఉన్నారు. ఈసారి యాసంగి పంటలో మంచి రికార్డు పంటలు వస్తాయని మనమందరం ఆశిస్తున్నాము. కానీ, ఆ ఆశ ఫలితం లేనట్లుగా అనుమానం వస్తోంది. ఈ రోజు కూడా పత్రికలలో వార్త వేశారు. నాట్లు వేసుకున్న తరువాత, ఆ మొక్కలు నాటు వేసినందుకు కూలీలు ఎక్కడా దొరకడం లేదు. ఎందుకంటే, ప్రస్తుతం నెట్ క్యాష్ లేనందువల్ల సమస్యలు వస్తున్నాయి. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిగారు అడిగిన దానిమీద గౌరవమంత్రిగారు వివరణ చెప్పారు. ఆర్‌టిజిఎస్ ద్వారా, చెక్కుల ద్వారా డబ్బులను రైతులకు పంపిణీ చేస్తున్నారు.

కానీ, నేను చెప్పేది ఏమంటే, నిన్నటి నుంచి నా చెక్కే పెండింగులో ఉంది. అసెంబ్లీలో ఒక ఎం.ఎల్.ఏ.కు, ఎం.ఎల్.సి.కి, ఫ్లోర్ లీడర్ అయిన నాకే డబ్బులు దొరకడం లేదు. మూడు రోజుల నుంచి నాకు వచ్చిన జీతంలో కనీసం ఏటి.ఎంలలో కూడా రూ.4,500లు కూడా దొరకడం లేదు. హైదరాబాదులోనే ఈ పరిస్థితి ఉంది. నిన్న విద్యుత్ శాఖకు చెందిన వ్యక్తులకు కూడా కనీసం రూ.10,000లు కూడా దొరకడం లేదు. ఇక్కడ పలుకుబడి ఉన్న వారికే ఈ పరిస్థితి ఉంటే, ఏ పలుకుబడి లేని రైతుకు ఆర్‌టిజిఎస్ ద్వారా, చెక్కు ద్వారా ఏ రకంగానైనా ఆ రైతుకు కావలసింది నెట్ క్యాష్, ఆ నెట్ క్యాష్ వలననే కూలీ దొరుకుతుంది. కూలీల వలనే నాట్లు వేయడం జరుగుతుంది. వాటివలన వ్యవసాయం వస్తుంది కాబట్టి, నేను తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, మార్కెటింగ్ మంత్రిగారు, మీరు, అందరూ బ్యాంకు అధికారులతో మాట్లాడండి. ఇప్పుడు బ్యాంకు లిమిట్ రూ.24,000 పెట్టారు. నెట్‌క్యాష్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీటికి సంబంధించి కొంచెం ఆలోచించాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, ప్రస్తుత ప్రశ్న డీవియేట్ అయినప్పటికీ మనమందరం కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళమే, కనుక దీనికి సంబంధించి మాట్లాడవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రముఖ్యమంత్రి గారు రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వానికి గ్రామీణ ప్రాంత ప్రజలకు చిన్న నోట్లను పంపమని లేఖలు వ్రాశారు. కనీసం ఈ రాష్ట్రంలో రెండు, రెండున్నర వేల కోట్ల రూపాయలను ఆ ప్రాంతాలకు పంపాలని చెప్పి ఆర్థిక శాఖతో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా, వ్యవసాయ శాఖ ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు తొలి రోజులలోనే లేఖ వ్రాశాము. విత్‌డ్రాయల్ లిమిట్స్ పెంచమని వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ శాఖ తరుపున కూడా కేంద్రాన్ని అడిగాము. దానిని తప్పనిసరిగా మానీటర్ చేస్తున్నాము. ఈసారి మన మిషన్ కాకతీయ ఫలితం మరియు ఈనాడు రాష్ట్రంలో మంచి వర్షాలు పడిన ఫలితం తప్పకుండా రాష్ట్రంలో రబీ పంట మంచి ఫలితం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. అలాగే, అద్భుతమైన పంట పండబోతోంది. ప్రభుత్వం కూడా రైతులకు తొమ్మిది గంటల విద్యుత్తును కూడా ఇస్తోంది. అలాగే, చెరువుల దగ్గర కూడా బ్రహ్మాండంగా ఆయకట్టు జరుగుతోంది. చిన్న చిన్న సమస్యలైన ఎరువులు, విత్తనాలను కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా, రైతులకు కార్డు ఆధారంగా, క్యాష్‌లెస్ విధానంగా ఇచ్చేటటువంటి ప్రయత్నం చేస్తున్నాము. కూలీల విషయంలో ఇబ్బందులను తగ్గించడానికి చిన్న నోట్లను గ్రామీణ ప్రాంత ప్రజలకు వెళ్ళే విధంగా రైతులకు వెనువెంటనే వారికి రూ.24,000ల వరకు ఇస్తామని చెప్పారో, ఆ డబ్బును వారికి అందించడానికి కేంద్రప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఒత్తిడి తీసుకువస్తున్నాము.

### రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలల మంజూరు

ప్రశ్న నెం.1520(58)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏవేని కొత్త వైద్య కళాశాలలను మంజూరు చేయడమయిందా?

(ఆ) అయితే, రాష్ట్రంలో పెరిగిన ఎంబిబిఎస్ & పిజి సీట్ల సంఖ్య ఎంత?

(ఇ) ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) 950 ఎంబిబిఎస్ కోర్సు సీట్లు పెరిగాయి. 37 పిజి కోర్సు సీట్లు పెరిగాయి.

(ఇ) అవునండీ.

డా. సి. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వ సెక్టార్‌లో ప్రభుత్వ పరంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆలోచనల మేరకు క్రొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో గత సంవత్సరం మహబూబ్‌నగర్ వైద్య కళాశాలకు అనుమతులను ఇచ్చి, ఆ కళాశాలను ప్రారంభించడం జరిగింది. అందులో అడ్మిషన్లు కూడా మొదలయినాయి. ఈ సంవత్సరం సిద్దిపేటలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడానికి అనుమతులను కూడా ఇవ్వడం జరిగింది. వచ్చే సంవత్సరానికి ఆ కళాశాలలో అడ్మిషన్లు అయ్యే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఒక ప్రైవేటు వైద్య కళాశాలకు అనుమతులను ఇచ్చాము. అలాగే రెండు ప్రైవేటు వైద్య కళాశాలల అనుమతులను పునరుద్ధరించాము.

తెలంగాణలో మొత్తం 3,550 ఎంబిబిఎస్ సీట్లు, 22 వైద్య కళాశాలలున్నాయి. ఇందులో 7 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 15 ప్రైవేటు వైద్య కళాశాలలు ఉన్నాయి. ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, 1200 ఎంబిబిఎస్ సీట్లు పెరగడం జరిగింది. అలాగే, ఈ సంవత్సరం క్రొత్తగా వైద్య కళాశాలలు పెరగడం వలన వాటిల్లో కూడా సీట్ల సంఖ్య పెరిగింది. అందులో ఒకటి మహబూబ్‌నగర్ వైద్య కళాశాల, రెండవది ఈఎస్ఐ వైద్య కళాశాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కళాశాలలో దాదాపు 100 సీట్లు వచ్చాయి. అలాగే మహవీర్ మెడికల్ కళాశాలలో 150 సీట్లు, ఆర్‌విఎం వైద్య కళాశాలలో 180 సీట్లు, మహేశ్వర వైద్య కళాశాలలో 150 సీట్లు ఉన్నాయి. ఇందులో ఆర్‌విఎం వైద్య కళాశాలకు మాత్రం క్రొత్తగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత అనుమతులు ఇవ్వడం జరిగింది. మిగిలిన వైద్య కళాశాలలు మాత్రం గతంలోనే సర్టిఫికేట్లను ఇవ్వడం జరిగింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటికి రెన్యువల్ చేయడం జరిగింది.

**10.20 ఉ.** గతంలో ఉన్న కాలేజీల్లో ఎంసిఐ వాళ్ల ఆలస్యం చేయడంతో అన్ని సీట్లు భర్తీ చేయలేకపోయాము. ఈ సంవత్సరం ఆ సీట్లను పునరుద్ధరించడం జరిగింది. వాటి సంఖ్య వచ్చి, అపోలో మెడికల్ కాలేజీలో 100 సీట్లు, మల్లారెడ్డి మెడికల్ కాలేజీ 150 సీట్లు, మల్లారెడ్డి మెడికల్ కాలేజీ ఫర్ ఉమెన్ 150 సీట్లు, విఆర్‌కె మెడికల్ కాలేజీ 100 సీట్లు. ఈ సంవత్సరం ఎంసిఐ వాళ్ల పర్మిషన్ ఇవ్వడం జరిగింది. పి.జి. సీట్ల విషయానికి వస్తే ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 484 సీట్లు, నిమ్స్‌లో 89 సీట్లు, మొత్తం 573 సీట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పి.జి. సీట్ల సంఖ్య కొత్తగా 37 పెరగడం జరిగింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, మా మంత్రిగారు సవివరంగా సమాధానమిచ్చినప్పటికీ, గతంలో లేనటువంటి సీట్ల సంఖ్య, వైద్య కళాశాలల సంఖ్యను తెలంగాణ ప్రాంతంలో బాగా పెంచడానికి కృషి జరుగుతున్నది. దానికి మేమంతా కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నాము. అయినప్పటికీ కూడా, కరీంనగర్ జిల్లాలో, ప్రత్యేకంగా సింగరేణి నాలుగు జిల్లాల వరకు విస్తరించి ఉంది. ఆ రోజు కేవలం పదివేల మంది ఉద్యోగస్తులు ఉన్న మన సింగరేణి సంస్థ ఈ రోజు 65,000 మంది ఉద్యోగస్తులతో విరాజిల్లుతున్నది. కాబట్టి సింగరేణి యాజమాన్యం వాళ్లు మాకొక వైద్య కళాశాల కావాలని కోరుతున్నారు. ఈ విషయం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నది.

కాబట్టి సింగరేణి వైద్య కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించే అవకాశం ఉన్నదా? రెండవ అంశం కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యంలో వైద్య కళాశాలలు నడుస్తున్నాయి. అలాగే ప్రభుత్వ యాజమాన్యంలో కూడా ఒక వైద్య కళాశాల కావాలని ఎప్పటినుండో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి ఈ విషయం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

మూడవ అంశం సిద్దిపేటలో ఒక మెడికల్ కళాశాల ఇస్తున్నట్లుగా మంత్రిగారు ప్రకటించారు. అక్కడ ఉద్యోగ అవకాశాలు పెంచాలనే దృక్పథంతోటి నర్సింగ్ కళాశాల కూడా కావాలని డిమాండ్ కూడా ఉంది. కాబట్టి వచ్చే సంవత్సరం నుండి ఈ నర్సింగ్ కళాశాలను సిద్దిపేటలో ప్రారంభించే అవకాశం ఉన్నదా? ఇవన్నీ కూడా ఎంసిఐ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయని, అందుకు అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని ఇన్‌స్పెక్షన్ చేసి వచ్చిన డైరెక్టర్‌గారు నిర్ధారణకి వచ్చారు. కాబట్టి సిద్దిపేటలో ఒక నర్సింగ్ కళాశాల, ఒక మెడికల్ కాలేజీ వచ్చే సంవత్సరం నుండి ప్రారంభించాలని కోరుతున్నాను. నర్సింగ్ కళాశాల 60 సీట్లతోను, మెడికల్ కాలేజీను 150 సీట్లతోను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణః (స్థానిక సంస్థలు–ఖమ్మం) అధ్యక్షా, ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఫీజుల నియంత్రణ చేసే అవకాశం ఉన్నదా? ఎందుకంటే అక్కడ సామాన్యుల పిల్లలు చదువుకునే పరిస్థితులు లేవు. ఇంతకుముందు ఫీజు ఐదు లక్షలు ఉంటే దాన్ని

పదకొండు లక్షల రూపాయలు చేశారు. ఇది గవర్నమెంటు ఫీజే. తరువాత డొనేషన్స్‌కి వచ్చే సరికి కోటి, కోటిన్నర రూపాయలు వసూలు చేస్తున్నారు. దీనికి అంతే లేకుండా పోయింది. కాబట్టి ఈ ఫీజుల నియంత్రణ గురించి ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తున్నదా? లేకపోతే మేనేజిమెంట్ వారి ఇష్టప్రకారం వసూలుచేసే అవకాశం కల్పించారా తెలుపవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు: (స్థానిక సంస్థలు-కరీంనగర్) అధ్యక్షా, చీఫ్ విప్‌గారు ఒక్కరే నాలుగు అనుబంధ ప్రశ్నలు వేయడం జరిగింది. అందులో ఒక ప్రశ్న నేను అడగాలనుకున్నాను. అది ఏమిటంటే కరీంనగర్ ఉత్తర తెలంగాణకు కేంద్రంగా ఉంది. అక్కడ విద్యార్థుల సంఖ్య కూడా రోజురోజుకి గణనీయంగా పెరిగిపోతున్నది. ప్రైవేట్ రంగంలో రెండు మెడికల్ కాలేజీలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ కాలేజీ లేదు. కాబట్టి కరీంనగర్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎం. శ్రీనివాసరెడ్డి: (నామినేటెడ్) అధ్యక్షా, కొత్తగా మెడికల్ కాలేజీలు స్థాపించినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఒకటి అక్కడ హాస్పిటల్ ఉండాలి. మెడికల్ కాలేజీ పెట్టేముందు నాలుగైదు సంవత్సరాల ముందు నుండే ఒక హాస్పిటల్ ఉంటే, పేషెంట్లు వస్తారు. అన్ని రోగాలకు సంబంధించిన పేషెంట్లు వస్తేనే కాబోయే మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కి మంచి అనుభవం వస్తుంది. అలాగే ఎంసిఐ నార్మ్స్ కొన్ని ఉంటాయి. Student-Staff Ratio ఉన్నదా, మౌలిక వసతులు ఏర్పాటు చేశారా, లేదా అనే అంశాలు చాలా ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. ఎందుకంటే ఎంబిబిఎస్ అంటే మామూలు చదువు కాదు. రోగికి సరైన వైద్యం జరగకపోతే, చావు తప్ప, గత్యంతరం ఉండదు. కాబట్టి ఎంసిఐ రూల్స్‌ను కరెక్టుగా పాటించాలి. ఇంకొక విషయం ఏమిటంటే ఎంసిఐ టీమ్ తనిఖీకి వస్తుందంటే, ఆ విషయం మెడికల్ కాలేజీ యాజమాన్యానికి ముందస్తుగా సమాచారం అందుతుంది. ఆ ఒక్క రోజు కొరకు మంచి ఫాకల్టీని వారు తీసుకువచ్చి, ఇన్‌స్పెక్షన్ టీమ్‌కి చూపిస్తారు. ఆ ఫాకల్టీకి ఒక్క రోజుకే రెండు,మూడు లక్షలు ఇచ్చిన కేసులు ఉన్నాయి. కాబట్టి ఈ ఎంసిఐ టీమ్ ముందస్తు సమాచారం ఇవ్వకుండా, తనిఖీకి వెళ్లాలి. అప్పుడే వారికి వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా, surprise checking చేసినప్పుడే, ఎంసిఐ నార్మ్స్ ప్రకారం మెడికల్ కాలేజీలు నడుస్తున్నాయా, లేదా అన్నది తెలుస్తుంది.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, సింగరేణి యాజమాన్యం యొక్క సహకారంతో ఒక మెడికల్ కళాశాలను ప్రారంభించే ఆలోచన ఉంది. ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయంలో అనేక విజ్ఞప్తులు చేస్తున్నారు. త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందని మనవి చేస్తున్నాను. మెడికల్ కళాశాలల కొరకు ఎంసిఐ కొన్ని నార్మ్స్ పెట్టింది. Essentiality Certificate ఇవ్వడం వరకే ప్రభుత్వ బాధ్యత. తరువాత వారు తమ గైడ్‌లైన్స్ ప్రకారం ఇన్‌స్పెక్షన్లు చేసి, నార్మ్స్ ప్రకారం ఉంటేనే మెడికల్ కాలేజీ ప్రారంభించడానికి అనుమతించడం జరుగుతుంది.

అలాగే కరీంనగర్‌లో ఒక మెడికల్ కాలేజీ గురించి గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఆ ప్రతిపాదన ఉందని తెలియజేస్తున్నాను. మన ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే ముఖ్యమంత్రిగారు అక్కడ మెడికల్ కాలేజీ ఏర్పాటు గురించి అనౌన్స్ చేయడం కూడా జరిగింది. ప్రతి సంవత్సరం ఒక జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గత సంవత్సరం మహబూబ్ నగర్‌లో ఒక మెడికల్ కళాశాలను ప్రకటించడం, ఈ సంవత్సరం సిద్దిపేట, వచ్చే సంవత్సరం కరీంనగర్‌లో మెడికల్ కాలేజీని స్థాపించే ఆలోచన ఉంది. నిమ్స్ ఆధ్వర్యంలో బీబీనగర్‌లో మెడికల్ కాలేజీ ఉంది. అక్కడ ఒక రూరల్ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను. అలాగే సిద్దిపేటలో ఒక నర్సింగ్ కాలేజీ గురించి సభ్యులు శ్రీ సుధాకర్‌రెడ్డిగారు అడగటం జరిగింది. తప్పకుండా ఆ విషయాన్ని కూడా పరిశీలిస్తాము.

అలాగే శ్రీనివాసరెడ్డిగారు ఎంసిఐ నార్మ్స్ గురించి చెప్పారు. అది రాష్ట్రప్రభుత్వ పరిధిలోని అంశం కాదని మనవి చేస్తున్నాను. ఎంసిఐ వాళ్లు ఇన్‌స్పెక్షన్ చేసి, కరెక్టుగా ఆ ప్రమాణాల ప్రకారం ఉంటేనే వారు అనుమతి ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగానే గతంలో చాలా కాలేజీలకు అనుమతులను నిరాకరించడం జరిగింది. అలాగే ఫీజుల గురించి ఒక కమిటీని నియమించడం జరిగింది. వారి సిఫార్సులకి అనుగుణంగానే ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గత సంవత్సరం ఎంసెట్ పరీక్షల విషయంలో చాలా గందరగోళం జరిగింది. ఈ సంవత్సరం ప్రభుత్వ పాలసీ క్రిస్టల్ క్లియర్‌గా ఉన్నట్లయితే తల్లిదండ్రులకు, పిల్లలకు ఒక ఐడియా ఉంటుంది. నీట్ ద్వారా వెళ్లాలా, లేక ఎంసెట్ పరీక్షరాయాలా అనేది పిల్లలకు ఒక ఆలోచన ఉంటుంది. ఇప్పటినుంచే ఒక ఆలోచన చేసి, తగు పబ్లిసిటీ ఇచ్చినట్లయితే, పిల్లలకు ప్రిపరేషన్‌కు అవకాశం ఉంటుంది. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రయత్నం ఏమిటనేది మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డిః (స్థానిక సంస్థలు – మెదక్) అధ్యక్షా, ఈ మధ్య పేపర్లో చదువడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎంబిబిఎస్ పాసైన వాళ్లకు మళ్లీ ఇంకొక క్వాలిఫైడ్ ఎగ్జామ్ పెడతారని వచ్చింది. ఎందుకంటే స్టాండర్డ్స్ అనేవి ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌వాళ్లు డిసైడ్ చేస్తారు. ఆల్‌రెడీ మనకొక యూనివర్శిటీ ఉంది. వాళ్లు ఇచ్చిన డిగ్రీని కాదని, ఇంకొక ఎగ్జామ్, నేషనల్ లెవెల్లో పెడతారని అంటున్నారు. దాని గురించి ప్రభుత్వం వద్ద ఏదైనా సమాచారం ఉందా?

డా. సి. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, ఎల్‌ఓపిగారు చెప్పినట్లు, వచ్చే సంవత్సరం నుండి ఖచ్చితంగా, నూటికి నూరు శాతం నీట్ ద్వారానే పరీక్షలు నిర్వహిస్తాము. ఇందులో ఇక ఎటువంటి గందరగోళం లేదు. ఈ సంవత్సరం వరకు స్పెషల్‌గా మినహాయింపుని తీసుకోవడం జరిగింది. వచ్చే అకడమిక్ సంవత్సరం నుండి నీట్ ద్వారానే పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ వి. భూపాల్‌రెడ్డిగారు ఎంబిబిఎస్ పాసైన వారికి మళ్లీ క్వాలిఫైడ్ ఎగ్జామ్ గురించి అడిగారు. అది కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన మాత్రమే. ఫైనల్‌గా ఇంకా ఎటువంటి నిర్ణయం జరగలేదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో ఉన్న ఆసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్తగా ఆసుపత్రులను నిర్మించి, ప్రజలకు వైద్య సేవలను అందించాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగింది. అందులో భాగంగానే కరీంనగర్, ఖమ్మం, వరంగల్ వంటి చోట్ల ఆసుపత్రుల కొరకు కొత్త భవనాలను నిర్మించాలనే ఆలోచన చేయడం జరిగింది. అందుకు అవసరమైన లోన్ కొరకు ప్రతిపాదనలు కూడా రావడం జరిగింది. రోబో బ్యాంక్ అనే నెదర్లాండ్ సంస్థ వాళ్లు ఈ ప్రతిపాదన మనకు సమర్పించారు. దానిని మన ఆర్థిక శాఖ పరిశీలిస్తున్నది. అది ఫీజిబుల్ అయితే ముందుకు పోవడం జరుగుతుంది. ఇప్పటికైతే వారితో మనం ఎటువంటి ఒప్పందం కుదుర్చుకోలేదు. జాతీయ బ్యాంకులతో కూడా ప్రభుత్వం సంప్రదింపులు చేస్తున్నది. వారు సహకరిస్తే వారి దగ్గర నుండి కూడా లోన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రామచంద్రరావుః (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) అధ్యక్షా, 24–2–2016 నాడు మన తెలంగాణ ప్రభుత్వ వెబ్ సైట్‌లోనే ఈ ప్రపోజల్ ఉందని చెప్పడం జరిగింది. ఆ మేరకు ఈ రోబో బ్యాంకు నుండి రూ.4,500 కోట్ల రూపాయలను వెచ్చించి హైదరాబాద్, వరంగల్ వంటి నగరాలలో ఆసుపత్రుల భవనాలను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఆ క్రమంలో ఒక టీమ్ శ్రీలంకకు స్టడీ కోసం వెళ్లినట్లు కూడా ముఖ్యమంత్రిగారి ప్రెస్ నోట్ ఇచ్చారు. తరువాత ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి కూడా Enrof Project India అనే సంస్థతో కరస్పాండెన్సు చేశారు. మనకున్న సమాచారం ప్రకారం 19–9–2016న మన ముఖ్యమంత్రిగారికి నెదర్లాండ్ నుండి ఒక లెటర్ కూడా వచ్చింది. ఈ సందర్భంగా ఈ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకున్నారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతకీ ఈ ప్రాజెక్టు ఉంటుందా, ఉండదా? దీని యొక్క భవిష్యత్తు ఏమిటనేది కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

SRI SYED AMINUL HASAN JAFRI: (Local Bodies - Hyderabad)

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): یہ چاہوں گا کہ شہر میں قائم کریں گے پل کر پچھلے سال Governor's Address میں بھی تھا اور بجٹ میں present کیا گیا تھا اس میں بھی تھا اور اس کے ساتھ ساتھ شہر میں جو existing Teaching Hospitals ہیں، Medical Colleges ہیں ان کا حالت یہ ہے اور اس کے تحت جو بھی Teaching Hospitals آتے ہیں Osmania General Hospital and Gandhi General Hospital اور نیلوفر اور اسی طریقے سے Maternity Hospitals جتنے بھی Teaching Hospitals آتے ہیں تو 2014-15, 2015-16 and 2016-17 میں سو سو کروڑ کے Teaching Hospitals کے لئے ہر سال almost 600,600 crores تین سال سے بجٹ میں present کر رہے ہیں مگر 2014-15 اور 2015-16 کے اندر ایک روپیہ بھی release نہیں کیا گیا تو جاریہ سال کیا ہونے والا ہے اس کے بارے میں بتایا جائے کیونکہ اب صرف تین مہینے باقی ہیں تو کیا اس میں کچھ releases ہوں گے اور کام شروع ہو گا یا نہیں ہو گا یہ میں پوچھنا چاہتا ہوں صاحب۔

డా. సి. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావుగారు చెప్పినట్లు ప్రతిపాదన ఉన్నమాట వాస్తవం. అయితే అది ఫారిన్ ఫండ్ కాబట్టి రకరకాల ఇబ్బందులు ఉంటాయి. దాని గురించి ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు స్టడీ చేస్తున్నారు. ఫీజిబుల్ అయితేనే రుణం తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. తరువాత గౌరవ సభ్యులు శ్రీ జాఫ్రీగారు అడిగినట్లు సిటీలో కొత్తగా ఆసుపత్రుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. పాత మెడికల్ కాలేజీ ఆసుపత్రులను కూడా బలోపేతం చేయడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుంది. ఈ సంవత్సరం కొన్ని నిధులను విడుదల చేయడం జరిగింది. పూర్తి స్థాయిలో పరికరాలను సమకూర్చి, వాటిని అభివృద్ధి చేయడం జరుగుతుంది.

## గుట్కా మరియు పాన్ మసాలా ఉత్పత్తుల అమ్మకం

ప్రశ్న నెం.1390(120)

సర్వశ్రీ ఎం. రంగారెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గుట్కా, పాన్ మసాలా, ఇతర పొగాకు నమిలే ఉత్పత్తులపై నిషేధం ఉన్నప్పటికీ, మార్కెట్లలో సదరు ఉత్పత్తులు లభ్యమవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) గుట్కా/పాన్‌మసాలా, ఇతర పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్న అనేక మంది ప్రజలు నోటి కేన్సర్, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):- (అ) లేదండీ. మార్కెట్‌లో ధారాళంగా లభ్యమవడం లేదు. అయితే, అక్కడక్కడ విక్రయిస్తున్న సంఘటలను కనుగొనడమవుతున్నది.

డా. సి. లక్ష్మారెడ్డి: ఈ విషయంలో ఎవరైతే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారో వారిని పట్టుకుని, పోలీసులకి అప్పగించడం, తరువాత కేసులు పెట్టడం, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో వారికి జరిమానాలు విధించడం ఇప్పటివరకు జరుగుతున్నది. ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్ణయం తీసుకుని, పూర్తి స్థాయిలో చట్టం రూపొందించి, భవిష్యత్తులో ఎక్కడా అమ్మడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఒక్క ఆరోగ్య శాఖనే కాకుండా, పోలీసు మరియు ఇతర సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసి, కొన్ని చర్యలను ఇప్పటికే తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా కఠిన నిర్ణయాలు తీసుకుని, వీటి అమ్మకాలు పూర్తిగా నిషేధించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

**10.40 ఉ.** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఒకవైపు మంత్రిగారు తన సమాధానంలో మేము అనుకున్నంత సీరియస్‌గా కనబడడం లేదన్నారు. వీటి వినియోగం వల్ల మౌత్ క్యాన్సర్ వస్తోంది. దీనికి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు జడ్జిమెంటుంది. అసలు ఈ క్వశ్చన్ ఆంతరింగిక శాఖకు చెందిందని లిస్టులో ఉంది. ఏదేమైనా హెల్త్, హోం శాఖలు కలిసి చేయవలసిన కార్యక్రమం ఇది. సుప్రీంకోర్టులో మార్చి, 2011 లో ఎ.కె.గంగులీ, జి.యస్.సింఘ్వీ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంటు ఇది. దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి. సర్వే చేసి, వీటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను పూర్తిగా అసెస్ చేసిన తర్వాత బ్యాన్ చేస్తూ ఇచ్చిన ఆర్డర్ ఇది. యుపిఏ ప్రభుత్వం 2009లో స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వీటిని బ్యాన్ చేసింది. తదనంతరం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జనవరి ఏడున ఏదో ఒక ఆర్డర్ ఇచ్చినట్లుగా మంత్రిగారు తన రిప్లైలో చెప్పారు. జంట నగరాలు, చుట్టు ప్రక్కల దాదాపు రూ.100కోట్ల బిజినెస్ జరుగుతోంది. ముఖ్యంగా ఆర్ ఆర్ మసాల, 24 క్యారెట్ల గుట్కా, సాగర్ గుట్కా, సూరజ్ జర్దా... ఈవిధంగా అనేక రకాల బ్రాండ్లతో అన్‌అఫీషియల్‌గా కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడింది. ఇంత పెద్ద ఎత్తున జరుగుతుంటే విచ్చలవిడిగా జరగడం లేదని మంత్రిగారు అంటున్నారు.

సెక్యూరిటీ లేకుండా మంత్రిగారు మారువేషంలో ఓల్డ్‌సిటీ గానీ, న్యూ సిటీకి గానీ ఏ ప్రాంతంలోనైనా సరే పాన్ షాపుకెళ్లి గుట్కా ఫ్రీగా దొరుకుతోందో లేదో పరిశీలించండి. వాస్తవం ఏమిటో మీకే అర్థం అవుతుంది. సుప్రీంకోర్టు జడ్జిమెంటుంది, యుపిఏ ఉత్తర్వులున్నాయి. నేను నార్త్ ఇండియాలో అనేక రాష్ట్రాలలో తిరిగాను. ఏ స్థాయిలో ఉన్నా సరే ప్రజాప్రతినిధులుగా మన నుంచే మొదలు పెట్టాలి, మేము ఈ గుట్కాను ముట్టుకోమని ఈ పెద్దల సభ ద్వారానే చెప్పాలి. దీని దుష్ప్రభావం ఆంధ్రా, తెలంగాణాల లోనే కాదు, అన్ని రాష్ట్రాలలో ఉంది. ఇదొక పెద్ద రాకెట్, ఇదొక పెద్ద స్కాము. ఈ గుట్కా, మసాలా వ్యాపారం పెద్ద ఎత్తున ఒక దందాలాగ జరుగుతోంది. దీని మీద చర్యలు తీసుకోవడానికి తక్షణమే ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని వేయండి. సభలో హోం మినిస్టర్ గారు, హెల్త్ మినిస్టర్ గారున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్టు గురించి మీరు చెబుతున్నారు. 2006, యఫ్‌యస్‌యస్ యాక్టు ప్రకారం తీసుకోవలసిన చర్యలేమిటి? యాక్షన్ టేకెన్ రిపోర్టు ఏమిటి? ఎన్ని వచ్చాయి, ఎటిఆర్ అయితే సభకి ఇవ్వాలి కదా ! 2006 యఫ్‌యస్‌యస్ యాక్టు ప్రకారంగా ఈ మానిటరింగ్ మెకానిజం ఉంది, దీని మీద ఒక స్పెషల్ డ్రైవ్ జరుగుతోంది అని చెప్పాలి కదా. పోలీసులందరినీ నేను బ్లేమ్ చేయడం లేదు. వాళ్లు బాగానే పని చేస్తున్నారు. కానీ ఎక్కడో ఒకచోట క్రింది స్థాయి అధికారులు అడ్వాంటేజ్ తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల పోలీసు అధికారులుకు తెలిసే ఇది జరుగుతోందనే అనుమానాలు వస్తున్నాయి. ఇద్దరు మంత్రులు కూడా సభలోనే ఉన్నారు కాబట్టి దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ఈ గుట్కా, మసాల వినియోగం వల్ల ప్రజలకు క్యాన్సర్ లాంటివ్యాధులు వస్తున్నాయి. మామూలు వ్యాధులు కాదు. కఠినాతి

కఠినంగా శిక్షలుండాలి. అవసరమైతే ఒక పెద్ద చట్టం తీసుకొచ్చి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు వాస్తవానికి ఇది చాలా సీరియస్ ఇష్యూ. గుట్కా, పాన్ మసాలాలు వాడడం వల్ల ఎన్నో రకాల రోగాలు, ముఖ్యంగా నోటి క్యాన్సర్ రావడం మనం చూస్తున్నాం. అందరమూ కలిసికట్టుగా కృషిచేస్తూ దీన్ని అరికట్టాలి. కేంద్ర ప్రభుత్వం నిషేధించినా కొన్ని రాష్ట్రాలు ఆ నిషేధాన్ని అమలు చేయడం లేదు. కొన్ని రాష్ట్రాలు అమలు చేశాయి. మన రాష్ట్రంలో దీన్ని 2013లో నిషేధించడం జరిగింది. దీన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. రాష్ట్ర వ్యాప్తంగా దీన్ని అరికట్టడానికి ఎన్నో రకాల చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కల్తీ సారా తాగి గ్రామాలలో, పట్టణాలలో, తండాలలో ఎంతో మంది చనిపోయిన మాట వాస్తవం. గత ప్రభుత్వాలు ఆ విషయాన్ని వదలేయడం వల్ల ఆవిధంగా జరిగింది. కానీ మన ప్రభుత్వం రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపై కఠిన చర్యలు చేపట్టి, ఎవరైనా సరే వదలొద్దు, దీన్ని తగ్గించాలని నిర్ణయం తీసుకొని అమలు చేయడం వల్ల కల్తీ సారాను పూర్తిగా రూపుమాపడం జరిగింది. అలాగే ఇటువంటి దాన్ని కూడా పూర్తిగా నిషేధించవలసిన అవసరం ఉంది. ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టాం. పోలీసు మరియు సంబంధిత శాఖలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇవి ఎక్కడా దొరకకుండా చర్యలు తీసుకుంటాం. సుధాకర్ రెడ్డిగారు, నేను మారువేషంలో పోయినా అది మనకి ఇవ్వరు, వాళ్లు రెగ్యులర్ కస్టమర్స్‌కి మాత్రమే ఇస్తారు, సిస్టం అలా ఉంది కాబట్టి దీన్ని కచ్చితంగా నియంత్రించవలసిన బాధ్యత, అవసరం ఎంతైనా ఉంది. మీ అందరి సహకారంతో, సంబంధిత డిపార్టుమెంట్ల సహకారంతో దీన్ని పూర్తిగా నిషేధించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నాసిరకం మందుల అమ్మకం

ప్రశ్న నెం. 1578 (116)

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని ఫార్మాసిస్ట్‌లు నకిలీ, తక్కువ నాణ్యత గల మందులను అమ్మడం హద్దు మీరిందన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి.లక్ష్మారెడ్డి):– (అ) లేదండీ.

గత రెండు సంవత్సరాలలో 2015–2016 రాష్ట్రంలోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మొత్తం 8,293 ఔషధ శ్యాంపిళ్ళను తీసుకోగా, వీటిలో 46 శ్యాంపిళ్ళు 'నాణ్యత ప్రమాణాలు లేనివి'గా ప్రకటించడమయింది. ఇవి మొత్తం శ్యాంపిళ్ళలో 0.005 శాతంగా ఉంది.

వీటిలో

ఎ) "నాణ్యత ప్రమాణాలు లేని" ఔషధాలు–43,

బి) "నకిలీ ఔషధాలు" – 3.

సి) "బ్రాండెడ్ కాని ఔషధాలు" – ఏమీలేవు

(ఆ) శాఖ "నాణ్యత ప్రమాణాలు లేని ఔషధాలు" ఉత్పత్తి చేసినందున 43 మంది ఉత్పత్తిదారులపై క్రిమినల్ కేసులను, "నకిలీ ఔషధాల" ఉత్పత్తి చేసినందున ఉత్పత్తిదారునిపై 3 క్రిమినల్ కేసులను సంబంధిత కోర్టులలో దాఖలు చేయడమైంది. ఈ కేసులు విచారణ కోసం వాటి సంబంధిత గౌరవ కోర్టులలో పెండింగులో వున్నాయి.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: (స్థానిక సంస్థలు – హైదరాబాద్) సార్, పాలు కల్తీ, మసాలాలు కల్తీ, కల్లు కల్తీ, సారాలో కల్తీ, చివరికి ఆరోగ్యం కోసం మనిషి వేసుకునే మందులు కూడా కల్తీ. ఈవిధంగా మన తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా ఈ spurious drugs విషయం జరుగుతోంది. Substandard medicines ఏమైనా ఉన్నాయా అని అడిగితే – లేదని చెబుతూనే, 8283 డ్రగ్ శ్యాంపిల్స్ తీశాము, అందులో 43 డ్రగ్స్ substandard, not of standard quality అని చెబుతు న్నారు. ఒక వైపు లేదంటూనే, మరొక ఉందని పరోక్షంగా చెబుతు న్నారు. ఈ substandard drugs ఇంకా మార్కెట్లో ఉన్నా యనే విషయం స్పష్టంగా కనబడుతోంది. నేను మంత్రిగారిపై ఎలాంటి ఆరోపణలు చేయడం లేదు కానీ డ్రగ్ కంట్రోలర్/డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల మీద తప్పకుండా ఆరోపణలు చేయదలుచుకున్నాను. ఇదంతా డ్రగ్ కంట్రోలర్ పరిధిలో ఉంటుంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు నామమాత్రంగా మెడి కల్ షాపుల దగ్గరికి వెళ్లి చెక్ చేస్తుంటారు, వాళ్లకి వచ్చేదేదో తీసుకుంటు ంటారు, ఆవిధంగా జరుగుతోంది. కానీ మందులు manufacturer నుంచి consumer కి చేరేంత వరకు ఏమి జరుగుతోందో తెలుసు కోవడానికి ఏదైనా ట్రాకింగ్ సిస్టం డ్రగ్ కంట్రోలర్ దగ్గర ఉందా? ఈ మధ్య కాలంలో ఎంతమంది మాన్యుఫ్యాక్చరర్స్ మీద రెయిడ్స్ నిర్వ హించారు? మీరు ఇచ్చిన జవాబు ప్రకారం ఇంకా substandard medicines మార్కెట్లో ఉన్నట్లుగా కనిపిస్తోంది. మనిషి ఆరోగ్యం కోసం వాడే క్యాప్సిల్స్ కల్తీ, ఇంజక్షన్స్ కల్తీ, కాఫ్ సిరప్‌లో కల్తీ. మందులు

అన్నపుడు స్టాండర్డ్‌గా ఉండాలి, Not of quality standard అనే మాటే రాకూడదు. 0.005% not of standard quality medicines ఉన్నాయని చెబుతున్నారు. 0.005% కూడా ఎందు కుండాలి? Why it should not be Zero? డ్రగ్ కంట్రోల ర్‌పై మీరు ఏమి చర్యలు తీసుకుంటారు? చెన్నైలో గవర్నమెంటు వాళ్లే మెడికల్ షాపులు పెట్టి, 15శాతం కన్‌సెషన్ ఇచ్చి మందులను డోర్ డెలివరీ చేస్తున్నారు. ప్రభుత్వమే ఆ పని చేస్తోంది. అలాంటి సిస్టంను మన తెలంగాణాలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం కానీ వైద్య శాఖ గానీ ఆలోచన చేస్తుందా? చెప్పాలని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డిః అధ్యక్షా, ప్రభాకర్ గారి ఆవేదన నిజమే. క్వశ్చన్ ఏమంటే – రాష్ట్రంలోని ఫార్మసీలలో నకిలీ, తక్కువ నాణ్యాత గల మందులు అమ్మడం హద్దు మీరిందా? అని అంటే లేదని చెప్పాను. మొత్తం షాపుల్లో కల్తీ మందులు అమ్ముతున్నారని చెప్పడం కరెక్టు కాదు. 8293 శ్యాంపిల్స్ తీసుకుంటే దాంట్లో 43మాత్రమే 0.005శాతం substandard గా వున్నాయని తేలింది. ఆవిధంగా ఉన్నాయి కూడా. ఇది సెంట్రల్ యాక్ట్. వాళ్లు కూడా ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. ఈ చట్టానికి సవరణలు తీసుకురావ డానికి వచ్చే పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టాలని వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీని మీద ఆలోచి స్తోంది. భవిష్యత్తులో 0.005శాతం కూడా లేకుండా ప్రభుత్వం పూర్తి చర్యలు చేపడుతుంది.

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న నెం.1680 ని సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

## జంట నగరాలలో అగ్ని ప్రమాదాలు

ప్రశ్న నెం. 1399 (93)

సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.రంగారెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం.ఎల్.సిలు.:– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) గత అనేక సంవత్సరాలుగా జంటనగరాలలో అనేక అగ్ని ప్రమాదాలు జరుగుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అగ్ని ప్రమాదాలకు వీలు కల్పించేలా ప్లాస్టిక్ గోడౌన్లు, టపాసు దుకాణాలను నివాసిత ప్రాంతాలలోను, మార్కెటింగు కాంప్లెక్సలలోను అక్రమంగా నడుపుతున్న విషయం వాస్తవమేనా ?

(ఇ) నగర శివారు ప్రాంతాలలో టపాసు దుకాణాలను ఏర్పాటుచేయాలని గౌరవ హైకోర్టు ఏవేని ఆదేశాలను ఇచ్చిందా?

(ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) 1999, అగ్నిమాపక సర్వీసుల చట్టంలోని 13వ విభాగం ప్రకారం, 15 మీటర్ల కంటే తక్కువ ఎత్తు కలిగిన ప్లాస్టిక్ గోడౌన్లకు అగ్నిమాపక శాఖ ఎన్ఓసి అవసరం లేదు.

అక్రమ టపాసు దుకాణాలు/నిల్వను నిరోధించడానికి, 27-4-2016 తేదీగల హోం (సర్వీసులు.IV) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.47 ద్వారా పౌరుల ప్రాణాలను, అగ్నిమాపక భద్రతను కట్టుదిట్టం చేయడానికి అమ్మకం/నిల్వ కోసం తాత్కాలిక/ శాశ్వత భవన కట్టడాలలో టపాసు దుకాణాలను ఏర్పాటు చేయడానికి అగ్నిమాపకశాఖ నుండి లైసెన్స్ పొందడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అయితే, 1999, తెలంగాణ అగ్నిమాపక సర్వీసుల చట్టం యొక్క 14, 15 విభాగాల ద్వారా లభించిన అధికారాలు పురస్కరించుకుని ప్రభుత్వం "తెలంగాణ పౌరుల ప్రాణాలను, అగ్నిమాపక భద్రతను కట్టుదిట్టం చేయడానికి అగ్నిమాపక సర్వీసుల అధీకృత అధికారి జారీ చేయాల్సిన లైసెన్సు నియమాలు, షరతులకు అనుగుణంగా ఉంటేనే తప్ప తాత్కాలిక/శాశ్వత భవనాలు/ కట్టడాలలో అగ్నిప్రమాద అవకాశం ఉన్న టపాసుల అమ్మకం/నిల్వ కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రదేశాన్ని వినియోగించరాదు" అని పేర్కొంటూ 27-4-2016 తేదీగల హోం (సర్వీసులు.IV) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.47లో ఉత్తరువులను జారీ చేసింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, ఇది మరొక ముఖ్యమైన అంశం. బేగంబజారులో అమర్ అగర్వాల్‌కి చెందిన ఇంటి నెం.12-1-43 లో ప్లాస్టిక్ హోల్‌సేల్ దుకాణం ఉంది. ఏప్రిల్ 17 న అక్కడ అగ్నిప్రమాదం జరిగింది. అలాగే సీతారామ్‌బాగ్‌లో ఐదు అంతస్తుల బిల్డింగులో కూడా ప్రమాదం జరిగింది, ఇది పూర్తిగా అక్రమంగా కట్టిన నిర్మాణం. దానికి ఎలాంటి పర్మిషన్లు లేవని ఎంక్వైరీలో తేలింది. అక్కడ ఒక గ్యాస్ ఏజన్సీ కూడా ఉంది. ఫైర్ సేఫ్టీ మెజర్స్ తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిన సంఘటన ఇది. మీరు పోలీసు శాఖ ఆధునీకరణకి బ్రహ్మాండంగా చర్యలు తీసుకున్నారు. అలాగే ఈ ఫైర్ సర్వీసెస్‌కి సంబంధించి కూడా చర్యలు తీసుకోండి.

టెక్నాలజీ చాలా డెవలప్ అయింది. అవసరమైతే ఒక స్పెషల్ టీమును ఇతర దేశాలకు పంపి అక్కడ వాడుతున్న మోడ్రన్ ఎక్విప్‌మెంట్ ఏమిటో తెలుసుకోండి. ఇటీవల కొల్లంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వంద మంది చనిపోయారు. అది జరిగిన మూడు రోజుల తర్వాత నెల్లూరులో క్రాకర్స్ దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరు మంది ప్రాణాలు పోయాయి, పది మంది పరిస్థితి విషమంగా ఉంది. ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంటును ఒక ముఖ్యమైన శాఖగా పరిగణించాలి, కాగితాల వరకే ఇంపార్టెన్స్ ఇవ్వడం కాదు. చాలా చక్కటి అధికారులున్నారు. జిహెచ్‌యంసి పరిధిలో గానీ, ఇతర జిల్లాలలో గానీ నిర్మాణాలకు సంబంధించి నియమ నిబంధనలకు అనుగుణంగా ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంటు నుంచి యన్‌ఓసిలు తీసుకోవడం మ్యాండేటరీ చేయాలి, దాన్ని కచ్చితంగా అమలు చేయాలి.

ఎప్పుడో చేసిన ఎ.పి. ఫైర్ సర్వీసెస్ యాక్ట్, 1998 ప్రకారం మీరిప్పుడు చెబుతున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ యాక్ట్‌ని కొత్తగా ఈ సెషన్‌లో ఈ సభలోనే తీసుకరండి. కొత్త ఎక్విప్‌మెంటు, కొత్త నిబంధనలు పెట్టండి. మలక్‌పేటలో సాయిక్రుప అగ్రికల్చర్ మార్కెటుంది. అక్కడ పది షాపులున్నాయి. హైకోర్టు జడ్జిమెంటుంది. అయినా కూడా మొన్న దీపావళికి అక్కడ చూసీ చూడనట్లుగా క్రాకర్స్ అమ్మిన సంఘటన జరిగింది. Subject to correction, ఇప్పుడు అక్కడ షాపులున్నాయో లేదో, అమ్ముతున్నారో లేదో కానీ మొన్న దీపావళి సీజనులో మాత్రం అమ్మారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లుతున్న పరిస్థితులున్నాయి. ఎప్పుడో హడావుడిగా చేసే కంటే ముందే చర్యలు తీసుకోవాలి. పెట్రోలు పంపులకు సంబంధించి కూడా గైడ్‌లైన్స్ ఉన్నాయి, అన్నీ కాగితాల మీదే ఉన్నాయి. ఇంప్లిమెంటేషన్ మెకానిజంలో ఎక్కడో కొన్ని లోపాలున్నాయి. ఫైర్ సర్వీసెస్ యాక్టుని తీసుకొచ్చి దానికి పదునుపెట్టి అమలు చేయవలసిన అవసరం ఉంది. కఠినాతి కఠినంగా శిక్షలు ఉండే పద్ధతిలో చేయాలి. తెలంగాణ ఫైర్ సర్వీసెస్ యాక్టుని తీసుకరండి. టెక్నాలజీ బాగా పెరిగింది, లేటెస్ట్ ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేసి ప్రజలకు ఒక భరోసా కల్పించవలసిన అవసరం ఉంది. చెప్పాల్సిన అనేక అంశాలున్నాయి, కానీ మీరు బెల్ కొట్టారు. చాలా సంఘటనలు జరిగాయి. నేషనల్ బిల్డింగ్ యాక్టు ఒకటుంది. నేషనల్ బిల్డింగ్ కోడ్, ఇండియా పార్ట్ నెం.4 లో ... Provisions of all fire safety measures as per clause VII (10) (2), National Building Code of India Part IV for various occupancies. Clearances of all fire safety norms to be provided by the Director of Fire Services for commercial, assembly, industrial, institutional, storage, hazardous buildings irrespective of height of multi-storied buildings with the height of more than fifteen meters including still before construction and constant check and super check of fire safety measures.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మనందరికీ తెలుసు, తెలంగాణ కొత్త రాష్ట్రం అయిపోయింది. అప్పుడు పది జిల్లాలుంటే ఇప్పుడు 31 జిల్లాలు అయ్యాయి. కొత్త జిల్లాలతోబాటు రెవెన్యూ డివిజన్లు పెరిగాయి, మండలాలు పెరిగాయి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో ఫైర్ ఇంజన్లు ఏమేరకు పెంచారు? డివిజను హెడ్ క్వార్టర్స్‌లో గానీ, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో గానీ కేవలం ఒక ఫైర్ ఇంజన్ అని గాకుండా అక్కడి పాపులేషన్‌ని బట్టి రెండు, మూడు ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేసే విధంగా ఏవైనా నార్మ్స్ ఉన్నాయా? ప్రమాదం జరిగిన తర్వాత స్టేషన్‌కి తెలియజేస్తే కొన్ని చోట్ల మోటారైనా పని చేయదు, లేదా నీరు లభ్యంగా ఉండదు, లేదా సంబంధిత అధికారి అందుబాటులో ఉండరు. ఇలాంటి సమస్యలు బాగా ఉన్నాయి. ఫైర్ సర్వీసెస్‌కి ప్రాధాన్యతనిచ్చి స్పెషల్ బడ్జెటును కేటాయించాలి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఫైర్ ఇంజన్ల సంఖ్య ఏమేరకు పెంచారు, సిబ్బందిని ఎంత వరకు పెంచారు, మోడ్రన్ ఎక్విప్‌మెంటును ఏర్పాటు చేశారా? దయచేసి తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, చిన్న చిన్న గల్లీలు, స్లమ్స్‌లో అగ్ని ప్రమాదం జరిగినపుడు అక్కడ మంటలను ఆర్పడానికి ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంటు తరఫున వంద బుల్లెట్ మోటార్ సైకిళ్లను ఈమధ్యన కొన్నాం. వాటికి కార్బన్‌డైయాక్సైడ్‌తో కూడిన సిలిండర్లు అమర్చి మంటలు ఆర్పే కార్యక్రమం చేపడుతున్నాం. హైదరాబాదులోనే గాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తం ఈవిధంగా చేస్తున్నాం. మేము తీసుకున్న వివిధ రకాల చర్యల వల్ల గతంతో పోలిస్తే ఈ సంవత్సరం అగ్ని ప్రమాదాలు బాగా తగ్గాయి. 2013లో 1278 అగ్నిప్రమాదాలు నమోదైతే, 2014లో 1075, 2015లో 1807, 2016లో 1727 నమోదు అయ్యాయి. ఈ సంవత్సరం అక్టోబర్ వరకు 731 నమోదు అయ్యాయి. అగ్ని ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. స్లమ్స్, చిన్న చిన్న గల్లీలలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే మంటలను ఆర్పడానికి అక్కడికి సిలిండర్లు అమర్చిన బుల్లెట్ మోటర్ సైకిళ్లను పంపించడం జరుగుతోంది. ఆరు, ఏడు అంతస్తులలో అగ్ని ప్రమాదం జరిగితే ఒక నిచ్చెన ఏర్పాటు

చేసి వెంటనే మంటలు ఆర్పడానికి చర్యలు తీసుకుంటున్నాం. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సీతారామ్‌బాగ్‌లో అగ్ని ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం. అక్కడ దాదాపు ఆరు అంతస్తుల్లో ప్లాస్టిక్ వస్తువులను నిల్వ చేశారు, షార్ట్ సర్క్యూట్ జరిగి ప్లాస్టిక్ వస్తువులన్నీ కాలిపోయి అగ్ని ప్రమాదం జరిగింది. మొత్తం బిల్డింగు కూడా కూలిపోయింది.

11.00 ఉ.

అగ్నిమాపక శాఖ సిబ్బందితో చర్యలు చేపట్టి అక్కడున్నటువంటి వారిని ప్రక్కన ఉన్నటువంటి భవనాలకు సురక్షితంగా తరలించడం జరిగింది. మలక్‌పేట సాయిక్రుపా మార్కెట్ గంజిలో ఏడు బాణాసంచా దుకాణాలు నడుస్తున్నాయి. మలక్‌పేట గంజి ఒక వ్యవసాయ మార్కెట్ కాబట్టి బాణాసంచా దుకాణాలు ఉండకూడదని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అయితే ఈ దుకాణ యజమానులు వివిధ కారణాలతో కోర్టుకు వెళ్లి దుకాణాల్లోని స్టాక్ పూర్తయిన తరువాత ఖాళీ చేస్తామనే హామీతో కోర్టునుండి స్టే తీసుకొని వచ్చి, స్టాక్ పూర్తయిన తదుపరి కూడా దుకాణాలు ఖాళీ చేయక కాలయాపన చేస్తున్నారు. కానీ, కోర్టులో సీరియస్‌గా కొట్లాడి వాటిమీద చర్యలు తీసుకొనే ప్రయత్నం చేస్తున్నాము.

ఈ దుకాణాదారులు మళ్లీ దుకాణాలు నడుపుకోడానికి extension తీసుకోకుండా సదరు అధికారులు దుకాణ దారుల లైసెన్సులను రద్దు చేయడం జరిగింది. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని Hyderabad Market Committee, D.G. Fire Services గారిని కోరగా, వారు Multi storeyed buildingsకి తనిఖీ కమిటీని పంపి తనిఖీ చేయించడం కూడా జరిగింది. ఈ కమిటీ రిపోర్టు ప్రకారంగా బాణాసంచా దుకాణాలు ఫైర్ సర్వీసెస్ నుండి No Objection Certificates (NOC) లేకుండా నడుస్తున్నాయని, మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు నడుస్తున్నాయని, భారీగా బాణాసంచా నిలువలు ఉంచడం సరైనది కాదని, ఒకవేళ అగ్ని ప్రమాదం జరిగితే భారీ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని కూడా రిపోర్టు ఇవ్వడం జరిగింది. దీనిపై D.G. Fire Services ప్రభుత్వానికి సమగ్ర రిపోర్టు పంపగా–ప్రభుత్వం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి మార్కెట్ యార్డులలో అనుమతించదగిన వస్తువులను, ఉత్పత్తులను మాత్రమే నిలువ చేయుటకు అనుమతివ్వాలని ఆదేశించడం జరిగింది.

ఈ విషయంలో D.G. Fire Services తగు చర్యలు తీసుకోవాలని కూడా పేర్కొనడం జరిగింది. తెలంగాణ ఫైర్ సర్వీసెస్ యాక్టులో సెక్షన్ 14, 15 ప్రకారంగా ఎక్కడ కూడా ఫైర్ సర్వీసెస్ లైసెన్స్ లేకుండా తాత్కాలికంగా గానీ, శాశ్వతంగా గానీ బాణాసంచా నిలువలు ఉంచడానికి బాణాసంచా దుకాణాలు నెలకొల్పరాదని ఉత్తర్వులు ఇవ్వాలని D.G. Fire Services ప్రతిపాదించారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని జి.ఓ.47, తేది.27.4.2016న అట్టి ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఈ ఉత్తర్వుల ఆధారంగా బాణాసంచా దుకాణాలు ఖాళీ చేయాలని ఆదేశాలివ్వగా దుకాణా యజమానులు హైకోర్టుకు వెళ్లారు. దానివల్ల స్టే వచ్చింది. దానిమీద కూడా ప్రభుత్వం ఆలోచించడం జరుగుతోంది.

పండుగలకు, పెళ్లిళ్లకు ఈ టపాకాయలు కాల్చడం వల్ల విపరీతమైన కాలుష్యం పెరుగుతోంది, మనుషుల ప్రాణాలు పోతున్నాయి, చాలా ఆస్తులు నష్టపోవడం జరుగుతోంది. వీటిని నిషేధించాలని కేంద్ర ప్రభుత్వంతో కోరి, వారి ఆదేశాల మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం ఒక జీ.ఓ. జారీ చేసి తద్వారా దీనిని నిషేధిస్తే ఈ ప్రమాదాలు చాలా వరకు దగ్గే అవకాశం ఉంటుంది. విచ్చలవిడిగా టపాకాయలు కాల్చేటువంటి పద్ధతికి స్వస్తి చెప్పేదానికి ప్రయత్నం చేద్దాం. అందరం కలసి తెలంగాణలో బాణాసంచా కాల్చడం లేకుండా ఉండేటట్లు చేసి అగ్ని ప్రమాదాలు తగ్గేదానికి వీలైనంతవరకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

## నిమ్స్ ఆధునీకీకరణ

ప్రశ్న నెం. 1524(19)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఎయిమ్స్ మాదిరిగా నిమ్స్‌ను ఆధునీకీకరించడానికి చర్యలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, ఇందుకు సంబంధించి ఇప్పటివరకు చేసిన వ్యయం ఎంత ?

(ఇ) సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) పరికరాల కొనుగోలు నిమిత్తం ఇప్పటివరకు రూ.42.00కోట్లను ఖర్చు చేయడమయింది.

(ఇ) నిర్మాణం/నవీకరణ పనుల కోసం రూ.120కోట్ల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది. ఈ పనులను రెండు సంవత్సరాల లోపల పూర్తి చేయడమవుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో నిమ్స్‌ని పూర్తి స్థాయిలో ఆధునీకీకరించి అన్ని సౌకర్యాలు పెంచడానికి, ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల ట్రీట్‌మెంట్స్‌ని అందుబాటులోకి తేవడానికి ఎన్నో రకాల చర్యలు చేపట్టడం జరిగింది. ఇప్పటికే రూ.42కోట్లతో నిమ్స్‌ని ఆధునీకీకరణ చేపట్టడం జరిగింది. సి.టి. స్కాన్‌లు రెండు, ఎంఆర్‌ఐ స్కాన్‌లు రెండు, క్యాథ్‌ల్యాబ్స్ రెండు, సిఆర్మ్స్ రెండు, మమ్మోగ్రఫీ పరికరాలు తదితర ఆధునీకీకరణ పరికరాలు కొనుగోలు చేసి ఇప్పటికే రోగులకి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అట్లాగే రూ.10కోట్ల వ్యయంతో తొంభై ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తున్నాము. పి.జి. హాస్టల్ మరియు అత్యాధునిక ల్యాబొరేటరీలను కూడా అభివృద్ధి చేస్తున్నాము. భారత ప్రభుత్వ గ్రాంటు రూ.25కోట్లతో వ్యయంతో మూల కణాల పరిశోధన అంటే, స్టెమ్ సెల్ చికిత్సా కేంద్రాన్ని నిర్మించడం జరుగుతోంది. తొందరలోనే దానిని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది.

అట్లాగే రూ.2కోట్ల వ్యయంలో ఫర్నీచర్‌ను కూడా కొనుగోలు చేయడం జరిగింది. రెండు టవర్స్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నాము. దాంట్లో ఒకటి ఓ.పి. టవర్, రెండవది నెఫ్రాలజీ టవర్‌ని ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నాము. ఈమధ్యన కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి గనుక వాటి సమస్యలు తీర్చడానికై నెఫ్రాలజీ టవర్‌ని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేస్తున్నాము. అలాగే రేడియాలజీలో – ఐదు పి.జి. సీట్లు, డిఎమ్ఆర్‌లో–రెండు, మైక్రో బయోలజీలో –మూడు మొత్తంగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 10 పి.జి. సీట్లు పెంచుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా మరో 43సీట్లకు ప్రయత్నం చేస్తున్నాము. కొత్త కోర్సుల ద్వారా ఇంకా 26సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే Medical Council of India ఇన్‌స్పెక్షన్ చేసింది, త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఇవన్నీ కలిపి వచ్చే అకాడమిక్ సంవత్సరానికి ప్రస్తుతమున్న 89సీట్లకి గాను, 132సీట్లకి పెరిగే అవకాశం ఉంది.

అట్లాగే నిమ్స్‌లో పి.హెచ్‌డి. అడ్మిషన్స్ కూడా ప్రారంభించడం జరిగింది. పారా మెడికల్ సిబ్బందిని గానీ, డాక్టర్లను గానీ ఇప్పటికే రిక్రూట్‌మెంట్ చేసుకోవడం జరిగింది. అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా చాలా ఇంప్రూవ్ చేయడం జరిగింది. కిడ్నీ ఆపరేషన్స్ కూడా గతం కంటే రెట్టింపు చేయడం జరిగింది. అట్లాగే Bone marrow transplantation surgeries కూడా గతం కంటే ఇప్పుడు విజయవంతంగా నిర్వహించడం జరుగుతోంది. దీనితోపాటు బీబీ నగర్‌లో ఉన్న నిమ్స్‌కి అదనంగా ఉన్నటువంటి కొద్దిపాటి పనులను పూర్తిచేసి ఓ.పి. సేవలను ప్రారంభించి దానిద్వారా ఇప్పటికే 17,500 మందికి సేవలు అందించడం జరిగింది. తొందరలోనే ఆ భవన నిర్మాణ పనులను పూర్తి చేసి మార్చి మాసంలో ఐ.పి. సేవలు కూడా అందించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాము. దానితోపాటు భవిష్యత్తులో ఆ నిమ్స్ ఆసుపత్రిని రూరల్ మెడికల్ కాలేజీగా తీర్చి దిద్దడం జరుగుతుంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత దేశంలోనే ప్రతిష్టాత్మకమైనటువంటి ఆసుపత్రిగా నిమ్స్‌ని రూపకల్పన చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయించిన విషయం అందరికీ తెలుసు. గౌరవ మంత్రివర్యులు కూడా వారి సమాధానంలో హైదరాబాద్‌లో ఉన్నటువంటి నిమ్స్ గురించి మరియు బీబీ నగర్‌లో ఉన్నటువంటి నిమ్స్ గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. గౌరవ మంత్రివర్యుల రెగ్యులర్ పర్యవేక్షణ వల్ల గతంలో ఉన్నటువంటి వైద్యుల సదుపాయాల కన్నా ఇప్పుడు వైద్యులు రెగ్యులర్‌గా హాజరవడం వల్ల రోగులందరికీ కూడా సరైన న్యాయం జరుగుతోంది. గతానికి ఇప్పటికీ కొంత తేడా కనబడుతోంది.

మూడు, నాలుగు సంవత్సరాల క్రితం రోగులతోపాటు వచ్చేటువంటి అటెండెంట్స్ రాత్రిపూట నిమ్స్ ఆవరణలో క్రింద పడుకునేవారు. అప్పటి ప్రభుత్వం ఎర్రమంజిల్ కాలనీలో ఇంజనీర్ –ఇన్–చీఫ్, పంచాయతీరాజ్ కార్యలయం ప్రక్కన ఉన్నటువంటి సుమారు 520గజాల స్థలంలో రూ.1.40కోట్లతో అటెండెంట్స్ కొరకే ప్రత్యేకంగా మూడు అంతస్థుల భవనాన్ని నిర్మిస్తామని ప్రతిపాదించారు. కానీ, అది ఇంతవరకు కార్యాచరణ జరగలేదు. అది వచ్చినట్లయితే ఈ అటెండెంట్స్ అందరికీ మంచి సదుపాయాలు కూడా కలిగేటువంటి అవకాశం ఉంటుంది. అదేకాకుండా ఆ భవన నిర్మాణం జరిగినట్లయితే దాని మెయింటనెన్స్ ప్రభుత్వ పరంగా బాగా జరుగడం లేదని రోటరీ క్లబ్‌వారికి అప్పజెప్పే ఆలోచన ఉండేది.

అందుకని ఆ భవన నిర్మాణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, తక్షణమే ఆ భవన నిర్మాణం చేపట్టి దానిని పూర్తి చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే నిమ్స్ పరిసర ప్రాంతాల్లో సుమారు 16 ఎకరాల స్థలం ఉంది. ఆ స్థలంలో నెఫ్రాలజీ మరియు యూరాలజీ డిపార్టుమెంట్‌ల రెండు టవర్స్ నిర్మించాలని మరియు అక్కడ ఉండేటువంటి వైద్యులకు మరియు నర్సులకు రెసిడెంట్ క్వార్టర్స్ నిర్మిస్తామని ప్రతిపాదించారు. కాబట్టి ఈ పనులన్నింటినీ అత్యంత

ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని సత్వరమే పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ ః (నామినేటెడ్) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సమాధానం తెలియజేస్తూ సి.టి. స్కాన్‌లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే బ్లడ్ క్లాట్‌కి సంబంధించిన సి.టి. ఆంజియోగ్రామ్ పరికరం కొనుగోలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ః (స్థానికసంస్థలు – నల్గొండ) అధ్యక్షా, గతంలో నేను మాట్లాడినప్పుడు బీబీ నగర్ నిమ్స్ ఆసుపత్రిలో in patients సేవలు కూడా మొదలుపెడితే బాగుంటుందని కోరడం జరిగింది. మన రాష్ట్రం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు in patients సేవలు మొదలుకాలేదు. ఎందుకంటే, హైదరాబాద్‌లోని నిమ్స్‌కి వచ్చే రోగుల్లో దాదాపు 80శాతం రోగులు జిల్లాల నుండే వస్తారు. కాబట్టి వెంటనే బీబీనగర్ నిమ్స్‌లో in patients సేవలు ప్రారంభించాలని కోరుతున్నాను. బీబీనగర్ నిమ్స్‌లో in patients సేవలు ప్రారంభిస్తే జిల్లాల నుండి వచ్చే రోగులు బీబీనగర్ నిమ్స్‌కి మరలించబడి హైదరాబాద్‌లో ఉండే నిమ్స్‌కి రోగుల తాకిడి తగ్గిపోతుందని, గ్రామాల్లోంచి వచ్చే నిరుపేదలకు ఎక్కువ సేవలు కూడా అందించే అవకాశం ఉంటుందని కోరుతున్నాను. బీబీ నగర్‌లో ఉండే నిమ్స్ ఆసుపత్రి కూడా హైదరాబాద్‌లో ఉన్నటువంటి నిమ్స్ డైరెక్టర్ క్రిందనే ఉంది. నాకు తెలిసి ఈ డైరెక్టర్ బీబీ నగర్ నిమ్స్‌ని నెలకు ఒక్కసారి కూడా సందర్శించడం లేదు. కాబట్టి బీబీ నగర్ నిమ్స్‌కి ప్రత్యేకంగా ఇంకొక డైరెక్టర్‌ని నియమించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. ఆర్. భూపతి రెడ్డి ః (స్థానికసంస్థలు – నిజామాబాద్) అధ్యక్షా, నిమ్స్ ఆసుపత్రి autonomous institution అని చెప్పి, ఈ డాక్టర్స్ గానీ, నర్సులు గానీ, పారా మెడికల్ స్టాఫ్ గానీ, class-iv ఎంప్లాయిస్‌ని ఇతర ఆసుపత్రుల్లో రిక్రూట్‌మెంట్ చేసినట్లుగా ఈ ఆసుపత్రిలో రిక్రూట్‌మెంట్ చేయడం లేదు. ఇంకా కూడా నాన్ లోకల్ అయినటువంటి ఆంధ్రా వారే రిక్రూట్‌మెంట్ అవుతున్నారు. కాబట్టి, నాన్ లోకల్ అయినటువంటి ఆంధ్రా వారి రిక్రూట్‌మెంట్ ఆపి నిమ్స్ ఆసుపత్రికి సంబంధించిన అన్ని పోస్టుల్లో కూడా తెలంగాణ వారిసే రిక్రూట్ చేసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః అధ్యక్షా, నిమ్స్‌లో గడచిన ఈ రెండు సంవత్సరాల్లో కొద్దిగా మార్పులు కనిపిస్తున్నాయి, చాలా సంతోషం. గౌరవ మంత్రి వర్యులు నిమ్స్ ఆసుపత్రికి పరికరాలన్ని కొనుగోలు చేశామని చెబుతున్నారు. కానీ వాటిని మెయింటనెన్స్ చేయడానికి తగిన టెక్నీషియన్స్ మన దగ్గర లేరు. కాబట్టి బయో టెక్నీషియన్స్‌ని రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే లివర్ ప్లాంటేషన్ విషయం ఒక రాకెట్‌లాగా తయారయి, డబ్బు ఉన్నటువంటి రోగులకే ముందు లివర్ ప్లాంటేషన్ చేస్తున్నారు, పేద రోగులని పట్టించుకోవడం లేదు. కాబట్టి, ప్రభుత్వం వైపునుండి దీనిపై విచారణ జరపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, నిమ్స్, గాంధీ మరియు ఇతరత్రా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేటువంటి రోగులయొక్క అటెండెంట్స్‌ని దృష్టిలో పెట్టుకొని జి.హెచ్.ఎం.సి. వారిని రెక్వెస్టు చేయగా, వారు షెడ్స్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. ఇప్పటికే నిమ్స్‌లో ఒక సంస్థ ద్వారా షెడ్ ఏర్పాటు చేయడం జరిగింది. సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పినటువంటి భవనం నిర్మాణంలో ఉంది. అది ఏడు, ఎనిమిది మాసాల్లో పూర్తవుతుంది. అలాగే నిమ్స్ ఆవరణలో ఉన్నటువంటి 16 ఎకరాల స్థలంలో రెండు టవర్స్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారయ్యాయి. నెఫ్రాలజీ టవరే కాకుండా ఒక కార్డియాక్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నాము. ఒకటెనుక ఒకటి అన్నీ చేస్తున్నాము.

అధ్యక్షా, బీబీ నగర్ నిమ్స్ విషయంలో గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు చాలా ఆవేదన చెందుతున్నారు. వారు గతంలో ఇంత ఆవేదన పడితే ఆ బీబీనగర్ నిమ్స్ ఎప్పుడో ప్రారంభించబడుతుండేది. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం మొదలుపెట్టి తొమ్మిది సంవత్సరాలు అయింది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే కాంట్రాక్టర్‌ని పిలిచి పలు ధపాలుగా వారితో చర్చలు జరిపి వారికి కొన్ని సౌకర్యాలు కల్పించి అక్కడ ఆగిపోయినటువంటి పనులు ప్రారంభించడం జరిగింది. ఇప్పటికే ఓ.పి. సేవలు ప్రారంభించబడ్డాయి, త్వరలోనే ఐ.పి. సేవలు కూడా ప్రారంభించబడతాయి. ఆ ఆసుపత్రిని అతి తొందరలోనే పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది.

**11.20 ఉ.** డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ః వారు బీబీనగర్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లారో లేదో గాని నేనైతే వెళ్లి చూసి రావడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః అలా కాదు చీఫ్ విప్ గారూ, గౌరవ సభ్యులు ఆ ఆసుపత్రికి వెళ్లి వచ్చారని చెబుతుంటే వారు వెళ్లారో, లేదో అని డౌట్ క్రియేట్ చేస్తే ఎట్లా! దయచేసి సభ్యుల గురించి ఆ విధంగా మాట్లాడకూడదు.

డా. సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, బిబి నగర్‌లోని నిమ్స్ ఆసుపత్రికి గౌరవ సభ్యులు వెళ్లారో లేదో గాని నేనైతే దాదాపు పది సార్లు వెళ్లి వచ్చాను. అక్కడ రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేస్తున్నాము. తొందరలోనే ఆ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తాము. అంతా పూర్తయిన తరువాత అవసరమైన పారా మెడికల్స్ గాని, డాక్టర్లను గాని రిక్రూట్‌మెంట్ చేసి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మినిస్టర్ గారు రెండున్నర సంవత్సరాల నుండి గాంధీ, ఉస్మానియా, నిమ్స్, ఎయిమ్స్ ఆసుపత్రులను చూసి వచ్చామని చెబుతున్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆసుపత్రి విషయం ఏమైంది? కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చిందా? ఇస్తే అది అసలు వస్తుందా, లేదా? దయచేసి ఆ విషయం చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

(అంతరాయం)

నిమ్స్ ఆసుపత్రికి 12 ఎకరాల స్థలం ఇచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలైంది. ఆ ఆసుపత్రిలో ఎలాంటి కార్యక్రమాలు జరగడం లేదు. ఎయిమ్స్ ఆసుపత్రి ఎప్పుడు నిర్మాణం అవుతుందో చెప్పండి?

డా. సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారు ఎయిమ్స్ ఆసుపత్రి గురించి సంబంధం లేని ప్రశ్న అడిగారు. ఎయిమ్స్ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. రాష్ట్రప్రభుత్వం పరంగా అన్ని రకాల ప్రపోజల్స్ పంపించడం జరిగింది. తొందరలోనే వచ్చే అవకాశముంది. గౌరవ ఎన్. రామచంద్ర రావు గారు కూడా చొరవ తీసుకొని వచ్చే విధంగా సహకరించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

## ఆయుర్వేద మరియు యునాని వైద్య విద్యను ప్రోత్సహించుట

ప్రశ్న నెం.1525 (121)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఆయుర్వేద & యునాని వైద్య పద్దతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉందా?

(ఆ) రాష్ట్రంలో ఈ ఆసుపత్రుల సంఖ్యను పెంచే ప్రతిపాదన కూడా ఏదైనా ఉందా?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. సి. లక్ష్మా రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

డా. సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వచ్చిన తరువాత ఆయుష్ విభాగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వంలో ఆయుష్ విభాగానికి సపరేట్ మినిస్టర్ గారిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడిని కొంత సహకారం అందుతుంది. మా శాఖా పరంగా అల్లోపతితోపాటు, ఆయుష్ విభాగాన్ని కూడా ఇంప్రూవ్ చేసి అన్ని ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. దేనిద్వారా అయితే రోగం తగ్గడానికి అవకాశముంటుందో అందులో ట్రీట్‌మెంట్ చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇప్పటికే ఆయుష్ మరియు అల్లోపతి సేవలను ఇంటిగ్రేట్ చేసి పూర్తి చికిత్సను అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆయుష్ విభాగం ద్వారా వ్యాధి వచ్చిన ప్రాథమిక దశలోనే నివారించే విధంగా వివిధ పద్ధతులను అవలంభించడం జరిగింది. అల్లోపతిలో లొంగని కొన్ని దీర్ఘకాల జబ్బులకు ఆయుష్ ద్వారా చికిత్స చేసి ఇంటిగ్రేట్ చేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాము. Complimentary సేవలనందించడానికి ఆయుష్ విభాగాన్ని ఇప్పటికే బలోపేతం చేయడం జరిగింది.

అలాగే ఆయుష్ విభాగంలో ఉన్న కళాశాలల బలోపేతం గురించి వారికి డీటెయిల్డ్‌గా వివరిస్తాను.

- ఆయుర్వేదంలో రెండు కళాశాలలు, నాలుగు ఆసుపత్రులు, 423 dispensaries, 256 మంది డాక్టర్లు పని చేస్తున్నారు.
- యునానిలో ఒక కళాశాల, మూడు ఆసుపత్రులు 184 dispensaries, 133 మంది డాక్టర్లు పని చేస్తున్నారు.
- హోమియోలో ఒక మెడికల్ కళాశాల, మూడు ఆసుపత్రులు, 199 dispensaries, 110 మంది డాక్టర్లు పని చేస్తున్నారు.
- నేచురోపతిలో ఒక కళాశాల, ఒక ఆసుపత్రి ఉన్నది.

ఈ ఆసుపత్రిలన్నింటిలో కలిపి దాదాపు 790 పడకలున్నాయి. 62 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. మొత్తంగా నాలుగు కళాశాలలు, 11 ఆసుపత్రులు, 806 dispensaries, 561 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. ఆయుష్ విభాగానికి ఈసారి ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించడం జరిగింది. ప్రతి జిల్లా ఆసుపత్రిలో ఆయుష్ విభాగానికి ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేస్తున్నాము. అలాగే పిహెచ్‌సి, సిహెచ్‌సి లో ఆయుష్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నాము. ఆయుష్

విభాగంలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి ఉంటాయి. దీనిద్వారా ప్రజలకు నచ్చిన వైద్యాన్ని ఎన్నుకునే అవకాశం ఏర్పడుతుంది. అందరికీ ఒక్కటే దగ్గర సేవలందించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

అదేవిధంగా వికారాబాద్‌లో టి.బి. పేషెంట్లు చాలా వరకు తగ్గడం జరిగింది. ఆ ప్రాంతమంతా ఒక మందుకి ప్రసిద్ధి గాంచిన ప్రాంతం అది. అక్కడికి లక్షలమంది రోగులు వస్తుంటారు. కాబట్టి అక్కడ ఆయుష్ విభాగంలో నేచర్‌కేర్ ఆసుపత్రిని తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. అది పరిశీలనలో ఉంది. ప్రతిపాదనలు తయారు చేస్తున్నాము. తొందరలోనే ఆయుష్ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అలాగే యునాని విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ మధ్యనే చార్మినార్ యునాని ఆసుపత్రికి వెళ్లినప్పుడు అక్కడ కొన్ని ఇబ్బందికర పరిస్థితులు చూడడం జరిగింది. యునాని విభాగంలో డెలివరీస్ బాగా జరుగుతున్నాయి కానీ, వారికి సరైన సదుపాయాలు లేవు. వెంటనే నిర్ణయం తీసుకొని ప్రసూతి వార్డుకు రూ.10.00 లక్షలు కేటాయించి లేబర్ కేంద్రాన్ని ఇంప్రూవ్‌మెంట్ చేసి ఆ విభాగాన్ని ప్రారంభించడం జరిగింది. మన సిస్టంలో ఉన్న అల్లోపతి, ఆయుర్వేదం, హోమియోపతి, యునాని విభాగాలలో దేంట్లో మెరుగైన సేవలు అందించే అవకాశముంటుందో, అందులో ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, అల్లోపతికి ప్రత్యామ్నాయంగా ఆయుష్ విభాగానికి ఉన్న ప్రాధాన్యతను బట్టి, కేంద్రంలో ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. ఆయుష్ విభాగం క్రింద ఆయుర్వేద, యోగ, నేచురోపతి, యునాని, సిద్ధ మరియు హోమియోపతి వస్తాయి. కానీ మన రాష్ట్రంలో చూసినట్లయితే ఎక్కువగా నేచురోపతి క్రింద 16 శాఖలతో ఒక మెడికల్ కాలేజి ఉంటుంది. అమీర్‌పేట్‌లోని మెడికల్ కాలేజీలో కనీసం మూడు శాఖలు కూడా లేవు. కాబట్టి ఆ శాఖలన్నింటినీ కూడా పునర్వ్యవస్థీకరించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? అన్ని శాఖలతో ఉంటేనే అది మూర్తీభవించిన కళాశాలగా రాణించేటటువంటి అవకాశముంటుంది.

రెండవది – ఆయుర్వేద విభాగంలో వైద్య కళాశాలలున్నాయి కాబట్టి డాక్టర్లకు ఎంతో కొంత ఉపాధి లభిస్తుంది. నేచురోపతి క్రింద ఎక్కువ వైద్య కళాశాలలు లేవు. అందువల్ల అందులో ఉండాల్సిన డాక్టర్లందరూ ఇవ్వాళ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో కేవలం నామమాత్రంగా కాంట్రాక్ట్ ప్రాతిపదిక మీద పని చేస్తున్నారు. కాబట్టి వారందరినీ రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉన్నదా?

మూడవది – ఆయుర్వేదం, నేచురోపతి, హోమియోపతి, యునాని కళాశాలలన్నింటిని ఆయుష్ విభాగం క్రింద తీసుకొచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదా? ఇవన్నీ ఉన్నట్లయితే వాటిలో ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? కాబట్టి ఈరోజు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆరోగ్య కేంద్రాలలో అలాగే పాఠశాలల్లో కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి వైద్య పరీక్షల నిమిత్తం కొంతమంది డాక్టర్లను అపాయింట్ చేస్తున్నారు....

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారూ, ఏమి ప్రశ్న అది. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల లాగా మాట్లాడండి. ఏమి పద్ధతి అది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : ప్రశ్నలకు అనుబంధ ప్రశ్నలు వేస్తున్నాను సార్.

మిస్టర్ ఛైర్మన్ : అంత పొడుగు ప్రశ్నలా!

چیرمین صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کر رہا ہوں کہ تلنگانہ پہلے حیدرآباد دکن نظام سلطنت میں تھا۔ اور جب سے یہاں پر۔۔۔۔

جناب چیرمین (Janab Chairman): آپ question پوچھئے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): صاحب! یونانی کے بارے میں تھوڑا background ایک منٹ بولا میں۔ Supplementary میں ہے کہ یہاں ہمارا اطلاق پہلے سے بھی انگریزی سے زیادہ یونانی دواؤں اور آیورویدک دواؤں کا مشہور منظر رہا۔ ہندوستان میں حیدرآباد یونانی کا بہت بڑا منظر رہا۔ نظامیہ طبی کالج کے بارے میں بھی منسٹر صاحب نے کہا کہ وہاں پر facilities فراہم کئے ہیں۔ یہ بہت خوشی کی بات ہے مگر اتنی بڑی ریاست میں دس لاکھ روپے سے نظامیہ طبی کالج کو۔۔۔۔ میں یونانی کے بارے میں بول رہا ہوں سارے صاحب! میرا سوال تو ہونے دیجئے! میں آپ کے اچھے کے بارے میں بول رہا ہوں۔ تو تلنگانہ اور حیدرآباد کی ایک تاریخ ہے ایک history ہے کہ یہاں پر گاؤں اور شہروں میں کافی لوگ یونانی دواؤں پر بھروسہ رکھتے ہیں۔ تو وہ subject تھوڑا neglect ہوا ہے۔ میری حکومت اور آپ کی حکومت نہیں، آندھرا پردیش حکومت میں، united Andhra Pradesh میں یہ پھر نظام کے دور سے جاری ہے کہ یہاں پر یونانی علاج کا سسٹم تھا۔ تو میں یہ خواہش کر رہا ہوں کہ یہاں پر نظامیہ طبی کالج میں جو مریض آ رہے ہیں، وہاں اور سہولیات دیجئے۔ اور ڈاکٹروں کو آپ rural areas میں بھیج رہے ہیں، یونانی ڈاکٹرس گاؤں کو جانے کے لئے تیار نہیں ہیں، district headquarters کو جانے کے لئے تیار نہیں ہیں، Primary Health Centres کو جانے کے لئے تیار نہیں ہیں۔ اس کے لئے بھی آپ کچھ ایکشن پلان بنائیے۔

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డి గారు అడిగినట్లుగా, అన్ని కళాశాలలు ఆయుష్ విభాగం క్రిందికి తీసుకు రావడం జరిగింది. అలాగే ఇహెచ్‌ఎస్, జెహెచ్‌ఎస్ క్లినిక్‌లో కూడా ఆయుష్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అదేవిధంగా నేచురోపతి విభాగంలో వైద్య కళాశాలలు లేవని వారు చెప్పడం

జరిగింది. దానిని పరిశీలించి, తొందరలోనే అమలు చేయడం జరుగుతుంది.

గౌరవ ఎల్‌ఓపిగారు అడిగినట్లుగా, యునాని విభాగాన్ని ఇంప్రూవ్ చేయాలని కోరడం జరిగింది. ఇంతకుముందు నేను చెప్పింది కేవలం ప్రసూతి ఆసుపత్రులను ఇంప్రూవ్ చేయడానికే రూ.10.00 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ మధ్యనే ఉప ముఖ్యమంత్రి గారు కూడా ఆయన నిధుల నుండి ఆ ఆసుపత్రికి ఫండ్స్ ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. అలాగే ప్రభుత్వ పరంగా కూడా నిధులు కేటాయిస్తున్నాము. అన్ని విభాగాలతోపాటు యునాని విభాగాన్ని కూడా పూర్తి స్థాయిలో బలోపేతం చేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్‌ః ప్రశ్న నెం.1452 సభ్యుల కోరికమేరకు వాయిదా వేయమైనది.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డిః అధ్యక్షా, ఒక్క రోజే ఒక్క మంత్రి గారికే ఇన్ని ప్రశ్నలు వేస్తే బాగుండదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు చెప్పింది వాస్తవమే. తప్పకుండా ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటాము.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

A) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి ః రాష్ట్రంలోని పాఠశాల విద్యా పరంగా 16 సంవత్సరాలకు లోబడి ఉండేటటువంటి విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తామని అంటున్నారు. క్రీడలు నిర్వహించడానికి పాఠశాల విద్యాశాఖలో ఎటువంటి నిధులు గానీ, స్టేడియంలు గానీ లేవు. కానీ స్పోర్ట్స్ అథారిటీ దగ్గర మాత్రం స్టేడియంలతోపాటు వారి దగ్గర నిధులున్నాయి, కోచ్‌లు కూడా ఉన్నారు. కాబట్టి మేము కోరేదేమిటంటే, ఈ పాఠశాలల్లో నిర్వహించే ఆటలపోటీలను స్పోర్ట్స్ అథారిటీ ద్వారా నిర్వహించే విధంగా ఏవైనా చర్యలు తీసుకుంటున్నారా? అటువంటి చర్యలు తీసుకోమని మీ ద్వారా స్పెషల్ మెన్షన్ క్రింద క్రీడా శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు మొన్న కౌన్సిల్‌లో సమాధానం ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత విద్యాశాఖ మంత్రిగారు, మేము కో–ఆర్డినేట్ చేసుకొని అవి మా శాఖ క్రింద తీసుకునే ప్రయత్నం చేస్తాము.

(B) డా. ఆర్. భూపతిరెడ్డిః అధ్యక్షా, నిజామాబాద్ పట్టణంలో దాదాపు ఐదు లక్షల జనాభా ఉంటుంది. ఇవ్వాళ అది కార్పోరేషన్ కూడా అయింది. దాని చుట్టుపక్కల రెండు మున్సిపాలిటీలున్నాయి. ఇంతకు ముందు సభలో ఈ ట్రాఫిక్ సమస్య గురించి మాట్లాడడం జరిగింది. నిజామాబాద్ పట్టణం మధ్య నుండి రాష్ట్రపతి రోడ్డు ఒకటి ఉంటుంది. అక్కడ దాదాపు మెడికల్ కాలేజ్, రైల్వేస్టేషన్, బస్టాండ్, కమర్షియల్ సెంటర్లు, కలెక్టర్ ఆఫీస్, కోర్టు మొదలైన ముఖ్య ప్రదేశాలు ఉంటాయి.

నిజామాబాద్ పట్టణంలో ఉన్నటువంటి మార్కెట్ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతి పెద్ద మార్కెట్. వరంగల్ తరువాత నిజామాబాద్ మార్కెట్ అంత ముఖ్యమైనది. కాబట్టి నిజామాబాద్‌కు కనెక్టింగ్ హైవే నెంబరు 16 జగదేవ్‌పూర్ వరకు ఉన్నది. బోధన్ రూట్, అలాగే మహారాష్ట్ర నాందేడ్ రూట్, బాసర రూట్, మళ్లీ హైవే 44 ఉన్నది. ఇన్ని రూట్లు ఉన్నాయి కాబట్టి ట్రాఫిక్ సమస్య బాగా ఉంటుంది. దీనికి చిన్న బైపాస్ కూడా పూర్తిగా లేదు. అయితే ప్రభుత్వం ప్రకటించింది ఏమంటే, అన్ని కార్పోరేషన్‌లు ఉన్నటువంటి పట్టణాలకు 25 కిలోమీటర్ల నుండి రింగురోడ్డులు వేస్తామని చెప్పడం జరిగింది. తమరి ద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే, నిజామాబాద్ కార్పోరేషన్ చుట్టూ ఇప్పటికే ఒక రింగురోడ్డు ప్రతిపాదన ఉంది. అది ఏ స్టేజీలో ఉన్నది? ఉంటే దానికి ల్యాండ్ అక్విజిషన్ చేసి తొందరగా రోడ్డు పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి ః గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా దానిమీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

(C) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ దాదాపు తొమ్మిది రోజుల నుండి ధర్నాలు చేస్తున్నారు. There are about **3687** lecturers working on contract basis in various Government Junior Colleges while **926** lecturers are working on contract basis in Government Degree Colleges. 2011 సంవత్సరంలో 9వ పిఆర్‌సి ప్రకారంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు నెలకు రూ.18,030/–, అలాగే డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు రూ.31,100/– జీతాలు ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి 10వ పిఆర్‌సి ప్రకారంగా తెలంగాణ ప్రభుత్వం వారికి జీతాలను ప్రకటించి ఇవ్వాలి. ఈరోజు వారికి నెలకి రూ.40,270/– వరకు జీతాలు రావాలి.

వారి ఉద్దేశ్యమేమిటంటే, తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేస్తామని టిఆర్‌యస్ పార్టీ తమ నివేదికలు మ్యానిఫెస్టోలో పెట్టింది. కానీ ఈరోజు ఆ ఇష్యూ కోర్టులో పెండింగ్‌లో ఉందని అంతకుముందు ఉప ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. అప్పటికి వరకు వారికి 10వ పిఆర్‌సీ అమలు చేసి ఆ శాలరీ ప్రకటించి ఇవ్వండి. వారికి నాలుగు నెలల నుండి జీతాలు లేవు. పది నెలలకొకసారి మాత్రమే జీతాలు ఇస్తున్నట్లు తెలిసింది.. వారంతా కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేస్తున్నారు. కాబట్టి వారికి ఇకనుంచి ప్రతి నెలా జీతం ఇచ్చే విధంగా, అలాగే కొత్త పిఆర్‌సిని వాళ్లకు అమలు చేయాలని తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

11.40 ఉ. (D) శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, మా స్వస్థలమైన యాదాద్రి జిల్లాలో ఉన్నటువంటి సంస్థాన్ నారాయణ్‌పురంలో అనేక చారిత్రాత్మక ప్రాకారాలున్నాయి. నేను చాలా సార్లు పురావస్తు శాఖకు సంబంధించిన సెక్రటరీగారిని కలిసి ఆ చారిత్రాత్మక ప్రాకారాలను రక్షించాలని, వాటికి నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.

మా అస్థిత్వాన్ని తెలియజేసేది ఆ చారిత్రాత్మక ప్రాకారమే. అస్థిత్వం తెలిసిన వారికే భవిష్యత్ ఎలా ఉండాలో అర్థం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో ఏక్‌మినార్ మజీద్ ఉంటుంది. అలాంటిది మరలా మా ఊరిలో మాత్రమే ఏక్‌మినార్ మజీద్ ఉంది. అటువంటి చారిత్రాత్మక కట్టడాన్ని రక్షించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(E) శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రాభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలనే లక్ష్యాన్ని గత ప్రభుత్వమూ ఈ ప్రభుత్వమూ గుర్తించాయి. ప్రభుత్వం ప్రకటించిన వివిధ ప్రోత్సాహకాలు అనగా పెట్టుబడి, కరెంట్, పావలా వడ్డీ, వ్యాట్ మొదలగు సబ్సిడీల ఆధారంగా రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. ఇన్ని సబ్సిడీలు ఇచ్చినా కూడా వివిధ కారణాల వలన చిన్న తరహా పరిశ్రమలు మూసివేయబడ్డాయి. నడుస్తున్న పరిశ్రమలు మాత్రం సకాలంలో బ్యాంకులకు చెల్లించవలసిన అసలు మరియు వడ్డీ, కరెంట్ బిల్లులు, ప్రభుత్వానికి చెల్లించవలసిన వ్యాట్ ఇవన్నీ చెల్లించిన తరువాత కూడా ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమదారులకు ఇవ్వవలసిన సబ్సిడీ గత రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదు.

టిఎస్-ఐపాస్ లాంటి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఈ తరుణంలో ఉన్న పరిశ్రమలను మూసి వేయకుండా సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. స్పిన్నింగ్ మిల్లులకు మాత్రమే కొన్ని చోట్ల సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఈ రెండు సంవత్సరాలలో ఉన్నటువంటి సబ్సిడీని విడుదల చేసేటట్లు తద్వారా చిన్న పరిశ్రమలను ప్రోత్సహించేలా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: మీరు తెలిపిన వివరాలను నోట్ చేసుకొని సంబంధిత మంత్రిగారికి ప్రత్యేక ప్రస్తావన ప్రతిని పంపిస్తాము.

## 2. వాయిదా ప్రతిపాదన:

మిస్టర్ ఛైర్మన్: పెద్దనోట్ల రద్దుతో యాసంగి సాగుపై మరియు రైతులపై తీవ్ర ప్రభావం పడటం వల్ల వ్యవసాయ పెట్టుబడికి రూ.50,000ల వరకు వడ్డీ లేని రుణాలను రైతులకు ఇప్పించే వెసులుబాటు కేంద్రం నుండి గాని రాష్ట్రం నుండి గాని కల్పించి వారిని ఆదుకోవాలనే విషయం మీద చర్చించాలని మహమ్మద్ అలీగారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

మిత్రులు మరియు సభ్యులందరికీ ఒక సూచన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని సంబంధిత శాఖ మంత్రి చేనేత బట్టలు ధరించాలని చేనేత బట్టల స్టాల్‌ను డైనింగ్ హాల్‌లో ఏర్పాటు చేయడమైనది. చేనేత కార్మికులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది.

టీ విరామం కోసం సభను 15 నిమిషాలు వాయిదా వేయడమైనది.

(15 నిమిషాల టీ విరామం కొరకు సభను ఉదయం 11.45 నిమిషాలకు వాయిదా వేయడం జరిగింది.)

12.20 మ. (టీ విరామానంతరం తిరిగి సభ 12.38గం. లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

MR. CHAIRMAN: I am to announce to the House that a working lunch has been arranged for the Members today in the Dining Hall of the Jubilee Hall, as such I request you to participate in the lunch. The Press is also invited for the lunch.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం మరియు విద్యార్థులకు ఉపకార వేతనము అనే అంశానికి సంబంధించిన ముఖ్య ఉద్దేశాలను వివరించవలసిందిగా మంత్రివర్యులు శ్రీ టి. పద్మారావుగారిని కోరుతున్నాను.

## III. లఘు చర్చ

## ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు విద్యార్థులకు ఉపకార వేతనముల గురించి

శ్రీ టి. పద్మారావు: అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో ప్రారంభించబడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా యథాతథంగా కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి అమలు జరుపుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద విద్యా సంస్థలకు చెల్లించవలసిన మొత్తం రూ.1,880.97 కోట్లు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందుతున్న విద్యా సంస్థల సంఖ్య 6,843. ఇందులో 1,293 ప్రభుత్వ విద్యాసంస్థలు, 5,550 ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. అంటే మొత్తం విద్యాసంస్థల్లో 18.90 శాతం ప్రభుత్వ విద్యా సంస్థలు ఉంటే, 81.10 శాతం ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతియేట చెల్లించే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల్లో 90.18 శాతం ప్రైవేట్ విద్యాసంస్థలకు, ప్రభుత్వ విద్యా సంస్థలకు కేవలం 9.82 శాతం వెళుతున్నాయి. ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించిన నిధులు విడుదల అవుతూ, చెల్లింపులు జరుగుతున్నవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద చెల్లించిన నిధులు రూ.4,687.72 కోట్లు.

ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు నిర్ణయం తీసుకున్న విషయం మనందరికి తెలుసు. ఈ పెద్ద నోట్ల రద్దు ప్రభావం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఏ మేరకు ఉంటుందో జనవరి నెలలో అవగతమయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికి పేద విద్యార్థుల సంక్షేమం కోసం అమలు జరుగుతున్న ఈ పథకాన్ని ప్రభుత్వం పకడ్బందీగా అమలు జరుపుతుందని సంతోషంగా తెలియజేస్తున్నాను.

**12.40 మ.** మిస్టర్ ఛైర్మన్: ఫీజు రీయింబర్స్‌మెంటు మరియు విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు సంబంధించిన లఘు చర్చలో శ్రీ షబ్బీర్ అలీ గారు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఎన్నడూ లేని విధంగా ఒకే సబ్జెక్టుని రెండు సభలలో ఒకే సమయంలో చర్చకు చేపడుతున్నారు. సంబంధిత మంత్రి, గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడ సమాధానం ఇస్తున్నారు. ఇది పెద్దల సభ, ఇక్కడికి సంబంధిత మంత్రిగారు రావడం లేదు. డిపార్టుమెంటుకి సంబంధించిన పెద్ద అధికారులు కూడా ఇక్కడికి రావడం లేదు. ఇంత పెద్దసభలో మనం చర్చిస్తున్నాం, చర్చ జనంలోకి వెళ్లాలి. ఈ పెద్దల సభలో సభ్యులు ప్రభుత్వానికి ఏమి సూచనలు, సలహాలు ఇస్తున్నారో తెలంగాణ ప్రజలకి తెలియాలి. లోక్‌సభలో, రాజ్య సభలో ఎలా జరుగుతోందో అదే పద్ధతిలో ఇక్కడ కూడా జరగాలి. గతంలో అలాగే జరిగింది. ఇప్పటికే మూడు, నాలుగు సబ్జెక్టులను అక్కడ, ఇక్కడ ఒకే రోజు టేకప్ చేయడం జరిగింది. అయితే ముఖ్యమంత్రి గారు డీమానిటైజేషన్ మీద ఒకరోజు అక్కడ మాట్లాడారు, మరొక రోజు ఇక్కడ మాట్లాడారు. దాని వల్ల ఈ సభ గౌరవం పెరిగింది. ముఖ్యమంత్రిగారు బంగారం మీద మాట్లాడిన విషయాన్ని పబ్లిక్ విన్నారు. It is a good practice. కానీ అలా గాకుండా ఇప్పుడు జగదీష్‌రెడ్డిగారు స్టేటుమెంటు ఇస్తారన్నారు, కానీ చివరికి పద్మారావు గారు స్టేటుమెంటు చదివారు. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు. ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటు, మెస్ ఛార్జీల చెల్లింపు అంశం చాలా ప్రధానమైనది. ఈ స్కీము ఎవరికి అవసరం? పేద విద్యార్థులకు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనారిటీ విద్యార్థులకు సంబంధించిన అంశం ఇది. అలాంటి సబ్జెక్టు మీద సీరియస్‌నెస్ లేకుంటే ఏదో రికార్డుల్లోకి పోతుందిలే అని మాట్లాడి పోవడం తప్ప ఏమీ ఉండదు. తమరు కూడా చాలా సీనియర్, ఈ విషయం మీద గౌరవ ముఖ్యమంత్రి గారితో డిస్కస్ చేసి అక్కడ, ఇక్కడ ఒక సబ్జెక్టు ఒకేసారి చర్చకి రాకుండా చూడాలని కోరుతున్నాం. ఈ విషయంపై ఛైర్ ఏదైనా ఆదేశాలిస్తూ ఎలా నడుచుకోవంటే అలా నడుచుకుంటాం.

మిస్టర్ ఛైర్మన్: ప్రభుత్వంలో, మంత్రి వర్గంలో అందరికీ సమానమైన గౌరవం, బాధ్యత ఉంటుంది. మంత్రుల్లో ఎవరికైనా సరే ఇక్కడ సమాధానం చెప్పే అధికారం, హక్కుంది. మీకు తెలియంది కాదు, అదే విధమైన బాధ్యత పంచుకొని చేస్తున్నారు. అయితే యల్‌ఓపి గారు మరియు ఇతర సభ్యుల ఆవేదన, అభిప్రాయాలను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, గౌరవ శాసన సభ వ్యవహారాల శాఖామంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాలని నేను చీఫ్ విప్ గారికి, ఇక్కడ ఉన్నటువంటి మంత్రులను కోరుతూ, నేను కూడా వ్యక్తిగతంగా తప్పకుండా ప్రభుత్వంతో, మంత్రితో మాట్లాడి ఈ విషయాన్ని సరిజేయడానికి ప్రయత్నం చేస్తాను. అంత వరకు సభలో చర్చలో పాల్గొనవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, your direction is final. మా ఆవేదనను మీ దృష్టికి తీసుకొచ్చాం. మీరు రిజాల్వ్ చేస్తారని ఆశిస్తున్నాం. ఎక్సైజ్ మినిస్టర్ పద్మారావు గారు ఇప్పుడు స్టేటుమెంటు చదివారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం క్రింద రూ.4687.72కోట్లు చెల్లించినట్లుగా చెప్పారు. డీమానిటైజేషన్/

పెద్ద నోట్ల రద్దు వల్ల 2016–17లో చేయలేకపోయామని పరోక్షంగా నోటులో చెప్పారు. సంవత్సరాల వారీగా ఎంత మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు చేశారో స్టేటుమెంటులో చెబుతారని ఆశించాం, కానీ అలా చెప్పలేదు. ఈ స్టేటుమెంటు చదివిన మినిస్టర్ గారు కూడా బిసి వర్గానికి చెందిన వారే. ఈ రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మొత్తం కలిపితే జనాభాలో 85శాతం ఉన్నారు. దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న పేద విద్యార్థులకు సంబంధించిన ముఖ్యమైన సబ్జెక్టు ఇది. తెలంగాణ భవిష్యత్తు ఈ విద్యార్థుల మీద ఆధారపడి ఉంది.

تلنگانہ کی بنیادیں ہیں یہ بچے ہمارے اگر ہمارے یہ بچے اچھا پڑھ کر Doctors, Engineers,Scientists and Architects بنیں گے تو تلنگانہ کا مستقبل بھی آگے بڑھے گا لیکن یہیں پر حکومت کی طرف سے آج تلنگانہ کے ان بچوں کو نظر انداز کرنے کے بجائے کم ہوتے جا رہا ہے۔

ఈ ఫజు రియింబర్స్‌మెంటు స్కీము ఎందుకు వచ్చింది? ఐ.టి. సెక్టారులో బూమ్ వచ్చిన తర్వాత అందులో చాలా వరకు ధనవంతుల పిల్లలు, లేకుంటే అప్పర్ క్లాస్ పిల్లలకు ఎక్కువగా ఉద్యోగాలు రావడం జరిగింది. ఆ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు .. ఐటి కంపెనీల వాళ్లను పిలిపించి – ఏమయ్యా, మీ కంపెనీలలో ఎంత మంది ఎస్సీలున్నారు, ఎస్టీలు ఎంత మంది ఉన్నారని , ఎంత మంది బిసిలున్నారు, ఎంత మంది మైనారిటీలున్నారని అడిగితే, చాలా తక్కువ శాతం మంది ఉన్నారని వాళ్లు చెప్పారు. మాదగ్గర రిజర్వేషన్ లేదు, మా ప్రమాణాలకు తగినట్లుగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు లేరు, మాకు క్యాస్ట్, రెలిజియన్, రీజియన్ ఏమీ లేదు, మెరిట్ ఉన్న వాళ్లను మాత్రమే తీసుకుంటామని చెప్పారు. అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు – ఇలా అయితే అన్యాయం అయిపోతుంది, గవర్నమెంటు మీకు ఇన్ని రాయితీలు ఇచ్చిన తర్వాత కూడా మా ముస్లిం పిల్లలను, దళిత పిల్లలను, వెనుకబడిన పిల్లలను మీ కంపెనీలలోకి తీసుకోకుంటే ఎలా, వాళ్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వపరంగా మేము చేయాలని అడిగారు. చాలా సుదీర్ఘంగా చర్చ జరిగిన తర్వాత 2008లో కాంగ్రెస్ ప్రభుత్వంలో డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఏమని నిర్ణయం తీసుకున్నారంటే – యస్సీ, యస్సీ, బిసి, ఇబిసి, మైనారిటీలకు చెందిన తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షల రూపాయల కంటె తక్కువ ఉంటే అటువంటి వారి పిల్లలందరికీ ప్రొఫెషనల్ కాలేజీలలో ఫీజు రీయింబర్స్ చేస్తామని చెప్పి, టాప్ టెన్‌లో ఉండే చైతన్య భారతి, యం.జె. ముఖపంజా వంటి పెద్ద పెద్ద ఇంజినీరింగ్ కాలేజీలలో ఫీజు ప్రభుత్వమే కట్టి ఆ పిల్లలకు అడ్మిషన్స్ ఇప్పించడం జరిగింది. గతంలో ఈ వర్గాల పిల్లలకు ఈ పెద్ద పెద్ద కాలేజీలలో అడ్మిషన్స్ లేవు. ఐ.టి ఉద్యోగాలలో గానీ ఇతరత్రా గానీ అందరితో సమానంగా ఈ పేద పిల్లలు కూడా రాణించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ స్కీమును బ్రహ్మాండంగా అమలు చేయడం జరిగింది. ఈ స్కీముకి సంబంధించి ఏపార్టీకి సంబంధం లేదు, రాజకీయం లేదు. అర్హులు ఎవరున్నా సాచ్యురేషన్ పాయింట్‌లో రీయింబర్స్‌మెంటు చేశాం, లిమిట్ కూడా లేదు. ఇంత మంది విద్యార్థుల వరకే ఇస్తామని కాకుండా సాచ్యురేషన్ పాయింట్‌లో ఎంతమంది అర్హులుంటే అంతమందికి ఇచ్చాం. మొదటి సంవత్సరమే 16.50లక్షల మంది విద్యార్థులు అప్లికేషన్స్ పెట్టుకున్నారు. అక్కడి నుంచి కార్యక్రమం మొదలైంది. 2008 నుంచి 2011 వరకు కంటిన్యూగా ఈ స్కీము అమలైంది. తెలంగాణాలోని పేద పిల్లలందరికీ కూడా ఈ స్కీముని వర్తింపజేయడం జరిగింది. ఐ.టి. రంగంల్లో ఇతర రంగాలలో కూడా వాళ్లంతా రాణించారు. కానీ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరికీ ఒక ఆశ ఏర్పడింది. బంగారు తెలంగాణ సాధించాలని, మన యూనివర్శిటీలు, మన కాలేజీలలో మన పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్పులు ప్రభుత్వం చెల్లించి అందరినీ డెవలప్ చేస్తుందని కలలు కన్నారు. తెలంగాణ రావడానికి ముఖ్య పాత్ర పోషించిందెవరో మీకు తెలియంది కాదు, ఆ విషయంలో విద్యార్థులే ముందున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ, తెలంగాణాలోని ఇతర యూనివర్శిటీలలోని విద్యార్థులు ముందుండి ఉద్యమాన్ని నడిపించారు. కెసిఆర్ గారు చేయలేదని అనడం లేదు. శ్రీకాంతాచారి లాంటి వ్యక్తులు తెలంగాణ కోసం కాల్చుకొని చనిపోవడాన్ని లైవ్‌లో చూశాం. మా కామారెడ్డిలో విఠల్ అనే కానిస్టేబుల్ తుపాకితో కాల్చుకొని చనిపోయిన సంఘటనను కూడా లైవ్‌లో మనమంతా చూశాం. మీ అధ్యక్షతన ఉద్యోగ సంఘాలు కూడా ఉద్యమంలో పాల్గొన్నాయి. ఆ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఒక ఆశ కలిగింది.

ہمارا تلنگانہ آنے کے بعد ہمارے تلنگانہ میں ہمارے بچوں کو KG to PG تعلیم مفت ہوگی۔ ہمارے بچوں کو اچھی سے اچھی نوکریاں ملیں گی بہت standard ہوگا ہمارا لیول کریہ سب کا خواب تھا لیکن افسوس کے ساتھ یہ بتانا پڑتا ہے کہ یہ سرکار آنے کے بعد ..... یہ ہوں ہی ہمارے ڈپٹی سی ایم (ایجوکیشن) نے جواب دیا کہ ہمارے تلنگانہ کے اندر bifurcation سے پہلے Engineering Colleges 304 تھے Bifurcation کے بعد gradually ایک سال 67 کم ہوگئے اگلے سال 41 کم ہوگئے پھر 21 کم ہوگئے اس طرح سے 120 Engineering Colleges بند ہوگئے۔ تلنگانہ کے united Andhra Pradesh میں 1,95,000 students in Engineering, M.Pharmacy and B.Pharmacy, MCA, اور MBA ---

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం క్రింద ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంసిఏ, యంబిఏ కోర్సులకు

సంబంధించి మొత్తం 1.95లక్షల మంది ఉంటే, 2015-16కి వచ్చే సరికి ఆ సంఖ్య 55వేలకు పడిపోయింది. నేను అడుగుతున్నాను, ఏ కారణాల వల్ల అలా జరిగింది? కొన్ని కాలేజీలు ప్రమాణాలు పాటించడం లేదని అంటున్నారు, వాటిని మూసేయండి. లేకపోతే సరిజేసుకోవడానికి వారికి సమయం ఇవ్వండి. ఈరోజు మనం ఒక క్వశ్చన్‌లో చూశాం. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇన్‌స్పెక్షన్ కోసం వచ్చినపుడు, కొన్ని మెడికల్ కాలేజీలలో ల్యాప్సెస్‌ను ఐడెంటిఫై చేసి వాటిని ఇన్ని మాసాలలో రెక్టిఫై చేసుకోండి, మళ్లీ మేము సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్ చేస్తాం, అప్పటికి అన్ని విధాలా రెడీగా ఉండుమని చెబుతారు. సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్‌కి వచ్చినపుడు గతంలో ఉన్న ల్యాప్సెస్‌ని రెక్టిఫై చేసుకొని ఉంటే పర్మిషన్ కంటిన్యూ చేస్తారు. గత సంవత్సరం అపోలో, మల్లారెడ్డి, విఆర్‌కె మెడికల్ కాలేజీలకు సంబంధించి కొన్ని సీట్లను రద్దు చేశారు. ఐడెంటిఫై చేసిన ల్యాప్సెస్‌ని రెక్టిఫై చేసుకొంటే ఈసంవత్సరం మళ్లీ పర్మిషన్ ఇచ్చారు. కానీ మీరు ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించి ఏమి చేశారు? పోలీసులను పెట్టి, విజిలెన్స్ వాళ్లను పెట్టి మూసేయించారు. దాని జోలికి నేను పోను. కానీ ఈరోజు కాలేజీల సంఖ్య తగ్గిపోయింది. ఆ కాలేజీలు లేకపోతే మిగతా కాలేజీల్లో ఈ పిల్లలను చేర్చాలి కదా! 1.95లక్షల నుంచి 55వేలకు ఈ సంఖ్య పడిపోయింది. 60 శాతం విద్యార్థులు తగ్గిపోయారు. ఇది ఇంజనీరింగ్ కాలేజీలలో ఫీజు రీయింబర్స్‌మెంటు పొందుతున్న విద్యార్థుల విషయం.

అలాగే, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ.లలో కూడా ఇలాగే ఉంది. అసలు ఈ స్కీం తీసుకురావడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే – నేను ఒక ప్రశ్న అడిగాను. సచార్ కమిటీ నివేదిక ప్రకారంగా మైనారిటీ విద్యార్థులు ఎందుకు 10వ తరగతి వరకు వచ్చేసరికి 80 శాతం మంది డ్రాపవుట్ అవుతున్నారు? దానిని కనుక అధ్యయనం చేస్తే, ఫలితాలు ఏమి వచ్చాయంటే, కేవలం ఫీజు లేనందువల్ల, వారికి సౌకర్యాలు లేనందువల్ల వారి తల్లిదండ్రులు దినసరి భత్యం క్రింద అనార్గనైజ్డ్ సెక్టార్లలో పని చేయడం వలన ఆ అభ్యర్థులు ఫీజులు కట్టలేక పోవడం వలన ఆ విద్యార్థులు 7వ తరగతి నుంచే ఎక్కువగా 60, 70 శాతం చొప్పున 10వ తరగతికి వచ్చేసరికి 80 శాతం వరకు డ్రాపవుట్ అవుతున్నారు.

پانچویں کلاس میں 50%، ساتویں تک 60%، دسویں جماعت تک 80% dropouts. اسی کو دھیان میں رکھ کر جب یہ Fees Reimbursement آئی، تو automatic dropouts اسّی فیصد جا کر بیس فیصد ہو گئے۔ ہمارے 80% بچے Higher Education میں آنا شروع ہو گئے۔ Upper primary میں، Primary میں، جونیر کالجس میں اور ڈگری کالجس میں ہماری strength بہت بڑھ گئی۔

దానిని గమనించి, మళ్ళా దాని విషయంలో ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా ఈవిషయంలో ప్రతి ఒక్కరి మీద బాధ్యత ఉంది. ఎందుకంటే, గత రెండు సంవత్సరాల నుంచి పాఠశాల విద్యార్థుల డ్రాపవుట్సు సంఖ్య ఎందుకు పడిపోయింది? మెడికల్ కళాశాలల్లో, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ.లలో, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు ఎందుకు తగ్గిపోతున్నారు అనే వాటికి సంబంధించి ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంది.

అధ్యక్షా, మేము అధ్యయనం చేసిన ప్రకారం పిల్లలు వచ్చి ఏం చెబుతున్నారంటే, వాళ్ళకి కరక్టుగా పరీక్షా సమయం ముందు మేనేజ్‌మెంట్ వారు వారికి నోటీసులు ఇస్తున్నారు. మీ ట్యూషన్ ఫీజులు, మెస్ ఛార్జెస్, మీ స్కాలర్ షిప్పులు రాలేదు. వీటన్నింటి మొత్తం డబ్బు ఇంత ఉంది. మీ ఎగ్జామినేషన్ సమయంలో

آپ کو جب ہی بیٹھنے دیں گے جب تم اپنے dues clear کریں گے۔ اب ماں باپ کے پاس بچے آرہے ہیں۔ حال ہی میں ۱۳۱۴ منڈل میں ایک گاؤں میں ایک بچی نے جا کر کہا کہ میں امتحان میں ہوں مجھے پچھلے سال بیٹھنے نہیں دے رہے ہیں۔ وہ کہہ رہے ہیں کہ جب تک تم اپنے dues clear نہیں کریں گے ہم تم کو امتحان میں نہیں بٹھائیں گے۔ وہ بچی جا کر اپنے ماں باپ کو بولی کہ میرے لئے فیس کے پیسے بھرو، tuition کے پیسے بھرو، یا بھرو۔ اس کے ماں باپ نہیں بھر سکے۔ وہ بچی خودکشی کرلی۔

అటువంటి చాలా వంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తల్లిదండ్రులేమో ఆ ఫీజులు కట్టే పొజిషన్‌లో లేరు. బకాయిలను రీ–యింబర్స్‌మెంట్ చేసే పరిస్థితులు కూడా లేవు. దానివల్ల ఆ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నేను అనేది ఏమిటంటే, అసలు ఇటువంటి పరిస్థితి ఎందుకు వస్తున్నది? దయచేసి మా ఛైర్మన్ గారి ఆధ్వర్యంలో మా ప్రభుత్వానికి నేను అప్పీల్ చేసేది ఏమిటంటే, మీరు ఏమైనా చేసి ఈ పిల్లలను కాపాడండి. ఈ పిల్లల వల్లనే మనకు తెలంగాణ వచ్చింది. 1969వ సంవత్సరంలో కూడా కామారెడ్డి కాలేజీలో ఫైరింగ్ జరిగితే, ఒక విద్యార్థి చనిపోయిన సంగతి ఛైర్మన్ గారికి తెలుసు. 1969వ సంవత్సరంలోనే అప్పుడే విద్యార్థులు ఉద్యమం కూడా చేశారు. కాబట్టి, మనకు ఈ తెలంగాణ రాష్ట్రం రావడంలో ముఖ్య కారకులైన ఆ ముఖ్య పాత్ర పోషించే వారు మన తెలంగాణ విద్యార్థులు. కానీ, ఈ నాడు ఆ విద్యార్థుల సంఖ్య క్రమేణా తగ్గుతోంది.

Important role play کرنے والے ہمارے تلنگانہ کے بچے، آج ان بچوں کی تعداد کم ہو رہی ہے۔ تو آج 4,400 crores ان کے باقی ہیں۔

ఈ రోజున మీరు బాకీ ఉన్నారు. The Hon'ble Chief Minister, Sri K. Chandrasekhar Rao garu has announced in the Assembly on 29.03.2016. I will

read out the portion – "The dues of tuition fee for the years 2014-15 & 2015-16 are Rs.3068 Crores and the total will be paid by 30.04.2016"

గౌరవ ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో స్వయంగా ఆయనే స్టేట్‌మెంట్ ఇచ్చారు మార్చి 29, 2016 నాడు. ఏప్రిల్ 30 వరకు నేను రూ.3,000 కోట్ల రూపాయల ఈ విద్యార్థుల ట్యూషన్ ఫీజు రీ-యింబర్సు మెంట్, మెస్ ఛార్జీలను పూర్తిగా ఇస్తానని అన్నారు. ఇవ్వలేదు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా అసెంబ్లీలో హామీ ఇచ్చిన తరువాతనే ఆ హామీ పూర్తికాకుంటే ఇక ప్రజలకు ఏం సమాధానం ఇస్తారు? ఈ వ్యవస్థ మీద, పార్లమెంట్ సిస్టం మీదా, ఈ డెమొక్రటిక్ సిస్టం మీద, ఈ అసెంబ్లీ సిస్టం మీద ప్రజలకు నమ్మకం పోతుంది. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌కే విలువ లేనప్పుడు, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటే అమలు కానప్పుడు ఈ ప్రజలలో ఈ వ్యవస్థల మీద నమ్మకం పోతుంది.

اس جمہوریت کو کیسے بچایا جا سکتا ہے۔ یہ democracy کا system، parliamentary کو بچانا ہے۔ اسی لئے statement دینے سے پہلے کافی غور و فکر کرکے دیا جاتا ہے کیونکہ سی ایم صاحب کا word ہے G.O. کی طرح سی ایم صاحب not only Assembly, اگر باہر بھی کوئی اعلان کریں تو as a rule, as an Ordinance, as a G.O. جانا چاہئے۔ سی ایم صاحب کا کہا ہوا ایک ایک لفظ پرانے زمانہ میں بھی بولتے تھے کہ سی ایم صاحب کا ایک لفظ ایک قانون ہے لیکن آج ہم وہ کہیں نظر نہیں آ رہا ہے۔

అది మాకుకనిపించడం లేదు. కాబట్టి, ముఖ్యమంత్రిగారు ఆయన ఇచ్చిన అనౌన్స్‌మెంట్‌లో పూర్తిగా ఫెయిల్ అయిపోయి, కేవలం రూ.3,608 కోట్లలో రూ.1100 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు.

آ کر وہ جہاڑ میں کھجور اٹک گیا بول کر جیسی ایک مثال ہے، پھر آ کر آپ کا Treasury Department stop کر کے۔۔۔

ఒకసారి రూ.258కోట్లు, మరొకసారి రూ.300కోట్లు, మొత్తం కేవలం రూ.558కోట్లు మాత్రమే విడుదల అయ్యాయి. The Finance Department released Rs.1100 cores. But Treasury released only Rs.540 crores. అధ్యక్షా, ఈ సెక్షన్ల మీద ఇంత చిన్న చూపు చూడకండి. కావాలంటే వేరే కొన్నిడిపార్టుమెంట్ల నుంచి కట్ చేసి అయినా చేయండి.

ہمارے بچے کیا سوچے کہ ہم ہمارے سنہرے تلنگانہ میں قلم پکڑیں گے، ہمارے ہاتھ میں laptop ہوگا، ہمارے پاس internet اور telephone ہوگا، پوری دنیا میں ہمارے تلنگانہ کے بچے ہر فیلڈ میں آگے آئیں گے۔ یہ بچوں کا سنہرا خواب تھا۔ لیکن آج کیا ہوگیا صاحب، ایک سال سے بچے قلم پکڑ کر اسکول اور کالج میں بیٹھنے کے بجائے placards لے کر سڑکوں پر گھوم رہے ہیں۔

గౌరవ ముఖ్యమంత్రిగారు మా ఫీజులు ఇవ్వండి, మా మెస్ ఛార్జీలు చెల్లించండి, మా స్కాలర్ షిప్పులు చెల్లించండి అని ఈ రోజున ఆ విద్యార్థులు రోడ్డుమీద కూర్చుంటున్నారు.

کیا یہی وہ تلنگانہ تھا؟ کیا بچوں کا خواب یہی تھا؟ میں آپ کے ذریعہ حکومت سے گزارش کر رہا ہوں کہ آپ ان بچوں کو قلم دیجئے نہ کہ placard، ان کو قلم دیجئے۔

ముఖ్యమంత్రిగారూ, మా ఫీజులు చెల్లించండి, మా మెస్ ఛార్జీలు చెల్లించండి, మా స్కాలర్‌షిప్పులు చెల్లించండని నినాదాలు చేస్తూ విద్యార్థులు రోడ్ల మీద కూర్చుంటున్నారు.

آج 16 لاکھ بچوں کے مستقبل کا سوال ہے۔

విద్యార్థులకు సంబంధించిన ఫీజలు వెంటనే చెల్లించి, కాలేజీలకు వెళ్లి చదువుకోమని చెప్పండి. వాళ్లకు కావలసిన ల్యాప్‌టాప్‌లు ఇవ్వండి, వాళ్ల ఇళ్ల దగ్గర వైఫై సదుపాయ కల్పించండి. ఇలాంటి సదుపాయలన్నీ కూడా మీరు వెంటనే విద్యార్థులకు కల్పించండి. 16లక్షల మంది పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన విషయం ఇది. ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. పాత బకాయిలు అలాగే ఉన్నాయి. కాలేజీ యాజమాన్యాలు మాత్రం పిల్లలకు నోటీసులు ఇస్తున్నాయి. 2008లో ఫీజు రీయింబర్స్‌మెంటు సదుపాయం పొందే విద్యార్థుల సంఖ్య 16లక్షలుంటే, డిసెంబరు 31, 2016 నాటికి ఆ సంఖ్య పడిపోయి 14లక్షలకు వచ్చింది. 2008లో ఈ స్కీము మొదలైనప్పుడు విద్యార్థుల సంఖ్య 16లక్షలుంటే, అది క్రమేపీ పెరగడానికి బదులు తగ్గిపోతోంది, కాలేజీల సంఖ్య కూడా తగ్గిపోయింది.

1.00 మ. కాబట్టి మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ముఖ్యంగా రెండు కారణాలున్నాయి. సర్వర్ పని చేయడం లేదని లక్ష మంది విద్యార్థులు, చాలా కళాశాలలు రిజిస్ట్రేషన్ చేసుకోపోవడం వల్ల మరో లక్షమంది విద్యార్థులు మొత్తంగా రెండు లక్షల మంది విద్యార్థులు నష్టపోయారు. కాబట్టి మరొక 10, 15 రోజులు పెంచి ఇంకొక అవకాశం ఇస్తే, ఆ రెండు లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్ అయ్యే అవకాశం ఉంది.

కళాశాలలు మూసివేయడం వల్ల కళాశాలల యాజమాన్యమే కాదు అటెండర్స్, రికార్డు అసిస్టెంట్స్, లెక్చరర్స్ అందరూ కలిపితే దాదాపు 2.30లక్షలమంది నష్టపోతున్నారు. యాజమాన్యం భవనాల నిర్మాణానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అతను నష్టపోతున్నాడు.

అతనిమీద ఆధారపడినటువంటి అటెండర్ నుండి సీనియర్ లెక్చరర్స్ వరకు కూడా నష్టపోతున్నారు.

میں آج بھی چیرمین کے ذریعہ حکومت سے گزارش کررہاہوں کہ آپ بچوں کو قلم دو، ان کو laptop دو، ان کو internet دو، ان کو free education دو، ان کو سڑکوں پر مت بٹھاؤ۔ آج بچے سڑکوں پر گھوم رہے ہیں، گاؤں گاؤں میں سڑکوں پر placards لے کر پھر رہے ہیں۔

మా ఫీజులు చెల్లించండీ, అయ్యా ముఖ్యమంత్రి గారు మా ఫీజులు కట్టండి. మేము చదువుకునేందుకు అవకాశం ఇవ్వండని విద్యార్థులు చెబుతున్నారు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కాన్సెప్ట్ తప్పు అని ఎక్కడా చెప్పలేదు. గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కాన్సెప్టే తప్పు అని చెబుతున్నట్లుగా మాట్లాడుతున్నారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చినప్పటికీ మంచి కార్యక్రమమనే చెబుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిమీద ఒక హైలెవల్ కమిటీ వేశారు.

నూటికి 85శాతం ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల పిల్లల్ని బాగా చదివించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఆ వెనుకబడిన తరగతుల పిల్లల్ని బాగా చదివించాలనే ఉద్దేశ్యంతో కేజీ నుండి పీజీ అనే కార్యక్రమాన్ని తీసుకున్నది. అలాగే ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నాము.

అలాగే విద్యా సంస్థల్లో తరగతి గదులు కానివ్వండీ, ల్యాబరేటరీస్ కానివ్వండీ, లైబ్రరీలు కానివ్వండి, ఫ్యాకల్టీ కానివ్వండీ ఇవన్నీ ప్రాపర్‌గా లేవు. అంతర్గతంగా వారికి కూడా నిరుద్యోగ సమస్య వచ్చిందనేది తెలుస్తోంది. అంటే ప్రతిపక్ష నాయకులు దీనిని ఎంటర్‌టైన్ చేయమంటున్నారా? ఈరోజు ఉన్నటువంటి వ్యవస్థలో విద్యార్థులకు మంచి విద్యను అందించాలనేదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. అంతేగానీ ఆగమేఘాల మీద వెళ్లి విద్యా సంస్థలను మూసివేయాలనే ఉద్దేశం ఎక్కడా లేదు.

ప్రభుత్వం విద్యమీద ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పుడు విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతోనే ఆ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. గౌరవ ఎల్‌ఓపి గారు కేవలం రూ.1100కోట్లు మాత్రమే విడుదల చేశారని అంటున్నారు. గతంలో సమైఖ్యాంధ్రప్రదేశ్ విడిపోతూ ఎప్పుడైతే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిందో అప్పుడు మనకున్న బకాయిలు రూ.1880కోట్లు. అంటే, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు రెండు సంవత్సరాల క్రితం నుండి చెల్లించనటువంటి బకాయిలు అవి. ఏదేమైనా ఆ బకాయిలు వచ్చే ప్రభుత్వాలు చెల్లించాలి కాబట్టి, మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు సుమారుగా రూ.4,600కోట్ల బకాయిలను చెల్లించడం జరిగింది.

కానీ, ఎల్‌ఓపి గారు అన్నట్లు పరీక్షలు వస్తున్న సమయంలో విద్యార్థులు ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు వ్రాయడానికి అవకాశం కల్పిస్తున్నారనేది అవాస్తం. అలా జరుగుతున్నటువంటి దాఖలాలు ఎక్కడా లేవు. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయం కొంత పొలిటికల్ డ్రామా క్రింద నడుస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయడం లేదన్నట్లుగా నడుస్తోంది. కానీ, నిజంగా కూడా విద్యార్థులకి ఎక్కడా ఇబ్బందులు రావడం లేదు.

ప్రభుత్వం నుండి కళాశాలలకు పంపించే నిధులు కొంత వెనకా, ముందు అవుతుంది తప్ప, ప్రభుత్వం ఖచ్చితంగా పంపిస్తుంది వారికి. అంతేగానీ, విద్యార్థులను బయటకు పంపిస్తున్నారనేది ఎక్కడా లేదు. ఇప్పటి వరకు కూడా కళాశాలల్లో అడ్మిషన్స్ 50శాతం ఖాళీలున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపేస్తున్నారు, అడ్మిషన్స్ ఎక్కడా ఇస్తలేరు అనేటువంటిది ఎక్కడా లేదు.

సంఖ్యా పరంగా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసింది చూసుకుంటే, 2014-15లో రూ.2,312కోట్లు, 2015-16లో రూ.2,166కోట్లు, 2016-17లో ఇప్పటి వరకు రూ.1990కోట్లు. కానీ గౌరవ ప్రతిపక్షనాయకులకు మరియు రాష్ట్రంలోని విద్యార్థులకు నేను చెప్పేది ఏమంటే, విద్యార్థులందరు ధైర్యంగా ఉండాలి ఈ ప్రభుత్వం మీవెంబడి ఉన్నది.

అలాగే వెనుకబడిన తరగతులకి చెందిన మైనారిటీ, బిసి కులాలకు చెందిన విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్స్ ఇవ్వడం జరిగింది. అలాగే మన రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో చదువుకునే విద్యార్థులకి బాబా జ్యోతీరావ్ పూలే పేరుమీద ఉపకారవేతనాలు ఇవ్వడం జరుగుతోంది. ప్రతి సంవత్సరం దాదాపు 300మంది విద్యార్థులని ఒక్కొక్కరికీ దాదాపు ఇరవై లక్షల రూపాయలు భరించి వారు ఇతర దేశాల్లో చదువుకోడానికి అవకాశం కల్పిస్తుంది ఈ ప్రభుత్వం.

(అంతరాయం)

ఈ కార్యక్రమం మంచి ఉద్దేశంతో మొదలు పెట్టిందని గౌరవ ఎల్‌ఓపి గారు కొన్ని సూచనలు చేశారు. దానికి నేను తప్పు పట్టడం లేదు. తాను మాట్లాడింది తప్పని నేను చెప్పడం లేదు. ఇప్పటికే

దాదాపు రూ.4,687కోట్లు విడుదల చేయడం జరిగింది. తప్పకుండా మన పిల్లలు బాగా చదువుకోవాలనేదే ప్రభుత్వం యొక్క లక్ష్యం. అందుకే సిమిలర్‌గా కొన్ని కార్యక్రమాలు తీసుకుంటున్నాము. దాంట్లో భాగంగా ఈ సంవత్సరం నుండి బాబా జ్యోతిరావ్ పూలే గారి పేరుమీద దాదాపు రూ.20లక్షలు అందజేస్తున్న ఓవర్‌సీస్ కార్యక్రమాన్ని వెనుకబడిన తరగతులకు కూడా అందిస్తున్నాము. వాటి విషయంలో వచ్చిన దాదాపు 110 దరఖాస్తులకు నిధులు చెల్లించడం జరిగింది. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, విద్యపైనా అందరికంటే ఎక్కువ ఆలోచిస్తుంది ఈ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థినిని బాగా చదివించాలనే ఉద్దేశం ఉంది. అలాగే సన్న బియ్యం కార్యక్రమాన్ని పాఠశాలల స్థాయి నుండి కళాశాలలకు విస్తరించడం జరిగింది. విద్యార్థులకి మంచి భోజనం పెడితే మంచిగా చదువుకుంటారనే ఉద్దేశంతో చేస్తున్నాము.

బకాయిలు తొందరగా చెల్లిస్తే విద్యార్థులు ధైర్యంగా ఉంటారనేది చెబుతున్నారు ఎల్‌ఓపి గారు. దానిని నేను ఎక్కడా కూడా వ్యతిరేకించడం లేదు. ఏదేమైనా విద్యావ్యవస్థని బాగా చూడాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ఈ సభద్వారా బయట ఉండేటువంటి విద్యార్థులకు కూడా తెలియజేసేదేమంటే, మీరు ధైర్యంగా ఉండండి. మీ విద్య కోసం ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు వెచ్చించడమే కాదు, భవిష్యత్తులో కూడా మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. అంతేగానీ, రాజకీయాల కోసం రాజకీయం చేద్దామని బయట డ్రామాలు చేస్తే కాదు. తప్పకుండా విద్యార్థుల చదువు విషయంలో ప్రభుత్వం భరోసా ఇస్తుందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ప్రాక్టీస్ ఏమంటే మధ్యలో మంత్రులకి లేసే అవకాశం ఉంది. మాకు కూడా ఎల్‌ఓపిగా మేము అడుగుతాము, దానికి వారు జవాబు ఇస్తారు. కానీ, గౌరవ మంత్రివర్యులు సుధీర్ఘంగా రిప్లై ఇచ్చినట్లే ఇచ్చారు. అయితే స్టేట్‌మెంట్ అందజేసినప్పుడు గౌరవ మంత్రివర్యులు చెప్పిన విషయాలు అందులో పొందుపరిస్తే బాగుండేది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ అంతా కూడా ప్రైవేటు విద్యా సంస్థలకే వెళుతున్నాయి. కాబట్టి, ఈ కార్యక్రమాన్ని ఆపేస్తున్నట్లుగా చెబుతున్న లెవల్‌లో ఈ నోట్ ఉంది. కానీ జవాబు మాత్రం ఎట్లా ఇస్తున్నారంటే, ఇక్కడ కాకుండా బయట ఉండే విద్యార్థులకు కూడా హామీ ఇస్తున్నానని అన్నారు. దానికి చాలా ధన్యవాదాలు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, హామీ అనడంలేదు. బాబా జ్యోతిరావ్ పూలే పేరు మీద ఓవర్‌సీస్ కార్యక్రమం చేబడుతున్నామని చెబుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు ఇవన్నీ కార్యక్రమాలు చేస్తున్నామని చెబుతున్నాను. కొంత ఎరియర్స్ ఉన్నవనాట వాస్తవం. డీమానిటైజేషన్ వల్ల కొంత ఇబ్బంది వచ్చింది. ఇప్పటికే బకాయిలన్నీ చెల్లిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేసినా డీమానిటైజేషన్ వల్ల కొంత ఇబ్బంది వచ్చింది. ఈమధ్య విద్యా సంస్థలతో ప్రభుత్వం మాట్లాడుతుంది. అంతేగానీ, విద్యార్థులను బయటకు పంపిస్తున్నామని గానీ వారి బకాయిలు చెల్లించడం లేదని గానీ ఏమీ లేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, పాస్ అవుట్ అయిన విద్యార్థులు వేల సంఖ్యలో ఉన్నారు. గౌరవ మంత్రివర్యులు ప్రక్కనున్నటువంటి ఏ ఇంజనీరింగ్ కళాశాలలకి వెళ్లినా కూడా చూడవచ్చు. పాస్ అవుట్ అయిన విద్యార్థులు పాత బకాయిలు చెల్లించే వరకు సర్టిఫికెట్లు ఇవ్వమని, బకాయిలు చెల్లించి మీ సర్టిఫికెట్లు తీసుకువెళ్లండని లేదంటే ప్రభుత్వం నుండి రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత మీకు ఫోన్ చేసి మీ సర్టిఫికెట్లు తీసుకువెళ్లండని అధికారికంగా విద్యా సంస్థలు వారి నోటీస్ బోర్డులో పెట్టారు. ఆ పాస్ అవుట్ అయిన విద్యార్థులు ఏదైనా పి.జి. కోర్సు చేయాలన్నా గానీ, ఇతర దేశాలకు వెళ్లాలన్నా గానీ ఆ original certificates అవసరం ఉంటుంది.

ఇంక ఇతర రాష్ట్రాలకు పోవాలంటే ఒరిజినల్ సర్టిఫికేట్ ఇవ్వడంలేదు. గతంలో మౌఖికంగా చెప్పేవారు. అయితే పాస్ అవుట్ అయిన విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకు వెళ్లండని నోటీసు ద్వారా విద్యార్థులకు చెప్తున్నారు. లేకుంటే ప్రభుత్వం ద్వారా ఫీజు వచ్చిన తరువాత మాకు రీయింబర్స్‌మెంట్ అయిన తరువాత మీ సర్టిఫికేట్ మీకు ఇస్తామని అంటున్నాయి విద్యా సంస్థలు.

(అంతరాయం)

అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. బీదపిల్లల గురించి మాట్లాడుతున్నప్పుడు మీరందరూ ఎందుకు లేస్తున్నారు. వాళ్ళమీద ప్రేమలేదా మీకు.

మిస్టర్ ఛైర్మన్: మీరు మాట్లాడేటప్పుడు చెప్పండి. మీరు ఉండండి. మీరు మాట్లాడేటప్పుడు చెప్పండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మేనేజ్‌మెంట్‌తో చర్చించడం జరిగింది. ఆయన చెప్పకపోతే ఆ పదం చెప్పకపోతుండే వాడిని రికార్డులోకి పోయింది. ప్రతి రెండు నెలలకు ఒకసారి మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి మేనేజ్‌మెంట్‌కు ఫీజు చెల్లిస్తామని నిర్ణయం తీసుకున్నారని నేను మంత్రిగారికి తెలుపుతున్నాను. అలాగే బాబా

జ్యోతిరావు పూలే విషయం చూసుకుంటే ఆ స్కీము ఇప్పటివరకు ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు. దానికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పినారు. కానీ, ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు. చేస్తామంటున్నారు చేయండి. మేము దానికి కాదనడంలేదు.

غریب بچوں کے بارے میں ان کی زندگیوں کے بارے میں بات کر رہے ہیں تو کیوں disturb کر رہے ہیں آپ لوگ؟ کانگریس نے یہی کام کیا غریبوں کے لئے۔

ఎస్.సి, ఎస్‌టిల లాగానే మైనారిటీ, బి.సి విద్యార్థులను కూడా విదేశాలకు పంపించే హక్కుంది. వాళ్ళు కూడా పోవాలి.

بڑے بڑے Universities میں وہ لوگ بھی پڑھنا۔

కాబట్టి మీరు ఒక హామీ ఇచ్చారు. బయట ఉన్న విద్యార్థులకు కూడా ఈ హౌజ్ నుంచి చెప్తున్నాను అని అన్నారు. మార్చి 29, 2016లో శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి స్టేట్‌మెంట్‌లో ఏమన్నారంటే, ఆ ఆర్థిక సంవత్సరం మార్చి 31కి పూర్తవుతుంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 30వ తారీఖు లోపల పూర్తిగా రూ.3068కోట్ల బకాయిలు చెల్లిస్తానని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలకే ఇప్పటివరకూ దిక్కులేదు, గౌరవ మంత్రివర్యులు ఇక్కడ నుండి ఆదేశాలిస్తే ఎవరు నమ్ముతారు. కాబట్టి ముఖ్యమంత్రిగారిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు కూడా మేము మీద్వారా ఇవ్వబోతున్నాము. ముఖ్యమంత్రిగారే ఈ పదహారు లక్షల విద్యార్థులకు, వాళ్ళ తల్లిదండ్రులకు తప్పుడు మెస్సేజ్, హామీ ఇచ్చి డబ్బులు చెల్లించనందుకు మేము...

డా. పల్లా రాజేశ్వరరెడ్డి: అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద లఘు చర్చలో మాట్లాడే అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రిగారు ప్రభుత్వం ఇప్పటివరకూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఎంత పేమెంట్ చేశారనేది ప్రకటించారు. ఆ తరువాత ప్రతిపక్షనాయకులు కూడా మాట్లాడారు. ముఖ్యంగా 2008 సంవత్సరంలో ఈ స్కీము పెట్టినప్పుడు శ్రీ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఏ ఉద్దేశంతో పెట్టారనేది అందరికీ తెలుసు. అయినా అది విద్యార్థులకు ఉపయోగపడింది కాబట్టి అందరూ కూడా దానిని ఆహ్వానించారు.

ఇప్పుడే ప్రతిపక్ష నాయకులుగారు చెప్తూ ఆరోజు భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఈ స్కీము పెట్టినట్లు చెప్పారు. కొంతవరకూ వారిది కరెక్టు. కొంతవరకూ సత్యదూరం. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి ఆల్‌రెడీ కేంద్ర ప్రభుత్వం స్కీము అనేది ఈనాటిది కాదు దశాబ్దాల నుండి ఉంది. విద్యార్థులందరూ కూడా ఎక్కడ చదివినా ఎస్.సి, ఎస్.టిలకు ఉన్నది. బి.సిలకు, ఈ.బి.సిలకు దానిని extend చేస్తూ చేసిన స్కీము ఫీజు రీయింబర్స్‌మెంట్. అయితే పెట్టేటప్పుడు కూడా హడావిడిగా ఎన్నికల వేళలో పెట్టింది కాబట్టి దానికి సరైన నియమాలు ఆనాడు తీసుకురాలేదు. సబ్సిక్వెంట్‌గా 2010 సంవత్సరంలో జీ.ఓ రూపంలో మళ్ళీ దానిని తీసుకురావడం జరిగింది. 2009-10 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఆ పేమెంట్ చేయడంలో కూడా అనేక ఇబ్బందులు వచ్చి విద్యా సంవత్సరం జూన్ మాసంలో మొదలైతే, ప్రొఫెషనల్ కోర్సులన్నీ ఆగస్టు, సెప్టెంబర్‌లో అవుతుంది. ఇంకొన్ని కోర్సులు అక్టోబర్, నవంబర్ వరకూ కూడా అవుతుంది. అయిదారు నెలల క్రమంలో జరుగుతున్నాయి కాబట్టి వీళ్ళందరూ అప్లై చేసుకోవడానికి కావాల్సిన సర్టిఫికేట్స్ కానీ, ప్రొసీజర్ కానీ ఇవన్నీ పూర్తి కావడానికి ఆల్‌మోస్ట్ డిసెంబర్ నుంచి మార్చి వరకూ వాళ్ళ అప్లికేషన్స్ పెట్టడం జరుగుతుంది. ఇదీ ప్రొసీజర్.

2008లో ప్రవేశపెట్టిన ఈ పథకంలో 2009లోనే ఈయొక్క డబ్బులు ఇవ్వలేని పరిస్థితి. 2009 యొక్క బకాయిలన్నీ 2010లో ఉంటే కాలేజీలకు ఒక్క పైసా కూడా ఆరోజు రాని పక్షంలో ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కోర్సుల సెక్రటరీగా ఉండి నేను సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళాను. చివరికి ఆరోజు పెట్ ప్రోగ్రామ్‌గా ఎన్నికలలో ఓట్లు దండుకున్న కాంగ్రెస్‌పార్టీనే, తప్పిదం చేశాము దానిని సరిగ్గా చేయలేదని చెప్పి అనుకొని సుప్రీమ్‌కోర్టు ఇన్‌వాల్వ్‌మెంట్ అయిన తరువాతనే ఆరోజున ప్రతి మూడు నెలలకు ఇవ్వాలని చెప్పి ఆరోజు సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ ఇస్తే ఆ సంవత్సరం మాత్రమే ఉన్నదని చెప్పి 2010 సంవత్సరంలో మాత్రమే దానిని గౌరవించి ఆ తరువాత 2010 తరువాత దానిని గౌరవించలేదు.

2010-11 నుండి మొన్న తెలంగాణ వచ్చేంతవరకూ కూడా ఏ సంవత్సరమైనా చూడండి 2004 నుంచి 2005 వరకూ ఈ సంవత్సరం డబ్బులు తరువాతి సంవత్సరమే చెల్లించారు తప్ప, ఏ సంవత్సరం డబ్బులు అదే సంవత్సరం చెల్లించింది ఒక్కటైనా ఉందా అనేది మీరు దయచేసి తెలుసుకుని చెప్పండి. ఎందుకంటే నేను ఇవాళ కళాశాలలు నడుపుతున్నాను. నా దగ్గర 17,500 మంది విద్యార్థులు, 1500 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంటెక్, జూనియర్, డిగ్రీ, బి.ఇడి, డి.ఇడి ఇలా అనేక కోర్సులున్నాయి. అందరి విద్యార్థులయొక్క అడ్మిషన్, ప్రొసీజర్ వంటివన్నీ కూడా తెలుసు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా కూడా ఉన్నాను. కాబట్టి విద్యార్థుల సమస్యలు, యాజమాన్యాల సమస్యలూ తెలుసు.

కాబట్టి రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం కావచ్చు. రోశయ్యగారి ప్రభుత్వం కావచ్చు. కిరణ్‌కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం కావచ్చు. వీళ్ళందరూ కూడా డబ్బులు చెల్లించలేని పక్షంలో ఆ నాయకులను పట్టుకుని మేము అనేకసార్లు ముఖ్యమంత్రులను కలిసిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి ఇవాళ గత ప్రభుత్వాలు చేసింది మేలుగా ఉన్నప్పుడు ఇక్కడేదో భిన్నంగా జరుగుతుందని చెప్పడం మాత్రం అవాస్తవం. ఈ సంవత్సరం వారు కొన్ని విషయాలు చెప్పారు. అది కొంత బాధాకరం. ఎందుకంటే ప్రతిపక్షనాయకులంటే వాళ్ళు చెప్పిందంతా కరెక్టుగా ఉందనుకుంటాం. కానీ చాలా సత్యదూరాలు చెప్పారు. అడ్మిషన్స్ విషయంలో కూడా వాళ్ళు చెప్పారు. ఇంతకు ముందు ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్‌కు లక్షా తొంభైవేల అడ్మిషన్‌లు జరిగితే, ఇవాళ 50,000 వరకే అయ్యిందని చెప్పారు. అధ్యక్షా, ఏ రోజూ కూడా ఇవాళ గత నాలుగు సంవత్సరాలుగా భారతదేశం మొత్తం చూసుకున్నట్లయితే అన్ని ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీలలో అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి. తగ్గిపోవడంకాదు, నెంబర్ ఆఫ్ సీట్స్ పెరుగుతున్నాయి, విద్యార్థుల యొక్క సంఖ్య అంతే ఉంటుంది. ఇవాళ 240తో కాలేజీ మొదలు పెట్టుకుంటే ప్రతి సంవత్సరం 60 నుండి 120 సీట్లు పెంచుకోవడం ఆ యాజమాన్యం విధిగా చేస్తోంది. ఆ విధంగా ఇవాళ స్టూడెంట్స్ యొక్క రిక్వైర్‌మెంట్ కంటే కూడా 100 శాతం ఎక్కువగా ఇవాళ సీట్లు లభ్యమవుతున్నాయి.

1.20 మ. ఇంతకుముందు 25 ఎకరాల్లో కాలేజీ పెట్టుకుంటే ఈరోజు పది ఎకరాలు, ఎనిమిది ఎకరాలు చేశారు. కాబట్టి ఇవ్వాళ నాలుగు భవనాలుంటే, రెండు భవనాలుగా చేసుకుని వాటినే రెండు ఇంజనీరింగ్ కళాశాలలుగా చేసుకుంటున్నారు. ఎందుకంటే ఎఐసిటిఇ వెసులుబాటు ఇచ్చింది కాబట్టి కళాశాలలు పెట్టుకున్న సందర్భంలో, సీట్లు పెరిగిన సందర్భంలో విద్యార్థుల సంఖ్య అంత ఎక్కువగా పెరగదు. అయిదు నుండి పది శాతం మాత్రమే పెరుగుతుంది. సీట్లేమో వంద శాతం పెరిగినాయి.

కాబట్టి ఇవ్వాళ కూడా మీరు లెక్కలు చూసుకున్నట్లయితే ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎక్కడా కూడా నెంబర్ ఆఫ్ అడ్మిషన్స్ తగ్గలేదు. నెంబర్ ఆఫ్ వేకెన్సీస్ తగ్గినాయి. 2013-14లో లక్షా తొంభైవేల సీట్స్ ఉంటే, అది కాస్తా 2014-15కి లక్షా యాభైవేలకు వచ్చాయి. గత సంవత్సరం చూసుకుంటే అది లక్షా పదివేలకు వచ్చినాయి. నెంబర్ ఆఫ్ సీట్స్ అనేది తగ్గినాయి కానీ నెంబర్ ఆఫ్ అడ్మిషన్స్ పెరిగినాయి. అంటే ఉన్న విద్యార్థులకంటే సీట్లు ఎక్కువ ఉన్నప్పుడు ఆయా కాలేజీలు మాకు అవసరంలేదని మూసేసుకున్న సీట్లు, మూసేసుకున్న కోర్సులు, మూసేసుకున్న కాలేజీల సంఖ్య తగ్గింది. ఈనాడు సీటు లేకుండా రోడ్డుమీదకు వచ్చిన విద్యార్థికానీ, లేకపోతే నాకు ఫీజు రావాల్సిందే అని చెప్పిన విద్యార్థులు ఎక్కడా లేరు అధ్యక్షా. అందుకే ప్రతిపక్షనాయకులు చెప్పిన మాటలు వాస్తవం కాదు.

ఇవ్వాళ డిగ్రీలో అడ్మిషన్స్ తగ్గాయని చెప్పారు. డిగ్రీలో 2013-14 సంవత్సరంలో 4,39,000, 2014-15 సంవత్సరంలో 4,62,000, 2015-16 సంవత్సరంలో 4,91,000 మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకున్నారు. కాబట్టి ఏ కోర్సులో తీసుకున్నా కూడా అడ్మిషన్స్ తగ్గలేదు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జీ, ఎం.బి.ఏ, ఎం.సి.ఏ ఇలా ఏ కోర్సు తీసుకున్నా సీట్లు పెంచారు. డిమాండ్ లేని కొన్ని కోర్సులకు సీట్లు తగ్గించాము తప్ప ఎక్కడా కూడా అడ్మిషన్స్ తగ్గలేదు.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 2010-11 సంవత్సరంలో తెలంగాణలో 12 లక్షల విద్యార్థులు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ తీసుకుంటే, 2013-14 సంవత్సరంలో 14.31 లక్షల మంది విద్యార్థులు ఫీజ్ రీ-యింబర్స్‌మెంట్ అవైల్ చేసుకున్నారు. 2015-16 సంవత్సరంలో కొన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా కూడా 14.11 లక్షల మంది విద్యార్థులకు సీట్లు ఇవ్వడం జరిగింది. అడ్మిషన్స్ ఎక్కడా తగ్గలేదు. నెంబర్ ఆఫ్ వేకెన్సీస్ ఏవైతే ఉన్నాయో, వాటిని తగ్గించుకోవడం జరిగింది.

హైదరాబాద్‌లోని పటాన్‌చెరులో నా సొంత కళాశాల ఉంది. అది నడవలేని పరిస్థితుల్లో మూసి వేయడం జరిగింది. ప్రస్తుతం అది రామారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలగా నందిగామలో ఉన్నది. అలాగే కోదాడలో 900 సీట్లు ఉంటే 600 సీట్లకు తగ్గించుకోవడం జరిగింది. అనేకచోట్ల ఎం.సి.ఏ కోర్సుకు సంబంధించి 48 సీట్లు ఉండేవి. విద్యార్థులెవరు రావడం లేదని మూసి వేశాము. ఎం-టెక్, ఎం-ఫార్మసీలో 8 కోర్సులు ఉండేవి. ఇవ్వాళ 2 కోర్సులే తీసుకొచ్చుకున్నాం.

ఈరోజు నెంబర్ ఆఫ్ సీట్లు కావాలని, నాణ్యతకోసం తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి చేయడం జరిగింది. వాటి యాజమాన్యాలు కూడా అందుకు ఒప్పుకున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజిలెన్స్ ఇన్స్‌పెక్షన్ వేశారు. మొట్టమొదట పోలీస్ వారిని మా దగ్గరకు ఇన్స్‌పెక్షన్‌కి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంతకు ముందు ఉన్న అధికారులే ఇప్పుడు కూడా ఉన్నారు. వాళ్లే సలహాలిస్తుంటారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం నాణ్యత చేకూర్చాలని అన్ని ప్రభుత్వ కళాశాలలకు కావలసిన సీట్లు పెట్టుకోమని, కావలసిన ఫీజులు

పెంచుకోమని చెప్పడం జరిగింది. కానీ ఎక్కడా కూడా యాజమాన్యానికి గానీ, విద్యార్థులకు గానీ వ్యతిరేకంగా లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గత ఆరు సంవత్సరాలుగా పేమెంట్ చూసుకుంటే ఈ సంవత్సరంలో ఎక్కువగానే జరుగుతోంది. ఆ పేమెంట్ ఇవ్వాలని కోరినప్పుడు రెండు రకాల పద్ధతుల్లో చేస్తాము. ఒకటి – ఆర్‌టిఎఫ్ (రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు) యాజమాన్యానికి విద్యార్థి యొక్క ఫీజు ప్రభుత్వం ద్వారా వస్తుంది. రెండు – ఎంటిఎఫ్ (మెయిన్‌టెనెన్స్ ఫీజు) విద్యార్థి యొక్క అకౌంట్‌కి నేరుగా వెళుతుంది. సాధారణంగా ఎంటిఎఫ్ ఇచ్చిన తరువాతనే ఆర్‌టిఎఫ్ పోయే విధంగా సిస్టంలో పెట్టడం జరిగింది.

అయితే, 2014-15 సంవత్సరానికి ఇవ్వవలసిన ఫీజు రీ-యింబర్స్‌మెంట్ 2015-16 సంవత్సరంలో వస్తుంది. 2008 సంవత్సరంలో ప్రాసెస్ అయిన పద్ధతి నుండి ఇప్పటి వరకు అలాగే వస్తున్నాయి. ఈ సంవత్సరంలో ఇచ్చే డబ్బులను ఈ సంవత్సరంలోనే ఇచ్చే విధంగా దరఖాస్తులకు సంబంధించిన ప్రాసెస్‌ను మార్పు చేయవలసిన అవసరముంది. ఎందుకంటే ప్రమోషన్ పాలసీ, డిటెన్షన్ పాలసీ ఇవన్నీ ఉంటాయి కాబట్టి వాటన్నింటినీ కూడా కొత్తగా దరఖాస్తులను అప్‌లోడ్ చేయడం జరుగుతుంది. దీనివల్ల డిసెంబర్ వరకు దరఖాస్తులను తీసుకోవడమే సరిపోతుంది.

పోయిన సంవత్సరం మొత్తం పూర్తయింది. కాబట్టి వారందరికీ 75 శాతం అటెండెన్స్ ఉన్నప్పుడు మాత్రమే ఈ సంవత్సరం ఇవ్వడం జరుగుతుంది. దానికి ఇంకా బెటర్‌గా ఇవ్వాలని ఆలోచించాలి తప్పా, గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన 2013-14 సంవత్సరంలో రూ.2,474 కోట్లు, 2014-15 సంవత్సరంలో రూ.2,457 కోట్లు, 2015-16 సంవత్సరంలో రూ.2,346 కోట్లు మొత్తం డబ్బుని ఈ ప్రభుత్వం పేమెంట్ చేసింది. కానీ ఆ పేమెంట్ అనేది గత సంవత్సరం చదువు పూర్తి చేసిన విద్యార్థులవి మాత్రమే.

చాలా మంది విద్యార్థులలో కొంత మందిని పరీక్ష సమయంలో ఎగ్జామ్ రాయకుండా సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆపుతున్నామని చెప్పారు. విద్యార్థులకు ఎక్కడైనా ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎగ్జామినేషన్‌లో ఎవరినీ ఆపొద్దని చెప్పడం జరిగింది. కాలేజీలకు ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి. విద్యార్థి ఎక్కడా చెల్లించడు. ఈరోజు అమెరికా దేశానికి పోవాలన్నా, ఇతర దేశాలకు పోవాలన్నా లేకపోతే ఇక్కడ ఉద్యోగం వచ్చినా ఆ విద్యార్థిని ఆపడం వల్ల ఈ యొక్క యాజమాన్యాలకు లాభం జరుగదు. కాబట్టి యాజమాన్యాలు అందరూ ఇవ్వాళ చాలా సహృదయంతో ఎవరినీ వెళ్లకుండా ఆపడం లేదు. ఆపాలని కొన్ని ప్రతిపక్షాలు అడుగుతున్నాయి. కానీ ఈ ప్రభుత్వం మాత్రం ఆపడం లేదు.

ఎందుకంటే కొన్ని సంఘాలను టిఆర్‌యస్ పార్టీ కూడా నడిపింది. ఇవ్వాళ పదివేలు, ఇరవై వేల మంది విద్యార్థులు ఉన్న కాలేజీ యాజమాన్య సంఘాలు ఎక్కడా లేవు అధ్యక్షా. యాభై మంది విద్యార్థులు ఉన్న కాలేజీకి ఒక్కరే ఉపాధ్యాయుడు ఉంటాడు. కానీ నేను ఒక యూనియన్ లీడర్‌ని అని చెప్పుకుంటూ రోజు సెక్రటేరియట్‌లోనే తిరుగుతుంటాడు. అటువంటి కొత్తగా వచ్చిన యూనియన్ లీడర్లు పది, పన్నెండు మంది కలిసి, న్యాయ సంఘాలుగా పెట్టుకొని అప్పుడప్పుడు చిన్న చిన్న రౌండ్‌టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి గౌరవ సభ్యులను పిలిస్తే వారు వెళ్లడం జరుగుతోంది.

కానీ ఈరోజు మెజారిటీ యాజమాన్య కాలేజీలు ఖచ్చితంగా ఈ సంవత్సరం ఉన్నది ఈ సంవత్సరంలోనే రావాలని కోరుకుంటున్నాయి. అంతా ఈ ప్రభుత్వమే వ్యతిరేకత చేస్తుందనే భావనలో మేము లేము. తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకోసం ఎలాంటి కార్యక్రమాలు చేస్తుందో మాకు అవగాహన ఉన్నది. ఇవ్వాళ కెజి టు పిజిలో భాగంగా యస్సీలకు 103 రెసిడెన్షియల్ స్కూల్స్, మైనారిటీలకు 71 రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 1500 మంది విద్యార్థులు చదువుతున్నారు. అలాగే యస్టీలకు 51 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. 36 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను మొదలు పెట్టారు. 24 జూనియర్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఇవన్నీ కెజి టు పిజిలో భాగమే. మొత్తం ఒక్కొక్క దానికి రూ.2,200 కోట్ల నుండి రూ.2,500 కోట్ల వరకు ఖర్చు పెట్టి విద్యా వ్యవస్థను పటిష్టంగా చేస్తుంటే దీనిని నిర్వీర్యం చేస్తున్నారని గౌరవ సభ్యులు అంటున్నారు.

మొట్టమొదట ఈ ఆరు దశాబ్దాల కాలంలో ముస్లిం విద్యార్థుల కొరకు రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం భారతదేశంలో ఎక్కడైనా చూశారా అధ్యక్షా? గౌరవ ఎల్‌ఓపి గారు అందుకు చాలా సార్లు అభినందించారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ముస్లింల కొరకు 71 స్కూళ్లను ఏర్పాటు చేశారని గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేశాను. తెలంగాణ రాష్ట్రంలో అన్నీ మేమే చేశామని అంటున్నారు. ఇక్కడ శ్రీ ఫారూక్ హుస్సేన్ గారు కూడా ఉన్నారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. నేను మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డిలో ఇవ్వాళ కలెక్టర్ ఆఫీస్ బిల్డింగ్ ఏదైతే ఉందో, దానిని అంతకు ముందు రూ.13 కోట్లతో మైనారిటీ

రెసిడెన్షియల్‌స్కూల్‌కోసం కట్టించాము. అలాంటివి సుమారు 7, 8 బిల్డింగులు పూర్తయినాయి. ఉమ్మడి రాష్ట్రంలో కలుపుకొని మొత్తం 21 బిల్డింగులు కట్టించాము. ఇవ్వాళ వీటిని కొత్తగా నిర్మించామని చెప్పకండి. మైనారిటీ స్కూల్స్‌ను ప్రవేశపెట్టిన ఘనత నాకు మరియు మా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, అటువంటి ఆలోచన గౌరవనీయులు ఎల్‌ఓపి గారికి రావడం సంతోషం. ఈ ప్రభుత్వం అమలుచేయడమనేది ఇంకా సంతోషం. ఎందుకంటే ఆలోచన ఒక్కటే కాదు. ఆలోచనతో కూడిన చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉండాలి. ఆరోజు వారు మంత్రిగా ఉన్నారు కాబట్టి రెండో, మూడో తెచ్చుకోవడానికి సాధ్యమయ్యేది. ఈరోజు మన తెలంగాణ వచ్చింది కాబట్టి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి ఆరోజు వారు ఒక్క రెసిడెన్షియల్‌స్కూల్ తీసుకొస్తే ఇవ్వాళ మన విద్యార్థులకి 120, 130 రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొద్దామనే ఆలోచనతో 71 స్కూళ్లను తీసుకురావడం జరిగింది. ఇంతకుముందు 12 రెసిడెన్షియల్‌స్కూల్స్ ఉంటే ఇవ్వాళ 71 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 161 వరకు మైనారిటీ స్కూళ్లను పెంచాలని ప్రభుత్వం అనుకుంటుంది.

కాబట్టి ఫీజు రీ-యింబర్స్‌మెంట్‌పై పూర్తి అవగాహన ఈ ప్రభుత్వానికి ఉన్నది. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వాల కంటే మెరుగ్గా, ఖచ్చితంగా అన్ని కార్యక్రమాలను చేస్తున్నది. గత సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.3.50 కోట్లు ఇస్తామని చెప్పింది. ఇప్పటికే బిఆర్‌ఓ (బడ్జెట్ రిలీజ్ ఆర్డర్) ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలను 31జిల్లాలుగా చేసిన తరువాత దరఖాస్తులలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. వాటి గురించి ప్రభుత్వం రెగ్యులర్‌గా మాట్లాడుతూనే ఉంది. గత సంవత్సరం యొక్క డబ్బులు ఈ సంవత్సరం విద్యార్థులకు ఇవ్వాలి. ఇప్పటికే రూ.1,500 కోట్లు ఇవ్వడం జరిగింది. వారు చెప్పినట్లు రూ.4,400 కోట్లు ఇస్తున్నామని అన్నారు. అలా లేదు. ఈ సంవత్సరంలో నిన్నటి వరకు వచ్చిన దానిలో రూ.2,000 కోట్లు మాత్రమే ఇవ్వాలని డిమాండు ఉన్నది. గత సంవత్సరం రూ.1,200 కోట్లు ఇవ్వాలని డిమాండు ఉన్నది. కాబట్టి ఖచ్చితంగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తుంది.

చివరిగా ఒక మాట చెప్పదలచుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద విద్యార్థులు ఏ కోర్సులో చదవాలనుకున్నా కూడా వారిని చదివించడానికి ఇవ్వాళ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలాగే ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఇప్పటికే రూ.25.00 లక్షల చొప్పున తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నది. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో అన్ని విధాలుగా ఎవరెవరికి ఎక్కడ ప్రోత్సాహం ఇవ్వాలో అక్కడ ఇవ్వడం జరుగుతున్నది.

అలాగే ఫీజు రీ-యింబర్స్‌మెంట్ ఇచ్చే విషయంలో లేటవుతుందని వారు అనుకుంటున్నారు. ప్రభుత్వానికి కొన్ని ఇబ్బందులున్నాయి తప్ప, విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు లేవు. విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చే విధంగా సమయాన్ని వృథా చేస్తున్నారు. ఎక్కడో ఒకచోట తప్ప మిగతా చోట్ల ఎటువంటి ఇబ్బందులు లేవు. అది విద్యార్థుల గొడవ కాదు. యాజమాన్య సంఘాల మీద కొద్దిమంది వాళ్ల యొక్క రాజకీయ అవసరాలకోసం చేస్తున్నారు తప్ప నిజమైన పోరాటం చేస్తున్న విద్యార్థులు ఎక్కడా లేరు అధ్యక్షా. ఎందుకంటే నేను ఆ ఫీల్డ్‌లో ఉన్నాను కాబట్టి ఘంటాపథంగా చెబుతున్నాను.

ఇక్కడా కూడా అనేక మంది కాలేజీ యాజమాన్యాల వారు ఉన్నారు. వాళ్లందరూ కూడా మాకు తెలుసు. ఉదాహరణకు ఇవ్వాళ కోదాడలో ఉన్న మా కాలేజీలో 55 శాతం ప్రభుత్వం నుండి వస్తే 45 శాతం మా పిల్లలు కడుతున్నారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న మా కాలేజీలలో 26 శాతం ప్రభుత్వం నుండి వస్తే 74 శాతం మా పిల్లలు కడుతున్నారు. కొన్ని కొన్ని గ్రామాలలో ఉన్న కాలేజీలలో కొద్దిగా ఇబ్బందవుతుంది తప్ప, మొత్తంగా ఈ ఫీజు రీ-యింబర్స్‌మెంట్ వల్ల మొత్తం నష్టం జరుగుతుందనేది మాత్రం అవాస్తవం. కావలసిన సీట్లు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఖచ్చితంగా కట్టుబడి ఉంటుంది. విద్యార్థులకు లేనిపోని విషయాలు చెప్పి వారిని రెచ్చగొట్టొద్దని తమరి ద్వారా ప్రతిపక్ష నాయకులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, ఫీజు రీ-యింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్స్ విషయంలో మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇంతకుముందు మిత్రులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, గౌరవ ఎల్‌ఓపి గారు కూడా అనేక విషయాలు చెప్పడం జరిగింది. గతంలో వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఈ పథకంతో చాలా మంది బీద విద్యార్థులు లాభం పొందడం జరిగింది. అనేక పేద కుటుంబాలు విద్యకు దూరంగా ఉండి, పై చదువులు చదవలేక ఒక అవకాశం దొరికితే బాగుంటుందని అనుకున్నారు. ఫీజు రీ-యింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్న మాట వాస్తవమే.

ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీ-యింబర్స్‌మెంట్ ఫలానా తారీఖు వరకు చెల్లిస్తామని చెబుతూ ఉంది. కానీ, ఇవ్వాళ

పోస్ట్‌మెట్రిక్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో దాదాపు 14.30 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ పొందుతున్నారు. ఎఫ్ఆర్‌సి (అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరి కమిటీ) అనే ఒక కమిటీ ఉంది. దాంట్లో నేను కూడా మెంబర్‌ని. మేము అనేక కళాశాలలకు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ పెంచమని చెప్పాము. ఎందుకంటే క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేయడానికి తక్కువ ఫీజు తీసుకుంటే లెక్చరర్స్ శాలరీస్ గానీ, మెయిన్‌టెయినెన్స్ గానీ కష్టమవుతుంది. ముఖ్యంగా లా కాలేజి విషయంలో రూ.9,000 మాత్రమే ఈరోజు యాన్యువల్ ఫీజు ఉంటుంది. అనేక్మైనటువంటి కాలేజిలలో వారు ఆడిట్ రిపోర్టు బేసిస్ మీద ఫీజు ఫిక్స్ చేయడం జరుగుతుంది.

ఎఫ్ఆర్‌సి సిఫారసు చేసిన ఫీజు స్ట్రక్చర్‌ని కూడా ఈరోజు ప్రభుత్వ శాఖలలో కొన్ని ఫీజులను యాక్సెప్ట్ చేయడం లేదు. దానికి కారణమేందంటే, ఫీజు రీ-యింబర్స్‌మెంట్ మీద భారం పడుతుంది కాబట్టి ఇంత కట్టలేమని, ఇంత వరకే మేము ఫీజు రీ-యింబర్స్‌మెంట్ చేయగలుతామంటున్నారు. దీనివల్ల వచ్చే కష్టం ఏమిటంటే, ఈరోజు ప్రైవేటు కళాశాలలను నడుపుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఉన్నారు. కాబట్టి వారికి ఎడ్యుకేషన్ ఫీల్డులో సంబంధాలున్నాయి. ఫీజు రీ-యింబర్స్‌మెంట్ సమయానికి రాక విద్యార్థులను పక్కన పెడితే వాళ్ల స్టాఫ్‌కి ఇచ్చేటటువంటి శాలరీ ఏ విధంగా ఇస్తారు? ఈరోజు లెక్చరర్స్‌కు మూడు, నాలుగు నెలల నుండి శాలరీస్ రావడం లేదనే వాస్తవాన్ని మనం ఒప్పుకోవాల్సిన అవసరముంది. క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది ముఖ్యమైనది. దానిని మెయిన్‌టెయిన్ చేయాలంటే ఫ్యాకల్టీ మెంబర్స్‌కు సరైన సమయంలో సాలరీస్ ఇవ్వాలా, లేదా? సాలరీస్ ఇవ్వకపోతే వాళ్లు ఏ విధంగా పని చేస్తారు? ఆ విషయంలో యజమాన్యాల నుండి రెప్రజంటేషన్స్ వచ్చాయి. అటువంటి యాజమాన్యాలను వ్యతిరేకిస్తూ కొంతమంది ధర్నాలు కూడా చేశారు. వారి పేరు చెప్పను. నా దగ్గరకు వాళ్లంతా సంఘంగా వచ్చారు.

ఏదేమైనప్పటికీ కూడా ఈ క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ మెయిన్‌టెయిన్ చేయాలంటే ఖచ్చితంగా ఫ్యాకల్టీస్‌కు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సరైన శాలరీ రావాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలంటే ఈ ఫీజు రీ-యింబర్స్‌మెంట్‌ను సమయానికి విడుదల చేయాల్సిన అవసరముంది. ఈరోజు ధనిక రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. కొత్త రాష్ట్రంగా ఏర్పడినా మన రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉంది. చివరి బడ్జెట్‌లో దాదాపు 1.03 లక్షల కోట్లు ప్రవేశపెట్టడం జరిగింది. అందులో కొన్ని కోట్లు విద్యార్థుల ఫీజు రీ-యింబర్స్‌మెంట్ కోసం అలాట్ చేస్తే దాంట్లో తప్పేమి లేదు అధ్యక్షా.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులకు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ బకాయిలు ఏ విధంగా ఇవ్వాలనే విషయంలో గందరగోళం ఏర్పడింది. దానివల్ల ఆ బకాయిలు కూడా బాకీ ఉన్నాయి. అప్పుడు మొత్తం తీర్చలేదు. తెలంగాణ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లో, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు తెలంగాణలో చదువుతున్నారు. అటువంటి గందరగోళంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామో లేదో అన్న భయం ఉండేది. చివరికి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్న తరువాత ఇక్కడ ఉన్న విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో అర్హత ఉన్నటువంటి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఎవైతే ఉన్నాయో వారికి రూ.2 లక్షలు వార్షిక ఆదాయ పరిమితి పెట్టారు. అలాగే ఫీజు రీ-యింబర్స్‌మెంట్ పథకం ఏదైతే ఉందో వారికి అందాలని మేమందరం కోరుకుంటున్నాం.

ఈ మధ్యకాలంలో డిగ్రీ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల ఎగ్జామ్స్ కండక్ట్ చేయమని మేనేజ్‌మెంట్ బాయ్‌కాట్ చేసి, వారు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకపోవడం వలన తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ ఎగ్జామ్స్‌ను పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. ఇది వాస్తవమా, కాదా? ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు అటువంటి నిర్ణయం తీసుకోవడం వలన విద్యార్థులకు నష్టం జరిగింది.

**1.40 మ.** అధ్యక్షా, 2014-15వ సంవత్సరానికి సంబంధించిన ఫీజు బకాయిలు ఇంకా ఉన్నాయి. అదే విధంగా 2015-16వ సంవత్సరానికి రూ.1,350 కోట్లు, 2016-17వ సంవత్సరానికి రూ.2,400 కోట్లు బకాయిలు ఉన్నాయి. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పిన MTFలో కూడా సుమారు రూ.600 కోట్లు బకాయిలు ఉన్నాయి. అదే విధంగా పాత బకాయిలు, కొత్త బకాయిలను ప్రభుత్వం చెల్లిస్తేనే కళాశాల విద్యావిధానం బాగుపడుతుంది.

అదే విధంగా చిన్న కళాశాలలని చిన్న చూపు చూడవద్దు. విద్యార్థులు సంఘాలు పెట్టుకొని సమస్యలు ఉన్నాయని చెపితే మేము వెళ్లాము. కళాశాలలలో విద్యార్థులు పెట్టిన సంఘాలు గానీ, వారు లేవనెత్తిన అంశాలలో అవాస్తవాలు ఉంటే వాటిని మేము సపోర్టు చేయము. కానీ వారు చెప్పిన దానిలో వాస్తవాలు ఉన్నట్లు అనిపించింది.

తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల ఆత్మాహుతుల వల్ల వచ్చింది. కాబట్టి, తెలంగాణ విద్యార్థులు కష్టపడుతుంటే, బాధ పడుతుంటే మేము చూస్తూ ఊరుకోము. కేవలం ఫీజు రీ-యింబర్స్‌మెంట్ విషయంలోనే కాకుండా స్కాలర్‌షిప్స్ గురించి కూడా మాట్లాడాలి.

ఉస్మానియా విశ్వ విద్యాలయానికి రూ.7.00కోట్ల బకాయిలు, కాకతీయ యూనివర్సిటీకి రూ.4.00 కోట్ల బకాయిలు కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చెల్లించడం జరిగింది.

నేను, పల్లారాజేశ్వర్ రెడ్డిగారు చదువుకునే రోజుల్లో రూ.180 నుండి 200ల కంటే మెస్ బిల్లు ఎక్కువ వస్తే గొడవ జరిగేది. కానీ ఈ రోజు రూ.2000 మెస్ బిల్లు వస్తుంది. అవి కూడా ఫిక్స్‌డ్‌గా స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు. ఒకవేళ రూ.3000ల దాకా బిల్లు వస్తే మిగతాది విద్యార్థి మీద భారం వేస్తున్నారు. కాబట్టి, విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌ను పెంచాలి. దానితోపాటు రూ.500 పాకెట్ మనీగా ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. దాని గురించి కూడా మనం ఆలోచించాలి.

బీసీ, ఎస్సీ హాస్టల్స్‌కు సరఫరా చేసే రూ.1/- సన్న బియ్యం పథకం నిజంగా అభినందనీయం. అలాగే విశ్వ విద్యాలయాలకు కావలసిన సరుకులను ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. అలా ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేయడం వలన మెస్ ఛార్జీలు బాగా పెరుగుతున్నాయి. వాటిని ఓపెన్ మార్కెట్‌లో కాకుండా ప్రభుత్వం సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా కందిపప్పు, బియ్యం మొదలైనవి ఏవిధంగా సరఫరా చేస్తుందో అలాగే విశ్వ విద్యాలయాలకు కూడా సరఫరా చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. డిగ్రీ కళాశాలు మరియు ఇతర కళాశాలలు కలిపి 1050 దాకా ఉన్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుండి వచ్చిన 90 శాతం మంది విద్యార్థులు హాస్టళ్లలోనే ఉంటున్నారు కాబట్టి, వారందరికీ నాణ్యమైన విద్యను, ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను.

విద్యా విధానం అంతా స్కాలర్‌షిప్స్‌తోనే ముడిపడి ఉంది. Education System is being neglected in Telangana అనేది మా భావన. కాకపోవచ్చు అని మీరు అంటారు. గురుకులాలను మరియు కేజీ నుండి పీజీ విద్యను మీరు తీసుకొచ్చి ఉండవచ్చు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 30 నెలలు అవుతున్నది. ఏ విధంగా విద్యా వ్యవస్థను అభివృద్ధిలోకి తీసుకొచ్చారు? ఎంతమంది విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు? కారణాలు లేకుండా చేయరు. ప్రతిపక్షాలు చెప్పాయని చేసే పరిస్థితులు లేవు. విద్యార్థుల యొక్క పాత్రతో తెలంగాణను సాధించుకున్నాము కాబట్టి, ఆ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి స్కాలర్‌షిప్స్, ఫీజు రీ-యింబర్స్‌మెంట్ గురించి ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వాలదేనని మనవి చేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సాయంత్రం 4.00 గంటలకు తిరిగి సమావేశం కావడానికి సభను వాయిదావేయడమైనది.

(House Adjourned at 1.45 P.M. for Lunch break.)

4.00 సా. ( భోజన విరామానంతరం సభ సాయంత్రం 4.00 గం.కు ప్రారంభమయినది )

( గౌరవ చైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

మిస్టర్ చైర్మన్: తెలంగాణ రాష్ట్రం నేడు ఉదయ్ పథకంలో చేరిన సందర్భంగా కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో విద్యుత్ శాఖామాత్యులు శ్రీ జి. జగదీష్ రెడ్డిగారు ఆ విషయంలో ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఉదయ్ అనే పథకం ద్వారా వివిధ రాష్ట్రాల డిస్కంల భారాన్ని తీసుకోవడం వల్ల, ఆ డిస్కంలకు కొంత రిలీఫ్ లభిస్తుందని కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ యొక్క పథకంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం తీసుకుంటున్నది. మన అధికారులు ఈ రోజు అక్కడికి వెళ్లి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం సభ నడుస్తున్నది కాబట్టి ఆ వివరాలను గౌరవ సభ్యులకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పి ఈ ఒప్పందం యొక్క వివరాలను సభముందు ఉంచే అవకాశం మీరు కల్పించినందుకు తమకి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

విద్యుత్ రంగంలో నేడు తెలంగాణ రాష్ట్రం చాలా ముందడుగు వేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అనుసరించిన వివక్ష విధానాల ఫలితంగా ఏర్పడిన సమస్యలను విజయవంతంగా అధిగమించింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్ రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొని ఉంది. గంటల కొద్దీ విద్యుత్ కోతలతో జనం నానా అగచాట్లు అనుభవిస్తున్నారు. పవర్ హాలిడేలతో పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. వ్యవసాయానికి చాలినంత విద్యుత్ అందించకపోవడం వల్ల రైతాంగం ఎన్నో కష్టనష్టాలకు గురవుతున్నారు. మేము అధికారంలోకి వచ్చిన తొలి అడుగులోనే విద్యుత్ కొరత పెను సవాల్‌గా మా ప్రభుత్వానికి ఎదురైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మనం ఎదుర్కొంటున్న విద్యుత్ కొరత 2,700 మెగావాట్లు.

మరోవైపు రాష్ట్రంలోని రెండు డిస్కంలు 11,897 కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకునిపోయి ఉన్నాయి. ఈ సంక్షోభానికి మూలాలు సమైక్య రాష్ట్రంలో అనుసరించిన విద్యుత్

విధానంలో ఉన్నాయి. రాష్ట్రంలో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌కు సంబంధించిన సరైన అంచనా, ప్రణాళిక లేకుండా ఆ నాటి విద్యుత్ విధానం కొనసాగింది. దీంతో ప్రజలు రోడ్డెక్కి, నిరసనలకు దిగవలసిన పరిస్థితి ఏర్పడింది. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కిన రైతాంగం మీద సమైక్య పాలకులు కాల్పులు జరిపితే, ఇద్దరు రైతులు ప్రాణాలు కోల్పోయిన బషీర్ బాగ్ దుర్ఘటన సమైక్య రాష్ట్ర చరిత్రలో ఒక మాయని మచ్చ. ఈ దమనకాండకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం పెల్లుబికింది. ప్రజా ఉద్యమం విజయం సాధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. మేము అధికారంలోకి రాగానే విద్యుత్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాము.

విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారీగా పెంచేందుకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలను రూపొందించాము. ముందుగా సంస్థాగత సామర్థ్యం పెంచడంపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాము. సరఫరాలో, పంపిణీలో కలుగుతున్న నష్టాలను 16.83 నుంచి 15.98 శాతానికి తగ్గించాం. జెన్‌కో ద్వారా అయ్యే విద్యుత్ ఉత్పత్తిని గణనీయంగా పెంచాం. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాము. నత్తనడకన సాగుతున్న విద్యుత్ ప్లాంట్లను వేగంగా పూర్తి చేసే దిశగా అడుగులు వేశాము. ఈ చర్యల ఫలితంగా భూపాలపల్లి కెటిపిపి ద్వారా 600 మెగావాట్లు, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంటు ద్వారా 1200 మెగావాట్లు, థర్మల్ పవర్ టెక్ ద్వారా 840 మెగావాట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్స్ (సిజిఎస్) ద్వారా 550 మెగావాట్లు, జూరాల హైడ్రో పవర్ ప్రాజెక్టు ద్వారా 240 మెగావాట్లు, పులిచింతల ప్రాజెక్టు ద్వారా 30 మెగావాట్లు, సోలార్ పవర్ 1080 మెగావాట్లు, విండ్ పవర్ 99 మెగావాట్లు .. మొత్తం 5039 మెగావాట్లు ఈ రెండున్నరేళ్ల తక్కువ కాలంలో అందుబాటులోకి తేగలిగాము. 2014 జూన్ 2 నాటికి రాష్ట్రంలో 5,863 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం ఉంటే, ఈ రెండున్నరేళ్లలోనే అదనంగా 5,039 మెగావాట్లు అందుబాటులోకి తేగలిగాము. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో 10,902 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. అయితే ఇక్కడో విషయం చెప్పాలి. 10,902 మెగావాట్ల విద్యుత్‌లో జల విద్యుత్ ( హైడల్ పవర్), సౌర శక్తి (సోలార్ పవర్), పవన విద్యుత్ (విండ్ పవర్) ద్వారా వచ్చేది 3,531 మెగావాట్లు. కానీ ఈ మూడు మార్గాల ద్వారా వచ్చే విద్యుత్ అంతగా ఆధారపడదగింది కాదు. అంటే...10,902 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ, స్థిరంగా అందుబాటులో ఉండేది 7,371 మెగావాట్లు. ఈ రోజుకు మనకు ఉన్న విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 8.284 మెగావాట్లు.

అంటే మన రాష్ట్రంలో ఇంకా డిమాండ్‌కు, ఉత్పత్తికి మధ్య 1000 మెగావాట్లకు పైన వ్యత్యాసం ఉంది. అయినా, మా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధించకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆరవ నెల నుంచే అంటే.. 2014 నవంబర్ 20 నాటి నుంచే కోతలు లేని విద్యుత్ ప్రజలకు అందిస్తున్నాము. గృహావసరాలకు, పరిశ్రమలకు, వాణిజ్య అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. వ్యవసాయానికి 9 గంటల త్రీఫేజ్ కరెంట్ అందిస్తున్నాము. విద్యుత్ రంగాన్ని చక్కదిద్ది నేడు రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నందుకు పారిశ్రామిక వర్గాలతోపాటు విద్యుత్ వినియోగదారులందరూ ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మన రాష్ట్రంలో నేడు జనరేటర్ల అవసరం చాలా వరకు తగ్గిపోయింది. ఈ రోజు రాష్ట్రంలో ఇన్వర్టర్లు పోయి, ఇన్వెస్టర్లు వచ్చే కాలం వచ్చింది.

విద్యుత్ శాఖ పనితీరును ప్రశంసిస్తూ ఆర్.ఇ.సి., పి.ఎఫ్.సి. వంటి ఆర్థిక సంస్థలు రుణాలపై వడ్డీ రేటును 12 శాతం నుంచి 9.95 శాతానికి తగ్గించాయి. దీని వలన విద్యుత్ సంస్థలకు రెండు వేల కోట్ల రూపాయలు ఆదా అవుతున్నాయి.

రాబోయే రోజుల్లో విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధిని సాధించి, తెలంగాణను మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా అభివృద్ధి చేసేందుకు విద్యుత్ ఉత్పత్తిని గణనీయంగా పెంచబోతున్నాము. నూతనంగా స్థాపించబోతున్న భద్రాద్రి, యాదాద్రి, కొత్తగూడెం, పవర్ ప్లాంట్ల ద్వారా 5,880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాము. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రామగుండం లో 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఎన్‌టిపిసి నెలకొల్పుతున్నది. ఈ మధ్యనే 1600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మొదటి దశ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు శంకుస్థాపన చేశారు. రాబోయే మూడు సంవత్సరాలలో సిజిఎస్ ద్వారా మనకు 595 మెగావాట్ల విద్యుత్ సమకూరుతుంది. సింగరేణి మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జైపూర్‌లో నెలకొల్పుతున్నది. ఛత్తీస్‌ఘడ్ నుంచి 3,4 నెలల్లో 1000 మెగావాట్ల విద్యుత్ రాబోతున్నది. వీటితోపాటు 2017-18 నాటికి 3920 మెగావాట్ల సోలార్ విద్యుత్ కూడా అందుబాటులోకి వస్తుంది. పులిచింతల ద్వారా మరో 90 మెగావాట్ల జల విద్యుత్ వస్తుంది. ఇవన్నీ కలిసి 2019 నాటికి మన రాష్ట్రంలో 27,187 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం నెలకొని ఉంటుంది. అప్పుడు రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధిని పొందుతుంది. రాష్ట్ర అవసరాలకు పోను, అదనంగా విద్యుత్ ఉత్పత్తిని

చేయగలుగుతుంది. విద్యుత్ రంగంలో మరింత ప్రగతి సాధించడం కోసం, డిస్కంలను బలోపేతం చేయడం కోసం ఈ రోజు ప్రభుత్వం మరొక ముందడుగు వేస్తున్నది. ఉదయ్ పథకంలో చేరేందుకు నేడు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంటున్నదని సభకు సంతోషంగా తెలియజేస్తున్నాను. గత పాలకుల లోపభూయిష్ట విధానాల ఫలితంగా రెండు డిస్కంలు 11,897 కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. టిఎస్ఎస్‌పిడిసిఎల్‌కు 7.392 కోట్ల రూపాయలు అప్పు ఉంటే, టిఎస్ఎన్‌పిడిసిఎల్‌కు 4,505 కోట్ల రూపాయల అప్పు ఉన్నది. ఉదయ్ పథకంలో చేరడం ద్వారా ఈ అప్పుల్లో 75 శాతం, అంటే 8923 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. మిగిలిన 2974 కోట్ల రూపాయలకు ప్రభుత్వ గ్యారంటీతో బాండ్స్ ఇచ్చే వెసులుబాటు డిస్కంలకు లభిస్తుంది. దీనితో డిస్కంలకు రుణభారం నుంచి విముక్తి కలుగుతుంది. అప్పులను రాష్ట్రప్రభుత్వమే తీర్చడం వల్ల డిస్కంలు ప్రతి ఏటా 890 కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. డిస్కంలు తిరిగి కొత్తగా అప్పు పొందేందుకు అవకాశం కలుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో డిస్కంలకు 4,584 కోట్ల రూపాయలను అందిస్తున్నది. ఈ నిర్ణయాల వల్ల వినియోగదారులకు ఎంతో మేలు కలుగుతుంది.

ఈ రోజు విద్యుత్ రంగంలో మన రాష్ట్రం ఇంతటి ప్రగతి సాధించడం వెనుక విద్యుత్ శాఖలోని వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల కృషిఎంతో ఉంది. వీరిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తూ విద్యుత్ సంస్థలకు సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకుంది. దాదాపు 20 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకుంది. 1175 మంది కాంట్రాక్ట్ జెఎల్ఎంలను ఇప్పటికే రెగ్యులరైజ్ చేశాము. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను గౌరవించి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వీరికి ఉద్యోగ భద్రతతోపాటు మెరుగైన జీత భత్యాలు లభిస్తాయి.

భవిష్యత్‌లోనూ రాష్ట్రంలో నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు, రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషిచేస్తామని, తెలంగాణ ప్రజల జీవితంలో నిత్యం విద్యుత్ కాంతులు నింపుతామని సభకు సవినయంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చదివిన ప్రకటనలో గతంలో మేము చేసిన మంచి గురించి కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేది. లోపభూయిష్టమైన విధానాలు అని తెలుగుదేశంతో పాటు మమ్మల్ని కూడా ఒకే గాట కట్టారు.

మిస్టర్ ఛైర్మన్ : ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం గురించిన చర్చను కొనసాగించి, ముగించవలసిందిగా శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మొదటగా నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది చాలా గంభీరమైన విషయం. చాలా తీవ్రమైన సమస్య. ఈ సమస్య పట్ల నాకు మంచి అవగాహన ఉంది. ఎందుకంటే హాస్టళ్లలో ఉండి చదువుకున్నాను. స్కాలర్‌షిప్‌ల సహాయంతో చదువుకున్నాను. విద్యార్థుల ఉద్యమాల్లో కూడా పాల్గొన్నాను. కష్టాలు, నష్టాలు తెలిసిన వ్యక్తిని. పాలక పక్ష సభ్యులు ప్రభుత్వాన్ని సమర్థించుకుంటూ మాట్లాడి ఉండవచ్చు. కాని ఇందులో ఉన్న వాస్తవాలు మనం మాట్లాడుకోవాలి. Fact remains fact. ఈ మాట మన ముఖ్యమంత్రిగారు తరచు చెబుతుంటారు. ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు మొత్తం రూ.4,410 కోట్లు అంటున్నారు. అది ఫీజు కావచ్చు, స్కాలర్‌షిప్స్ కావచ్చు, మెస్ చార్జీలు కావచ్చు, అనేక రకాలుగా ఉన్నాయి. మన విద్యార్థుల ప్రతిభ విదేశాలకు చేరుకుంది. ఐటి రంగంలోగాని, డాక్టర్లు, ఇంజనీర్లు గానివ్వండి మన పిల్లలు విదేశాల్లో మంచి పేరు తెచ్చిపెట్టారు. Human Resources విలువని చాటిచెప్పారు. రాజకీయాల గురించి ఆలోచించకుండా, ప్రతిపక్షంలో మేమున్నా, మీరున్నా, ఇంకెవరున్నా, విద్యార్థుల అతి ముఖ్యమైన సమస్య గురించి ఆలోచించాలి. అధ్యక్షా, మీరు కూడా ఉద్యమ నాయకులే. తెలంగాణ కొరకు అరవై సంవత్సరాలు పోరాడాము. ఈ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారు రెండువేల వరకు ఉండవచ్చు. పన్నెండు వందలు అని అఫీషియల్‌గా మీరు చెబుతున్నారు. అందులో ఎక్కువ భాగం విద్యార్థులే. శ్రీకాంతా చారి, యాదగిరి రెడ్డి లాంటి వ్యక్తులు కరెంటు తీగల్ని ముద్దుపెట్టుకుని, తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టారు. నా తెలంగాణ రావాలి, నాకు ఉద్యోగం రావాలి, నా నైపుణ్యం పెరగాలి, మాకు స్వయం పాలన రావాలి, మా విద్యా వ్యవస్థ మెరుగు పడాలి.. ఇలా ఎన్నో ఆశలతో వాళ్లంతా బలిదానాలు చేశారు. ఆ నాడు మా కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారి పాలనలో మంచి విజన్‌తో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి, మైనారిటీ అందరికీ వర్తించే విధంగా చేశాము.

మేము పోతూపోతూ రూ.1800 కోట్ల బకాయిలను వదిలిపెట్టి పోయామని చెప్పారు. కాని రూ.17,000 కోట్ల మిగులు బడ్జెట్‌ను

కూడా ఇచ్చి, వెళ్లాము. ఇప్పుడు మనం అప్పుల తెలంగాణలో ఉన్నాము. నేను ఆ వివరాల్లోకి వెళ్లను. ముఖ్యమంత్రిగారు మ్యాగ్నానిమిటీతో అనేక సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నారు. వేలాది కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు. ప్రస్తుత ఫీజు రీయింబర్స్‌మెంటు వారికి పెద్ద సమస్య కాదు. ఈ సభలో మార్చి 29 నాడు ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటన చేశారు. ఎల్‌ఓపిగారు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారంటే అది జిఓతో సమానం. విద్యార్థులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు కాబట్టి, ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని కాస్త పెద్దమనసు చేసుకుని, ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఏప్రిల్ నెలలో దీనికి సంబంధించి ఒక జి.ఓ. కూడా ఇచ్చినప్పటికీ, ఆర్థిక శాఖ నిధుల విడుదల విషయంలో ఫ్రీజ్ చేసింది.డబ్బులు విడుదల కావడం లేదు. పిల్లలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. విద్యార్థులు రోడ్లమీదకు వస్తున్నారు. వారిని మేము ప్రేరేపించడం లేదు. ప్రస్తుతం సమావేశాలు జరుగుతుండడం వల్ల, విద్యార్థులు మాకు మంచి జరుగుతుందని చెప్పి, వారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. నేనేమీ డిస్ప్యూట్ చేయడం లేదు. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు విద్యా సంస్థలను నడుపుతున్నారు. వారు ఇంతకు ముందు యాజమాన్యం తరపున మాట్లాడారా, లేక విద్యార్థుల తరపున మాట్లాడారా అన్నది నాకు తెలియదు గాని, ఏ ఒక్క విద్యార్థికి సమస్య అన్నదే లేకపోతే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారి ఫోన్ నెంబర్ టోల్‌ఫ్రీగా పెట్టి, సమస్య ఉన్న విద్యార్థులెవరైనా వారికి ఆ నెంబర్ తెలియజేసి, మా రాజేశ్వర్ రెడ్డిగారు సంధాన కర్తగా ఉన్నారు. విద్యార్థులు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకురావచ్చు అని చెప్పవచ్చు కదా. విద్యార్థులకు ఎలాంటి సమస్య లేదు అన్నప్పుడు మీకు అలా చేయడానికి అభ్యంతరం దేనికి?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, ఖచ్చితంగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పడానికి మేము ఎప్పుడూ కూడా సిద్ధంగా ఉంటాము. మీరు మా నెంబర్ ఇస్తామంటే సంతోషం. కాని విద్యార్థులు అసంతృప్తిగా ఉన్నారు, ఆందోళన చేస్తున్నారు, రోజూ క్లాసులకు వెళ్లకుండా, ప్లకార్డులు పట్టుకుంటున్నారని చెప్పడం కరెక్టు కాదు. ఎందుకంటే మేము కూడా విద్యా సంస్థలు నడుపుతున్నాము. గత రెండున్నర సంవత్సరాల కాలంలో విద్యార్థులు రోడ్లమీదకు వచ్చిన సందర్భం లేదు. అనవసరంగా విద్యార్థులను రాజకీయాల్లోకి లాగవద్దని చెబుతున్నాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, విద్యార్థులెప్పుడూ కూడా ఉద్యమాలు ఎందుకు చేపడతారు? ఎవరో వారిని ప్రేరేపిస్తే కాదు. ఇందులో రాజకీయ నేపథ్యం అసలే లేదు. అది అటామిక్ పవర్ లాంటిది. ప్రభుత్వం దగ్గర ఇంటలిజెన్సు రిపోర్టులున్నాయి. వారిని ఎవరూ ప్రేరేపించవలసిన అవసరం లేదు. కాని ప్రజలు చూస్తున్నారు, విద్యార్థులు చూస్తున్నారు. జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఉస్మానియా గడ్డమీద ఎంత పెద్ద ఉద్యమం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే. ప్రతిపక్షపార్టీగా అడిగే హక్కు మాకు ఉంది. ఈ బకాయిలు చెల్లించకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 24 కాలేజీల యాజమాన్యంతో చర్చించామని ఎన్నో చెప్పారు. మూడు నెలలకొకసారి సమీక్షించి, నిధులు విడుదల చేస్తామని కూడా చెప్పారు. కాని ఆర్థిక శాఖ ఫ్రీజ్ పెట్టడం వలన చాలా ఇబ్బందులు ఉన్నాయి. తెలంగాణలో కాలేజీలు మూతపడే పరిస్థితి రాకూడదని మేమందరం కోరుకుంటున్నాము. తల్లిదండ్రులు కూడా చాలా ఆవేదనతో ఉన్నారు.

ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ఐఐఐటికి మూడు సెంటర్లున్నాయి. బాసర, నూజివీడు మరియు ఇడుపులపాయ. ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల నుండి కొంత మంది విద్యార్థులు నూజివీడు కాలేజీలో చేరారు. నేడు వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది. వారిలో కొందరికి ప్లేస్‌మెంట్లు కూడా వచ్చాయి. కాని సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఈ సమస్య ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా వచ్చినప్పుడు, వారు ఒక అస్యూరెన్సు కూడా ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం enrolment విషయంలో కూడా మాట తప్పింది. ముప్పై ఒకటవ తేదీ డెడ్‌లైన్ పెట్టారు. దాన్ని పొడిగించవలసిన అవసరం ఉంది. జిల్లాల సంఖ్య పెరిగిపోయింది. సర్వర్లు పనిచేయడం లేదు. దాదాపు 2,60,000 మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. One-time Password రాదు. Enrolment జరగదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ఐఐఐటి, నూజివీడులో చదువుకున్న తెలంగాణ బిడ్డలకు న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ఇ.పాస్ సర్వర్ విషయంలోగాని, ఆన్‌లైన్ మెకానిజంలో గాని అనేక సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయి. ఒక వైపేమో ఆర్థిక శాఖ నుండి మౌఖిక ఆదేశాలు. నిధులు ఫ్రీజ్ చేసినటువంటి పరిస్థితి. మరొక వైపేమో ముఖ్యమంత్రి గారు నిధులు విడుదల చేస్తున్నాము, ఏప్రిల్ 30 నాటికి అన్నీ అయిపోతాయని చెబుతున్నారు. మేము వారి పట్ల గౌరవ భావంతో ఇది చెబుతున్నాము. వారు ఒక మాట చెప్పారంటే అది తప్పనిసరిగా అమలుకావాలి.

4.20 సా. ఇప్పటికే ఏడెనిమిది మాసాల పైన అయిపోయింది. గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు దీన్ని సహృదయంతో రిసీవ్ చేసుకోవాలి. ఏదో ఎజిటేషన్ చేస్తేనో, విద్యార్థులు ఉద్యమం నిర్మిస్తేనో కాదు. ఆ టైము వచ్చినపుడు, మీరు చేస్తామని చేయనప్పుడు, ఉద్యమ నేపథ్యం వచ్చినపుడు, బరాబర్‌గా ఆ సమయం వచ్చినపుడు, మీరు ప్రజల విశ్వాసాన్ని పొందలేనప్పుడు సకల జనుల సమ్మె వస్తుంది, మీరు ఇక్కడ కూర్చుంటారు, మేము అక్కడ కూర్చుంటాం. అంత మాత్రం దానికి ఉలిక్కిపడి, ప్రతి దానికీ కౌంటర్ వేయకుండా సమస్య మీద దృష్టి పెట్టండి. విద్యార్థుల భవిష్యత్తుకి సంబంధించిన అంశం, వాళ్లు మానసికంగా ఇబ్బందుల్లో ఉన్నారు. తల్లిదండ్రులు ఇబ్బందుల్లో ఉన్నారు. యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ, ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారి మేధస్సు మీద దెబ్బ కొట్టొద్దు. ఇది మైండ్ వ్యవహారం. కాబట్టి by ways and means, ఏ రకంగా చేస్తారో చేయండి. ఇదొక ప్రయారిటీ సెక్టార్ క్రింద పెట్టండి. రైతులు ముఖ్యమే, విద్యార్థులూ ముఖ్యమే. ఈరోజు విద్యార్థి సమాజమంతా మీకోసం ఎదురు చూస్తోంది. ఈ విద్యా సంవత్సరంతో సహా మాకు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంటు చేస్తుంది ప్రభుత్వమని వాళ్లంతా ఆశిస్తున్నారు.

నేను వేరే విమర్శల జోలికి వెళ్లడం లేదు. నేను పాజిటివ్ క్రమంలో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాను. అనేక రకాల పాయింట్స్ ఉన్నాయి. కానీ సమయం లేదంటున్నారు. రూ.1092కోట్ల చెల్లింపులు అయిపోయాయన్నారు. మీరు ఇచ్చిన ఫిగర్ రూ.3062కోట్లు , కానీ బిల్లులు మాత్రం రూ.1702 కోట్లకే ఇచ్చారు. ఈ సంవత్సరం యాడ్ అయితే ఇంకా పెరుగుతుంది. రూ.4400కోట్లకి వస్తుంది. మెస్సు బిల్లులు లేవు, మధ్యాహ్న భోజన పథకం లేదు, చివరికి కాస్మొటిక్ ఛార్జెస్ లేవు. మూడు మాసాల నుంచి ఇబ్బంది ఉంది. జీతాలకు ఇబ్బంది వస్తోంది. ప్రైవేటు వాళ్లను ఎంకరేజ్ చేస్తున్నారన్నది కాదు. ఓవరాల్‌గా ఈ పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు అన్నది ఒక సంజీవిని. బలహీన వర్గాలు, యస్సీలు, ఆర్థికంగా వెనకబడిన అన్ని వర్గాల వారికి ఇదొక సంజీవిని, ఒక ఉపశమన చర్య. ఆదిశలో ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోవాలన్నదే మా తపన తప్పితే, యల్ఓపి గారు మాట్లాడినా, రామచంద్రరావు గారు మాట్లాడినా ఎవరు మాట్లాడినా భేషజాలకు పోకుండా కనీసం ఈ పెద్దల సభలోనైనా చెప్పండి. ముఖ్యమంత్రిగారు ఎక్కడున్నా ఈ చర్చలను వింటుండొచ్చు. ఆ సభలోనైతే అసలు అవకాశమే లేదు. ప్రజాస్వామ్యంలో యల్ఓపి గారికి క్లారిఫికేషన్ అడిగే అవకాశం లేకపోవడంతో అక్కడవాళ్లు ధర్నాలో కూర్చొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అపోజిషన్ చేసే సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే beauty of the democracy establish అవుతుంది. దాన్ని బుల్డోజ్ చేసే కార్యక్రమం చేస్తే మీకు రాబోయే రోజుల్లో ఇబ్బంది వస్తుంది. మీరు ఎన్ని తప్పులు చేస్తే బరాబర్‌గా అవన్నీ కూడా మాకు అనుకూలంగా మారి మా ఎకౌంటులోకి వస్తుంటాయి. ఈ సబ్జెక్టు ఒక్కటే కాదు, చాలా ఉన్నాయి.

ఇంకా facts and figures చాలా ఉన్నాయి. ఈ పాయింట్స్ అన్నీ ఉన్నాయి, ఇవన్నీ చెప్పమంటే చెబుతాను. ఇదంతా ఒక మంచి ఎనౌన్స్‌మెంటుకి దారి తీస్తుందని భావిస్తున్నాం. ఏవైతే బకాయిలున్నాయో వాటిని చెల్లిస్తామని ప్రకటన చేయండి. ఇంతకు ముందు విద్యుత్ శాఖామంత్రి జగదీష్‌రెడ్డి గారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఆయనకి లౌక్యం ఎక్కువ, ఆయనది మా ప్రక్కన సూర్యాపేట. విద్యుత్ స్టేటుమెంటులో చెప్పవలసిందంతా చెప్పి ఒక్క పేజీలో మొత్తం తిట్టేశారు. ఫీజు రీయింబర్స్‌మెంటు స్టేటుమెంటులో – కనీసం సంవత్సరాల వారీగా ఎంత రీయింబర్స్‌మెంటు ఇవ్వాలన్నది మెన్షన్ చేయలేదు. యల్ఓపి గారు కూడా ఆవిషయం గురించి అడిగారు. స్పెసిఫిక్‌గా ఒక ఎనౌన్స్‌మెంటు చేస్తారని ఆశిస్తున్నాం. ఆవిధంగా చేస్తే ఆ సభకి, ఈ సభకి, అందరికీ మంచిది. పెద్దల సభ అందరికీ మార్గదర్శకంగా ఉండాలని ఆశిస్తున్నాం. ఏప్రిల్ మాసాంతానికి మొత్తం బకాయిలు చెల్లిస్తామని ముఖ్యమంత్రిగారు ఆన్ రికార్డు చెప్పి ఉన్నారు. ఏప్రిల్ నెల పోయి చాలా రోజులైంది. వారి గౌరవం పోతే మా అందరి గౌరవం కూడా పోయినట్లేకదా! ఆయన టిఆర్‌యస్ ముఖ్యమంత్రి కాదు, ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి. వారి గౌరవం పెరగాలి. రికార్డు క్లియర్ చేస్తూ బకాయిల చెల్లింపుకి సంబంధించి ఎనౌన్స్‌మెంటు చేయండి. మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب چیرمین (Mr.Chairman): جعفری بھائی! میں نے آپ کو صبح میں بھی بلایا اور اب بھی بلایا، discussion close کرنے کے بعد آئے آپ۔ پھر بھی بات کیجئے۔ پانچ منٹ میں close کیجئے۔

سید امین الحسن جعفری (Syed Aminul Hasan Jafri): آ کر گیا تھا صاحب۔ یہاں پر چار بجے تک adjourn ہو گیا بولے تو پھر واپس جا کر آیا۔

جناب چیرمین (Mr.Chairman): ٹھیک ہے، ٹھیک ہے۔

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు ప్రధానంగా ఆంధ్రా ప్రాంతంలోని ఐఐఐటిలో చదువుతున్న తెలంగాణ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల చెల్లింపు విషయాన్ని లేవనెత్తారు. వాస్తవానికి అది అంతర్రాష్ట్ర సమస్యగా ఉండేది. ఆంధ్రా ప్రాంతానికి చెందిన విద్యార్థులు మన ప్రాంతంలోని కళాశాలల్లో కూడా చదువుతున్నారు. ఇక్కడ చదువుతున్న వాళ్ల విద్యార్థుల ఫీజులు వాళ్లు చెల్లించాలి, వాళ్లు ఫీజులు చెల్లించలేదని అన్నం పెట్టకుండా ఆపలేదు. ఎందుకంటే అవి రెసిడెన్షియల్ అనే విషయం మనందరికీ తెలుసు. ఎక్కడా ఆపలేదు, వాళ్లు ఆపలేదు, మనమూ ఆపలేదు. అది సార్టవుట్ అయిపోయింది. ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఇక్కడ ఉన్న వారికి వాళ్లు, అక్కడ ఉన్న వారికి మనం చెల్లించేలా సమస్య పరిష్కారమైపోయింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారు. మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటు సెక్రటరీ గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఫాతిమా మెడికల్ కాలేజీ కడపలో ఉంది. మన తెలంగాణ పిల్లలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడు సెలెక్ట్ అయి ఆ కాలేజీలో అడ్మిషన్స్ పొందారు. మూడు సంవత్సరాల నుంచి వాళ్లకి సంబంధించి ఒక నయా పైసా కూడా చెల్లించలేదు. మూడు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్పులకు సంబంధించి రూ.45లక్షలు ఇవ్వాల్సి ఉంది. మూడు సార్లు రాతపూర్వకంగా కూడా ప్రభుత్వానికి తెలియజేశాను, మూడు రోజుల క్రితం కూడా ఈవిషయం గురించి చెప్పాను. ఇక్కడ ఉన్న వాళ్ల పిల్లలకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆల్‌రెడీ పే చేసింది, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు పే చేయలేదు, అది మీరు కన్‌ఫర్మ్ చేసుకోండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: ఐఐఐటి గురించి అడిగారు, నేను అదే చెప్పాను. యల్ఓపి గారు చెప్పిన విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే తప్పకుండా రెక్టిఫై చేస్తాం. అందులో అనుమానం లేదు, విదేశాలకు వెళ్లే విద్యార్థులకే ఇస్తున్నాం, ఇక్కడ ఉన్న వాళ్లకి ఇవ్వకుండా పోయే సమస్యే లేదు. దేశంలో ప్రముఖ విద్యా సంస్థల్లో చదువుతున్న వారికి ఇస్తున్నాం. కొన్ని లిస్టు కానివి ఉన్నాయి. కొత్తగా అడ్మిషన్స్ తీసుకున్న వారికి, ఇండివిడ్యువల్‌గా వచ్చినా పరిష్కారం చేస్తున్నాం. గౌరవ యల్ఓపి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొని తప్పకుండా పరిష్కరిస్తాం.

జాఫ్రీగారు వార్షిక ఆదాయ పరిమితి గురించి అడిగారు. గతంలో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి రూ.60,000, పట్టణాలకు సంబంధించి రూ.75,000 పరిమితి ఉండేది. కానీ టిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలకు రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాలకు రూ.2.0లక్షల వరకు వార్షిక ఆదాయ పరిమితిని పెంచడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మైనారిటీ కాలేజీలకు సంబంధించి ఆర్‌టియఫ్ విషయం గురించి అడిగారు. దీనికి ఇప్పటి వరకు రూ.300కోట్లు రిలీజ్ చేశాం. అందులో రూ.165కోట్లు ఇప్పటికే చేరింది, మిగతా మొత్తం ప్రాసెస్‌లో ఉంది. 2012-13 నుంచి ఇప్పటి వరకున్న బకాయిలను తీర్చడానికి కావలసిన ఎమౌంటును రిలీజ్ చేశాం, త్వరలో అది కూడా రియలైజ్ అవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇతర అంశాలకు వస్తే - విద్యార్థులు రోడ్ల మీద ఉన్నారు, అడ్మిషన్స్ ఆగిపోయాయి, మొత్తం గందరగోళం జరుగుతోంది, రాష్ట్రంలో ఇక ఏ కాలేజీ నడవదు అనే పద్ధతిలో మాట్లాడుతూ ఎందుకో ఎక్కువ ఆందోళన పడుతున్నారు సభ్యులు. వాస్తవానికి అలాంటిది ఏమీ లేదు. కళాశాలల యాజమాన్యాల వారు బాగానే ఉన్నారు, విద్యార్థులు చదువుతున్నారు.

**4.40 సా.** గతంలో ఏదైతే దారి తప్పిన పరిస్థితులు ఉండెనో, వాటన్నింటిని కూడా దారిలోకి తెచ్చే ప్రయత్నం మన ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఒక ఇంజనీరింగ్ విద్యార్థి గాని, మెడిసిన్ చేసిన విద్యార్థి గాని, లా చదివిన విద్యార్థి గానీ వారికి ఉండే గౌరవం, వారిని సమాజం చూసే విధానం మనకు తెలుసు. అవన్నీ ప్రొఫెషనల్ కోర్సులు. ఆ విద్యను అభ్యసించిన విద్యార్థులు సహజంగా అదే పని చేస్తారని అనుకుంటారు. కానీ, దురదృష్టవశాత్తు నేను విమర్శ కొరకు చెప్పడం లేదు గానీ, మన దగ్గర గతంలో ఏ నిర్లక్ష్యం జరిగిందో, ఏమో తెలియదు గానీ ఇంజనీరింగ్ చదివినవారు 35వేల మంది, ఎంటెక్ చదివిన విద్యార్థులు దాదాపు 5వేల మంది, అందులో 9మంది పి.హెచ్‌డి చేసిన విద్యార్థులు కూడా ఉన్నారు. వీరందరు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలకి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

ఆ తరువాత హోంగార్డు ఉద్యోగాలకి నోటిఫికేషన్ ఇస్తే దాంట్లో కూడా ఇంజనీరింగ్ విద్యార్థులే ఉన్నారు. విద్యార్థులు ఏదో బడికి పోయారంటే, పోయారని అన్నట్లు చేసిన పని తల్లిదండ్రులు బాధ్యత లేని పనిగా చేసింది అవుతుంది తప్ప, బాధ్యతగల తల్లిదండ్రులు చేసిన పని కాదు. ఒక బాధ్యతగల తండ్రిగా, బాధ్యతగల ప్రభుత్వంగా మనం పెట్టే ప్రతి రూపాయి ఉపయోగపడాలి, ఆ విద్యార్థుల జీవితాలు సరిదిద్దబడే విధంగా ఉండాలి. వారి జీవితాల్లో వెలుగు నింపేవిధంగా ఉండాలి, మన విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ పద్ధతులతో పోటీపడే ప్రమాణాలుగా ఉండాలి, తెలంగాణ విద్యార్థి కళాశాలల నుండి బయటకు వస్తే మళ్లీ నాలుగు రోడ్ల కూడలిలో ఉండడమో,

తలిదండ్రులకు భారం అయ్యేవిధంగా ఉండకూడదు. సర్టిఫికెట్ తీసుకొని వస్తే ప్రపంచంలో ఎవరినైనా ఛాలెంజ్ చేస్తాను. నేను అమెరికా, స్విడ్జర్‌ల్యాండ్ మరో దేశానికో పోయి అయినా సరే వారితో పోటీపడే పద్ధతుల్లో మన విద్యా ప్రమాణాలు పెరగాలనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు సీరియస్ చర్యలు తీసకున్న సంగతి మనందరికీ కూడా తెలుసు.

కళాశాలలు మూతపడుతున్నాయనే మాట గౌరవ ఎల్ఓపి గారు మాట్లాడారు. Standards maintain చేయని కళాశాలలు మూత పడాలి కదా అధ్యక్షా. కేవలం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కొరకే పుట్టిన కళాశాలలు ఉండడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం రహస్యంగా చేయలేదు. ప్రమాణాలు పాటించని కళాశాలలను తీసేయాల్సిందేనని గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. గౌరవ సభ్యులు విజిలెన్స్ సెల్ గురించి మాట్లాడుతున్నారు. విజిలెన్స్ ఎందుకు చేయించారని మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే కొత్తగా విజిలెన్స్ డిపార్టుమెంట్ పెట్టలేదు. విజిలెన్స్ అనేది తప్పకుండా ఉండి తీరాల్సిందే. ఏ ప్రభుత్వ శాఖలో ఏం జరుగుతోంది, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చెందుతుందా? లేదా. అనుకున్న పద్ధతుల్లో ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయా? లేదా అనేది చూడాల్సిన బాధ్యత కూడా మళ్లీ ప్రభుత్వం పైననే ఉంటుంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు కళాశాలల యాజమాన్యాలను పిలిపించారు. ఎందుకంటే, వారు పలు సందర్భాల్లో ఇప్పటికే చెప్పారు. ఒక వేదికకు పోయినప్పుడు మనం ఏదైతే ఐటి గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నామో, ఆ ఐటికి సంబంధించిన పెద్దలు ముఖ్యమంత్రి గారితో – మీ రాష్ట్రం నుండి వచ్చే విద్యార్థులకు మేము ఏవైతే ఉద్యోగాలు ఇస్తున్నామో అది మొత్తమే మేము మానేశాం, ఎందుకంటే మీదగ్గర ప్రమాణాలు లేవని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే నేను అవమానంగా ఫీల్ అయ్యాను, ఎందుకు ఆ విధంగా జరుగుతోందని నేను వెంటనే సమావేశం ఏర్పాటు చేసి కళాశాలల యాజమాన్యాలని పిలిపించి మాట్లాడాను. నేనే వారికి చెప్పాను–మీదగ్గర ఎవరైతే ప్రమాణాలు లేని మూడు, నాలుగు కళాశాలల పెట్టారో అవన్నీ కూడా అలా ఉంచుకుంటే ఉపయోగం లేదు. అన్ని క్లబ్ చేసి ఒకటో, రెండో మంచివి అన్ని ప్రమాణాలు కలిగిన సరైన మౌలిక వసతులు కలిగిన, సరైన ఫ్యాకల్టీతో ఉండే కళాశాలల్ని ఉంచుకోండి, బాగా లేనివి మీఅంతట మీరే మానేసుకుంటే మంచిదని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. ఆ విషయంలో అన్ని చర్యలు తీసుకున్నాము.

ఆ క్రమంలో ఏవైతే ప్రమాణాలు పాటించని కళాశాలలు ఉన్నాయో అవన్నీ మూసివేయ బడ్డాయి. అది కొత్తగా మేము చేసింది కాదు, గతంలో కూడా ఉంది. ప్రమాణాలు పాటించనివి, ఏఐసిటిఇ నిబంధనలకు అనుగుణంగా పని చేయనివి, అంతకుముందు ఏఐసిటిఇలో పైరవీ చేసి తెచ్చుకున్నవి, రకరకాల పద్ధతుల్లో వచ్చినవన్నీ కూడా మూసివేయబడ్డాయి.

గౌరవ సభ్యులు ఇంతగా విద్యార్థుల గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారో, గౌరవ ముఖ్యమంత్రి గారు అదే పద్ధతిలో తీసుకున్నారు. ఏ విద్యార్థులైతే తెలంగాణ కొరకు పని చేశారో ఆ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలి తప్ప, విద్యార్థులను ఉపయోగం లేని పద్ధతుల్లో తయారు చేయకూడదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా విద్యార్థులకు కావాల్సిన ప్రతి రూపాయి అందిస్తాం. ఇంకా ఇంతకంటే ఎక్కువ అవసరమైతే పెడుతామని చెప్పారు. మనం చూశాం, విద్యావిధానంలో మార్పులు తీసుకురావడం కొరకు మొత్తం దేశ చరిత్రలోనే ఒకటే సంవత్సరం 450కి పైగా గురుకుల పాఠశాలలు స్థాపించిన ఏకైక ప్రభుత్వం, మన ప్రభుత్వం. అది ప్రత్యేకంగా దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల కొరకనే విషయాన్ని కూడా తమరు, సభ్యులందరు కూడా గమనించాలి.

వేల కోట్ల రూపాయలను కేటాయిస్తూ, తప్పకుండా విద్యా ప్రమాణాలు పెంచే పద్ధతుల్లో ఈరోజు మనం చూస్తున్నాము. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి 80శాతంగా ఉన్నటువంటి ప్రైవేటు కళాశాలల్లో 90శాతానికి పైగా విద్యార్థులు అందులో చదువుతున్నారు. వాస్తవానికి వాటన్నింటినీ కూడా తీసేసే పరిస్థితిలో లేము. వాటిని సంస్కరించుకోవడం అనేది మన బాధ్యత. మనం అనుకున్న ప్రమాణాల్లోకి వాటిని తీసుకురావడం. ఆ ప్రమాణాల్లో నడిచేవిధంగా చూడడం ప్రభుత్వ బాధ్యత, విజిలెన్స్ బాధ్యత. ఆ పద్ధతుల్లో చేస్తున్నాము.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా ఎక్కడా కూడా ఇబ్బంది ఏమీ జరగలేదు. అది కంటిన్యూయస్ ప్రాసెస్. నేను స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పాను. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని కొనసాగిస్తున్నామని చెప్పాను. ముగింపులో కూడా చెప్పాను. ఏ ఇబ్బందులు వచ్చినా, ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం వైపు నుండి ఈ విధానం కొనసాగుతుందని చెప్పాము. నిన్న రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆఖరు తేదీ అయిందని దానిని పొడిగించాలని గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు కోరారు. వాస్తవమే, ఈ పథకం ప్రారంభం అయిన రోజు నుండి కూడా జరుగుతున్నది అదే. సంవత్సరం చివరి వరకు కూడా అప్లై

చేసుకోవడం, మళ్లీ ఒకసారి సరియైనవా, కావా అని వాటిని చెక్ చేసుకోవడం ఇదంతా జరిగేసరికే సంవత్సర కాలం అయిపోతుంది.

పథకం ప్రారంభం చేసిన రోజునుండి కూడా అదే జరిగింది. 2008, 2009, 2010, 2011 నుండి ఇప్పటివరకు కూడా అదే జరుగుతూ వచ్చింది. ఎక్కడా కూడా ఇది ఆగడమో, ఈ పథకాన్ని ఆపడమో, లేకపోతే వారికి నిధులు ఇవ్వడాన్ని ఆపడమో ఏ పరిస్థితుల్లో కూడా జరగలేదు. సంవత్సరానికి దాదాపు 2వేల కోట్ల నుండి ఇప్పటి వరకు ఎక్కువ మొత్తంలో అంటే రూ.2,300కోట్లు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రెండున్నర ఏళ్ల కాలంలో రూ.4,687కోట్లు చెల్లించినట్లుగా స్పష్టంగా కనబడుతోంది. అది దాస్తే దాగే ఫిగరేం కాదు. మేమేదో తయారు చేస్తే వచ్చేది కాదు. ఎక్కడ చెక్ చేసుకున్నా తెలిసేదే. గౌరవ సభ్యుల దగ్గర కూడా వివరాలున్నాయి. ప్రభుత్వం ఫీజు రీ-యింబర్స్‌మెంట్ ఆపేయడం వల్ల మొత్తం కళాశాలలు మూత పడ్డాయి, పిల్లలు బడికి పోవడం లేదని అంటున్నారు. అధ్యక్షా, పిల్లలు బడికి పోకపోవడం అనేది ఎక్కడా లేదు. చాలా స్ట్రిక్ట్‌గా పాటిస్తున్నాము. బయోమెట్రిక్ విధానం తీసుకువచ్చాం. 75శాతం తప్పకుండా హాజరుండాలని చెప్పాం. ప్రతి కళాశాల పారదర్శకంగా పనిచేసే విధంగా పని చేయిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఎవరి భవిష్యత్తు కొరకైతే తెచ్చుకున్నామో ఆ పిల్లల భవిష్యత్తును బంగారు భవిష్యత్తు చేయాలని, దానిని ఒక క్రమ పద్ధతిలో తీసుకురావాలని, మన విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాల్లో పోటీ పడే విధంగా ఉండాలని ప్రభుత్వం కోరుకుంటుంది. ఇంకా ఎక్కువ ఖర్చయినా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో సందర్భాల్లో చెప్పారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో చెప్పారనే విషయాన్ని గౌరవ ఎల్‌ఓపి గారు చెప్పారు. అవును, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో వీలైనంత తొందరలో క్లీనప్ చేద్దాం, ఏ సంవత్సరానిది ఆ సంవత్సరమే చెల్లించే విధంగా చెద్దామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందులో అబద్ధం ఏమీ లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో కూడా మళ్లీ అదే మాట చెప్పారు. జరుగుతున్న విషయం గౌరవ ఎల్‌ఓపి గారికి తెలుసు. దాని ప్రాసెస్ ఏమిటనే విషయాలు వారికి తెలుసు. ఈ సంవత్సరంలో అడ్మిషన్స్ వచ్చిన వివరాలు వచ్చే సంవత్సరానికి మనకు తేలడం లేదు. ఆ విధానం మొదటి నుండి అలా పెట్టారు, ఇప్పుడు కూడా అదే విధానం కొనసాగుతుంది. దానిని మార్చడానికి కూడా అవకాశం లేదు. ఎందుకంటే 75శాతం హాజరున్న తరువాతనే వారికి ఆ ఎలిజిబిలిటీ వస్తుంది. ఆ రకంగా పథకం ఏదైతే పెట్టబడిందో as it is గా అమలు చేస్తున్నాము తప్ప, దాంట్లో ఎటువంటి మార్పు కూడా చేయలేదనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

మేము చేసింది ఒకటే ఒకటి ఏమిటంటే, గతంలో రూ.65వేలు, రూ.75వేలు లిమిట్ ఏదైతే ఆదాయ పరిమితి ఉండెనో దానిని పెంచి ఇంకా ఎక్కువ మందికి అవకాశం వచ్చేట్లుగా చేశాం తప్ప, ఇంకా దానిని ఎక్కడా తగ్గించడానికి గానీ, వేరే రకంగా విద్యార్థులు అందులో ఎన్‌రోల్ చేసుకోకుండా ఉండడానికి గాని, ఎక్కడా ఎటువంటి విధానంలో మార్పు జరగలేదు. గత ప్రభుత్వం నుండి వచ్చిన విధానాలు, ఆ పథకం ప్రారంభించినప్పుడు పెట్టిన విధానాలు ఏవైతే ఉన్నాయో, అవే విధానాలని అమలు చేస్తున్నాము. చెల్లింపుల విషయంలో కూడా గతంలో ఏ పద్ధతుల్లో చెల్లింపులు జరిగాయో, ఇప్పుడు కూడా అదే పద్ధతుల్లో చెల్లింపులు జరుగుతున్నాయి. వీలైనంత మేరకు తొందరగా చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఎటువంటి పరిస్థితుల్లోనైనా అదే పద్ధతిని కొనసాగిస్తాము. ఇంకా ఎక్కువ నిధులు అవసరమైతే కూడా ప్రభుత్వం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నదనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా వివరంగా జవాబిచ్చారు. కానీ, ప్రతి డిపార్టుమెంట్‌నుండి నిధుల విషయంలో వివరంగా ఇస్తారని అనుకున్నాము, కానీ ఇవ్వలేదు. ఈపాస్‌లో తీసుకున్న వివరాల ప్రకారం గత సంవత్సరం 2015-16లో 4,15,670 విద్యార్థులు ఉంటే, దాంట్లో ఆర్‌టిఎఫ్ క్రింద రూ.701కోట్లు, ఎంటిఎఫ్ క్రింద రూ.283కోట్లు మొత్తంగా రూ.984కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.

అలాగే 2016-17లో 12,97,635 విద్యార్థులు ఉంటే, దాంట్లో ఆర్‌టిఎఫ్ జీరో, ఎంటిఎఫ్ జీరో, టోటల్ రిలీజ్ జీరో. ఇది మేము ఇచ్చిన ఫిగర్ కాదు. ప్రభుత్వం యొక్క ఈపాస్ సెంటర్ ఇచ్చిన సమాచారంతోనే మేము చెబుతున్నాము. ఒకవేళ ప్రభుత్వం సమాచారం ఇచ్చి ఉంటే, దానిని బట్టే మేము మాట్లాడేవారిమి. కానీ, మాదగ్గర అందుబాటులో ఉన్న సమాచారంతో నేను చెబుతున్నాను.

కానీ, పోయిన సంవత్సరంలో కేవలం రూ.984కోట్లు ఉంది. దీనిని ప్రభుత్వం ఇప్పటివరకు రూ.2,300కోట్లు అంటున్నారు. ఇంకా పాత బకాయిలు రూ.2,000కోట్లు ఉంటాయి. అలాగే ప్రస్తుత సంవత్సరం బకాయిలు ఉంటాయి. వీటన్నింటినీ చెల్లించడానికి ప్రత్యేకమైన తేదీ చెప్పలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు తేది:29.03.2016న మాట్లాడుతూ, ఈరోజు వరకు రూ.3062కోట్లు వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో ఏప్రిల్ 30వ తేదీ వరకు టోటల్ క్లియర్

చేసి ఇకనుండి మూడు వాయిదా పద్ధతుల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఇస్తామని సభకు హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చిన తరువాత ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌గానీ ఎవ్వరైనా గానీ ముఖ్యమంత్రి కంటే ఎక్కువ కాదు. రాష్ట్రాన్ని నడిపించేదే ముఖ్యమంత్రిగారు. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన దగ్గర నేను మంత్రిగా పని చేస్తున్నప్పుడు ఆయన నాతో ఏమన్నారంటే నక్సలైట్ల విషయంలో నేను సిరికొండలో చెబుతున్నాను రిమోట్ ఏరియా అభివృద్ధి కొరకు నిజామాబాద్ జిల్లాకు రూ.12కోట్లు రావాలసిందే, పేపర్స్ లేవు. నేను చెప్పిందే జీ.ఓ. అని అన్నారు. అట్లాగే స్వయంగా ముఖ్యమంత్రిగారు శాసన సభలో హామీ ఇచ్చారు. మీరు కూడా మాకు ఈ హౌస్‌లో హామీ ఇవ్వండి. ఈ ప్రభుత్వం ఈ నెలలో ఇంతా, ఈ నెలలో ఇంతా, ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి అయ్యేవరకు మొత్తం ఎంత ఇస్తారనేది ప్రత్యేకంగా చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, 2014-15, 2015-16లో ఏప్రిల్ 21న రూ.3,062 కోట్లను ఏకకాలంలో చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఓ ఇచ్చింది. బిఆర్ఓ ఇచ్చినట్టే ఇచ్చి ట్రెజరీల పైన నియంత్రణ విధించింది. దాని స్టేజి ఏమిటనేది తెలపాలి. మూత పడ్డ కళాశాలలు లేనే లేవు అన్నారు. 103 సాంకేతిక కళాశాలలు ఇందులో 2013-14లో ఏఐసిటిఇ ఆమోదం పొందిన కళాశాలలు 774. 2016-17 వచ్చేసరికి 671 కళాశాలలకు చేరింది. ఇది వాస్తవమా, కాదా? ఇందులో ఫార్మా, ఎంసీఏ, ఎంబీఏ, ఇంజనీరింగ్ కళాశాలలతోపాటు ఉన్న మాట వాస్తవమా, కాదా?

గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి అక్టోబర్, 30న రూ.600 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పి రూ.258 కోట్లు మాత్రమే విడుదల చేశారు. సుమారు రూ.300 కోట్లు విడుదల కాలేదు. ఏ కారణం వలన జాప్యం జరుగుతుంది? మేము వాస్తవాలు చెపుతున్నాము. ఎల్ఓపి గారు చెప్పినట్లుగా చాలా స్పష్టంగా తెలపండి. విద్యార్థులంతా ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరిలో 60 శాతం విద్యార్థులకు ఫీజ్ రీ-యింబర్స్‌మెంట్ వర్తిస్తుంది. దయచేసి దీని మీద తీసుకుంటున్న చర్యలను తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావుః అధ్యక్షా, స్కాలర్‌షిప్స్‌ను సాంకేతిక విద్యకే కాకుండా, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో ఉన్నటువంటి హాస్టల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ క్రింద మెస్ బిల్లులు వస్తుంటాయి. దాని తాలుకు డబ్బును గతంలో చాలా ఆలస్యంగా విడుదల చేసింది. అది సమయానికి ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా మెస్ బిల్లులను పెంచే ఉద్దేశం ఏమైనా ఉంటే తెలపాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): یہ رہا تو صاحب، آپ کو مرکزی حکومت جو Post Matric Scholarship دیتی ہے اور Pre Matric Scholarship دیتی ہے تو last year 2015-16 میں یہ ہوا کہ جتنے الاٹ کئے تھے PMS کے لئے Pre Matric Scholarship کے لئے تو Pre Matric Scholarships سب کو دے چکے تھے، اور جو Post Matric Scholarship تھی، اس کو verification اور rules میں کچھ changes ہوئے، procedures میں changes کی وجہ سے reimburse نہیں کر سکے تھے۔ تو اس میں NDA Government کے دور میں بچوں کو scholarship amount due تھا، وہ پورے کا پورا amount Ministry کو release کئے، اور اس Ministry نے اس کو دوسرے اکاؤنٹ میں رکھا، فنڈس کو lapse ہونے نہیں دیا گیا۔ فنڈس کو concerned Ministry کو release کئے۔ وہ release کرنے کے بعد دوسرے اکاؤنٹ میں رکھنے کے بعد یہ کئے کہ اب کے سال 2016-17 میں جو بھی بقایا اور pending تھا، وہ پورا clear کئے۔ تو میں یہ چاہتا ہوں کہ آپ 2016-17 کے پورے applications منگوا لئے ہیں، پورے بچے اپلائی کر چکے ہیں، اور جو بھی تھوڑے بہت کرنے کا ہے، وہ اس ماہ میں کر لیں گے تو آپ یہ کیجئے کہ آپ اس amount کو release کر کے دوسرے اکاؤنٹ میں رکھ لیجئے تا کہ نیا financial year شروع ہوتے ہی ان کو reimburse کیا جا سکے۔ شکریہ۔

శ్రీ జి. జగదీశ్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ ఎల్ఓపి గారు ఏవైతే లెక్కలు చూపిస్తున్నారో, వాటికి సంబంధించి అకడమిక్ ఇయర్ వేరే ఉంటుంది, ఫైనాన్షియల్ ఇయర్ వేరే ఉంటుంది. ఈ అకాడమిక్ ఇయర్‌కు సంబంధించిన లెక్కలు మొత్తం వచ్చే సంవత్సరం ఫైనాన్స్ ఇయర్‌కి రావడం లేదు. మొదటి నుండి కూడా అలాగే జరుగుతూ ఉంది. పథకం ప్రవేశపెట్టిన దగ్గర నుండి కూడా అదే జరుగుతుంది. అక్కడ కన్‌ఫ్యూజ్ కావలసిన అవసరం లేదు. 2014-15వ సంవత్సరంలో రూ.1397 కోట్లు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత విడుదల చేసింది. 2015-16వ సంవత్సరంలో రూ.1998.84 కోట్లు, 2016-17వ సంవత్సరంలో రూ.1487 కోట్లు విడుదల చేయడమైనది. మొత్తం 4,687.72 కోట్లను విడుదల చేయడమైనది.

నేను చాలా స్పష్టంగా, దాపరికం లేకుండా చెప్పాను.. ఇవన్నీ సిజిజీలో ఉంటాయి. గతంలోనే ఆ విధానం వచ్చింది. సిజిజీకి అందరూ అప్లై చేస్తారు. మీకు అక్కడ స్పష్టంగా లెక్కలు దొరుకుతాయి. ఈ సంవత్సరానికి చూసుకుంటే రూ.2300, 2400, 2200, 2100కోట్లుగా ఉంటూ ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మనమేదో ఆపేసింది, బాకీలు పడి ఏదో ఇబ్బంది పెట్టింది, కళాశాలలు మూతపడే పరిస్థితి తెచ్చింది లేదు. మన ప్రభుత్వం ఏర్పడే వరకు కూడా రూ.1880 కోట్లు ఉన్న విషయాన్ని గురించి కూడా వారే

చెప్పారు. విద్యార్థులు అప్లై చేసుకోవడానికి డిసెంబర్, జనవరి వరకు ఉంటుంది. వారు అసెస్‌మెంట్ చేసి వాటిని చెక్ చేసేటప్పటికి మార్చి అవుతుంది. ఆ లెక్కలను వచ్చే సంవత్సరం ఫైనాన్షియల్ ఇయర్‌లో చూపించడం జరుగుతుంది. అది వారందరికీ కూడా తెలుసు.

5.00 సా. ప్రత్యేకంగా ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతోనో, కళాశాలలను ఇబ్బంది పెట్టడానికో కాదు. అన్నీ స్పష్టంగా ఉన్నాయి. రూ.4,687.72 కోట్లను విడుదలకు సంబంధించి ఏమైనా అనుమానాలుంటే చెప్పండి, దాని మీద తప్పకుండా మాట్లాడుదాం. ఇది ప్రభుత్వం ఇచ్చిన లెక్క.. దీనికి కట్టుబడి ఉన్నాం. గతంలో ఉన్న పద్ధతినే కొనసాగిస్తాం. ఫీజు రీ-యింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. డీమానిటైజేషన్ విషయం కూడా జనవరిలో తెలిసే పరిస్థితి ఉంది. దాని ప్రభావం ఏమున్నప్పటికీ కూడా ఈ పథకాన్ని కొనసాగిస్తాం. బలహీన వర్గాలు, వెనుకబడిన విద్యార్థులకు సంబంధించినది కాబట్టి ఎట్టి పరిస్థితిలో దీనిని కొనసాగిస్తాం. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

నాణ్యమైన విద్యను అందిస్తే పిల్లలు వారి కాళ్ల మీద వాళ్లు నిలబడి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందుకోవడానికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి ఆ పద్ధతుల్లో పిల్లల్ని తయారు చేయడం కొరకు ప్రభుత్వం విజిలెన్స్‌ని పెంచిన మాట వాస్తవం. క్వాలిటీని, విద్యా ప్రమాణాలని పెంచడం కొరకే ప్రభుత్వం ప్రతి చర్య కూడా తీసుకుంటుంది. ప్రభుత్వానికి వేరే ఎటువంటి ఉద్దేశ్యం లేదు. సభ్యులు గానీ, విద్యార్థులు గానీ, మేనేజ్‌మెంట్‌గానీ ఎవరూ ఆందోళన పడవలసిన అవసరం లేదు. రాబోయే కాలంలో ఈ పథకాన్ని ఇంకా మెరుగ్గా చేసి మంచి ఫలితాలను అందించేందుకు అందరం కలిసి ప్రయత్నం చేద్దామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రూ.1400కోట్లు అది కూడా 2014-15 సంవత్సరానికి సంబంధించి చెప్పారు. ఇంకా 2015-16వ సంవత్సరానికి సంబంధించి మరియు 2016-17వ సంవత్సరాలవి ఇంకా తేలలేదని అంటున్నారు. అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మేము ఆశించిన విధంగా లేదు. విద్యార్థులు రోడ్ల మీద ఉన్నారు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులలో ఉన్నారు. ఈ తెలంగాణ ప్రజలు ఆశించింది ఏమిటంటే, మాకు మా బంగారు తెలంగాణ వచ్చిన వెంటనే మా చేతులకి కలం, కంప్యూటర్, లాప్‌ట్యాప్, వస్తుందని, ఇంటర్నెట్ ద్వారా టాప్ స్టడీస్ చేస్తాము అని అనుకున్నారు. అంతేగాకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వస్తుందనుకుంటే, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాలేదు. కాలేజీలు మూసేశారు కాబట్టి, గౌరవ మంత్రిగారు ఇచ్చిన జవాబులు అసంతృప్తిగా ఉన్నాయి. దాదాపు 14 లక్షల మంది విద్యార్థులకు ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది. కాబట్టి, కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, ఒక్క మాట మాత్రం వాస్తవం. ఈ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కొరకు, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నది. వారి రాజకీయ భవిష్యత్తు శూన్యంలో పడుతున్నది. వారి భయం స్పష్టంగా కనపడుతోంది. ఇందులో ఏం అసంతృప్తికర సమాధానం ఉందో, ఆయనకు ఏం అర్థం కాలేదో, నాకయితే అర్థం కాలేదు.

చివరగా నేను ఒక్కటే మాట చెప్పదలచుకున్నాను. వాళ్ళు ఆనాడు బాధ్యత లేకుండా తిరిగారు. పిల్లలను బాధ్యత లేకుండా పెంచారు. వాళ్ళు ఏనాడు బాధ్యతాయుత ప్రభుత్వంగా ప్రవర్తించలేదు. అందుకే ఆనాడు విద్యాకళాశాలల ప్రమాణాలు పడిపోయాయి. ఈరోజున ఆ యాజమాన్యాల మీద, ఎవరైతే సరైన పద్ధతులలో కళాశాలలను నడుపకుండా, కేవలం విద్యార్థుల పేరు మీద డబ్బులు తీసుకుని, సంపాదించుకుందామని అనుకున్న వాళ్ళు ఉన్నారో, ఆ కళాశాలలను మూసేసినందుకు వాళ్ళ ప్రతినిధులుగా వీళ్ళు బాధపడుతున్నట్లు కనిపిస్తోంది తప్ప, విద్యార్థుల కోసం ఆలోచించినట్లుగా వీళ్ళ ప్రవర్తన కనపడడం లేదు అధ్యక్షా.

ఈరోజున వారు బాధ్యత కలిగిన వారు అయితే, సూచనలు ఇవ్వాలి. ఈ పథకాన్ని ఇంకా బాగా అమలు చేయడానికి ఏమైనా సూచనలు చేస్తే, ఈ ప్రభుత్వం వాటిని కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉందని చెబితే, ఆ సూచనలు చేసేది పోయి, మేము వెళ్ళిపోతున్నాం అంటున్నారు. పోతే, ఎక్కడికి పోతారు అధ్యక్షా, మరొకసారి సభలోకి రాకుండా పోతారు. ఇదంతా ప్రజలు చూస్తున్నారు కదా! దీనికి ప్రజలు ఏదో ఒకటి చేస్తారు. ఈ మాత్రం సీటు కూడా మళ్ళా ఇవ్వకుండా ఉంటారు. కాబట్టి, నేను తమ ద్వారా చెప్పేదేమంటే, మనమందరం కలసి కూర్చుని, మాట్లాడదాం. ఇంకా ఏమైనా సమస్యలుంటే తప్పకుండా కలసి పరిష్కారం చేసుకుందామని ప్రభుత్వం ఓపెన్‌గా చెబుతోంది. ఒకటి మాత్రం వాస్తవం. మా ప్రేమ అంతా విద్యార్థుల మీద, వాళ్ళ ప్రేమ అంతా ప్రైవేటు కళాశాలల

యాజమాన్యాల మీద తప్పు ఇంకొకటి కాదనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాను. వారు వాకౌట్ చేయడాన్ని మాత్రం ఈ ప్రభుత్వం వారి బాధ్యతారాహిత్యం అని తెలియజేస్తోంది తప్ప మరొకటి కాదని చెప్పి తమ ద్వారా తెలియజేస్తూ, ఈ ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఉన్నదని తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: గురువారం 5వ తేదీ ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదావేయడమైనది.

(Then the House adjourned at 5.05 PM to meet again on Thursday, 5th January, 2017 at 10.00 A.M.)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**